WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, ఏప్రిల్ 7, 2024 | సంపుటి - 20 | సంచిక 207 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar

# బిఆర్ఎస్‌లో ఎవరూ మిగలరు

## ఆ పార్టీ ఖేల్ ఖతం అన్న ఉత్తమ్



హైదరాబాద్, నినాదం న్యూస్:

తెలంగాణలో బిఆర్ఎస్ ఖేల్ ఖతం అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి షాకింగ్ న్యూస్ చెప్పారు. త్వరలో 25 మంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారని వెల్లడిరచారు. కేసీఆర్ అహంకరపూరిత వైఖరి వల్లే ఆ పార్టీకి ఈ దుస్థితి ఏర్పడిరదన్నారు. కరీంనగర్ పర్యటనలో కేసీఆర్ పిచ్చి పిచ్చిగా మాట్లాడారన్నారు. పదేళ్లలో ఇరిగేషన్ మీద లక్షల కోట్ల దోపిడీ చేశారన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను బొంద పెడితే 104 మంది ఎమ్మెల్యేల నుంచి 39కి పడిపోయారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు తెలివి తక్కువ పొగరు ఎక్కువ అని ఉత్తమ్ ఎద్దేవా చేశారు.

తరువాయి 2లో..



సిబిఐకి అనుమతిపై కోర్టులో

# కవిత సవాల్

న్యూఢిల్లీ, నినాదం న్యూస్:

భారాస ఎమ్మెల్సీ కవిత దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. దిల్లీ మద్యం కేసులో సీబీఐ విచారణకు అనుమతివ్వడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ వేశారు. ఈ మేరకు కవిత తరఫు న్యాయవాది నితీష్ రాణా కోర్టులో మెన్షన్ చేశారు. ఆమెను సీబీఐ ప్రశ్నించే అంశంపై విచారణ చేపట్టాలని కోరారు. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు సీబీఐ సమయం కోరింది. దీంతో ఈ నెల 10 వరకు సమయం ఇచ్చినట్లు కోర్టు తెలిపింది. తదుపరి విచారణను ఈ నెల 10న చేపట్టనున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. కస్టడీలో ఉన్న కవితను ప్రశ్నించేందుకు సీబీఐకి శుక్రవారం అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.

# భారత్ ఎన్నికల్లో చైనా జోక్యం

## మైక్రోసాఫ్ట్ సంచలన ప్రకటన 02

న్యూఢిల్లీ, నినాదం న్యూస్:

భారత్‌లో సార్వత్రిక ఎన్నికల వేళ మైక్రోసాఫ్ట్ కీలక ప్రకటన చేసింది. ఎన్నికల్లో చైనా అవాంతరాలు సృష్టించే అవకాశం ఉందని హెచ్చరించింది. భారత్ సహా అమెరికా, దక్షిణ కొరియా ఎన్నికల ప్రక్రియలో కూడా జోక్యం చేసుకునేందుకు ప్లాన్ చేస్తోందని పేర్కొంది. ఇందుకోసం కృత్రిమ మేధను అస్త్రంగా చేసుకోనుందంటూ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తెలిపింది.




# ములుగు జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్

## ముగ్గురు మావోయిస్టుల హతం

ములుగు, నినాదం న్యూస్:

వెంకటాపురం కర్రెగుట్ట వద్ద భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. అనంతరం ఘటనా స్థలం నుంచి తుపాకులు, ఇతర పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల వేళ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అందుకే అనుమానిత ప్రాంతల్లో తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలో భద్రతా సిబ్బందికి, మావోయిస్టులకు మధ్య కాల్పులు జరుగుతున్నాయి. వరంగల్‌కు సమీపంలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మృతి చెందారు. వరంగల్‌కు ఆరు కిలోమీటర్ల దూరంలో

తరువాయి 2లో..

# ఖమ్మంలో తేలని అభ్యర్థి



ఈ ఎన్నికల్లో పొత్తులు ఉంటాయా?

- కాంగ్రెస్ సీటు కోసం నేతల్లో పోటీ
- లెఫ్ట్ పార్టీలకు సీటు ఇచ్చే అవకాశం సున్నా

ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరన్నది తేలలేదు. అలాగే లెఫ్ట్ పార్టీలకు కూడా పొత్తులో ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధంగా లేదు. దీంతో ఇక్కడ పోటీ రసకందాయంలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లా ఈ ఎన్నికల్లో పొత్తులు ఉంటాయా? ఉండవా అన్న చర్చ సాగుతోంది. పొత్తులు ఉంటాయిన అనుకుంటున్నా సిపిఎం మాత్రం ఒంటిరి పోరు చేస్తోంది.



తెలంగాణలో వామపక్షాల పరిస్థితి ముందుగొయ్యి.. వెనక్కొస్తే నుయ్యి అన్నట్లు తయారైంది. వామపక్షాలకు ఒంటిరిగా పోటీ చేస్తే సీట్లు దక్కవని తేలిపోయింది. దీంతో పార్లమెంట్ ఎన్నికల వేళ ఏం చేయాలో తెలియక గందరగోళానికి గురవుతున్నాయి వామపక్షాలు.

02

ఖమ్మం,ఏప్రిల్6(నినాదం న్యూస్):

పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్నా.. వామపక్షాల్లో క్లారిటీ కరువైంది. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటాయా? లేక విడిగా పోటీ చేస్తాయా అనే దానిపై ఇంతవరకూ స్పష్టత రాలేదు. అయితే ఖమ్మం జిల్లాలో వామపక్ష పార్టీలకు కొంతమేర బలముంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ.. కాంగ్రెస్ పొత్తుపెట్టుకొనన్నాయి. కొత్తగూడెం నుంచి కూనం నేని సాంబశివరావు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో.. సీపీఐ కాంగ్రెస్‌తో సంబంధాలు కొనసాగిస్తూనే ఉంది. అటు సీపీఎం మాత్రం ఒంటరిగా పోటీ చేసి డిపాజిట్లు గల్లంతైంది. అప్పటినుంచి తటస్థంగా ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తులో పోటీ చేయాలని భావిస్తుంది. ఇప్పటికే ఆపార్టీ నేత సుముఖంగా ఉన్నట్లు చెప్పారు.

# 400 సీట్లతో

## మళ్లీ అధికారం మాదే

కాంగ్రెస్ హామీలను విస్మరించింది

బిఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయం

బిజెపి ఆవిర్భావ దినోత్సవంలో కిషన్ రెడ్డి



లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్లతో కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వస్తామని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని కార్యాలయంలో జెండా ఎగురవేసి మాట్లాడారు. రాష్ట్రంలో భారాస రోజురోజుకు కనుమరుగవుతోందన్నారు. హామీలను నెరవేర్చే స్థితిలో కాంగ్రెస్ లేదని విమర్శించారు. ఆ పార్టీ ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని మండిపడ్డారు.

హైదరాబాద్, నినాదం న్యూస్:

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైందని చెప్పారు. తెలంగాణలో పదికి పైగా ఎంపీ స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. భాజపాతోనే అభివృద్ధి సాధ్యమని కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ విశ్వ నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణకు రాహుల్ గాంధీ ఆరు గ్యారంటీలు ఇచ్చి వంద రోజుల్లో చేసి తీరతామన్నారు. వాటిని అమలు చేయకుండా ఆయన తెలంగాణకు ఎలా వస్తారు. హామీలు అమలు చేయలేదు కానీ... పెద్ద పెద్ద ప్రకటనలు, సభలు పెడుతున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు.

తరువాయి 2లో..

# దేశ ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పు



370 సీట్ల లక్ష్యం కోసం విపక్షాలకు బెదిరింపులు

రాజ్యాంగాన్ని మార్చేందుకు మోడీ కుట్రలు

04

జైపూర్ ఎన్నికల ప్రచారంలో సోనియా విమర్శలు

# పదేళ్ళ మోడీ పాలనలో పేదలు మరింత పేదలు



## కార్పోరేట్ కంపెనీలకు లక్షలకోట్లు మాఫీ

- రైతులకు మాత్రం మొండిచేయిచూపిన మోడీ
- స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధరలు
- ప్రతి మహిళ ఖాతాలో లక్ష రూపాయల నగదు జమ
- నిరుద్యోగులకు తోణ ఉద్యోగావకాశాలు..ఉపాధి కల్పన
- తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేసిచూపాం
- దేశంలోనూ ఐదు గ్యారెంటీల అమలుకు కట్టుబడి పనిచేస్తాం
- గత సిఎం కెసిఆర్ అధికార దుర్వినియోగంపై విమర్శలు
- మేడిన్ తెలంగాణ బ్రాండ్ రావాలని అకాంక్ష
- తుక్కుగూడ జనజాతర వేదికగా రాహుల్ హామీ

నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశంలోని పేదలు మరింత నిరుపేదలయ్యారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు చేశారు. ప్రధాని మోదీ కేవలం కార్పొరేట్ వ్యక్తులకు మాత్రమే రుణమాఫీ చేశారు గానీ, రైతులకు రుణమాఫీ చేయలేదని ధ్వజమెత్తారు. తెలంగాణలోని తుక్కుగూడలో నిర్వహించిన జనజాతర సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

హైదరాబాద్,ఏప్రిల్6 (నినాదం న్యూస్):

నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశంలోని పేదలు మరింత నిరుపేదలయ్యారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు చేశారు. ప్రధాని మోదీ కేవలం కార్పొరేట్ వ్యక్తులకు మాత్రమే రుణమాఫీ చేశారు గానీ, రైతులకు రుణమాఫీ చేయలేదని ధ్వజమెత్తారు. తెలంగాణలోని తుక్కుగూడలో నిర్వహించిన జనజాతర సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సభ సందర్భంగా న్యాయపత్రం పేరిట మేనిఫెస్టో విడుదల చేసిన రాహుల్ గాంధీ.. తాను మేనిఫెస్టో రిలీజ్ చేయడానికే వచ్చానని చెప్పారు. కొన్ని రోజుల క్రితం ఇక్కడే తమ గ్యారెంటీలను విడుదల చేశామని..

తరువాయి 2లో

# రైతు సమస్యలపై బిఆర్ఎస్ సమరభేరీ

- అన్నదాతలకు మద్దతుగా పోరుబాట
- కెసిఆర్ పిలుపుతో జిల్లాల్లో దీక్షలు
- సిరిసిల్లలో కెటిఆర్, సంగారెడ్డిలో హరీష్ దీక్ష

హైదరాబాద్,ఏప్రిల్6(నినాదం న్యూస్):

రైతుల కోసం బీఆర్ఎస్ పోరుబాటపట్టింది. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ ఉదాసీన వైఖరిపై సమరభేరి మోగించింది. అన్నదాతలకు మద్దతుగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు దీక్షలు చేపట్టారు. సాగునీరు అందక, కరెంటు లేక లక్షలాది ఎకరాల్లో పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.





## తెలంగాణలో వ్యవసాయం సంక్షోభం

వివరాలు 2లో..

- కెసిఆర్ ప్రజలకోసం ఎర్రటి ఎండలో వచ్చారు
- సిఎం రేవంత్ మాత్రం ఐపిఎల్ మ్యాచ్‌లు చూశారు
- మేడిగడ్డ నుంచి 200 క్యూసెక్కుల నీళ్లు వృథా
- పిల్లర్లు కుంగాయంటూ బద్‌నామ్ చేస్తూ పోతున్నారు
- ఎన్నికల హామీల అమలులో పూర్తి నిర్లక్ష్యం
- రైతుదీక్షలో బిఆర్ఎస్ నేత కెటిఆర్ విమర్శలు

తెలంగాణలో వ్యవసాయం సంక్షోభంలో ఉందని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 4 నెలల్లోనే ఈ దుస్థితి ఊహించలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ భవన్ లో రైతు దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కెసిఆర్ రావడంతో మంత్రులకు నిద్రపట్టడం లేదు

- రైతుల సమస్యలపై అడిగితే ఎదురుదాడులా
- రైతులకు ఇచ్చిన హామీలను ఎగనామం పెడతారా
- ఐదేళ్ల తరవాత ఇక మీరంతా ఇంటికి పోవడం ఖాయం
- అటు సూర్యుటు ఇటు పొడిచినా అధికారం కల్ల

ఎమ్మెల్యేలను చేర్చుకుంటామని ఉత్తమ్ ప్రగల్భాలు

హరీష్ రావు విమర్శలు

## బిఆర్ఎస్‌లో ఇక ఎవరూ మిగలరు

మొదటిపేజీ తరువాయి

ఎక్కువ తక్కువ మాట్లాడితే ఎవ్వరూ పడరని ఉత్తమ్ పేర్కొన్నారు. 'ప్రపంచంలో నువ్వొక్కడివే మేధావివా?' అని కేసీఆర్‌ను నిలదీశారు. మేడిగడ్డ కుంగింది అన్నప్పుడు ఎడా పన్నాప్ అని ప్రశ్నించారు. 'మాకు అభివృద్ధి చేయడం తెలుసు.. నీకు కమిషన్లు తీసుకోవడం తెలుసు' అని ఉత్తమ్ విమర్శించారు. అయితే బీఆర్ఎస్ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లు గెలుచుకుంది. ఇక ఈ 39 మందిలో ఒకరు మరణించగా.. మరికొందరు ఇప్పటికే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక ఇప్పుడు ఉత్తమ్ చెప్పినట్టుగా 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరితే ఇక కేసీఆర్ కుటుంబం మినహా దాదాపు కీలక నేతలెవరూ ఆ పార్టీలో లేనట్టేనని ఉత్తమ్ మాటలను బట్టి అర్థం అవుతోంది.

## భారత్ ఎన్నికల్లో చైనా జోక్యం

మొదటిపేజీ తరువాయి

ప్రజాస్వామ్యానికి జీవనాడులుగా భావించే ఎన్నికలకు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు సిద్ధమవుతున్నాయి. దాదాపు 64 దేశాల్లో ఈ ఏడాది కొత్తగా ప్రభుత్వాలు కొలువుదీరనున్నాయి. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ ఈ హెచ్చరిక చేసింది. మైక్రోసాఫ్ట్ థ్రెట్ ఇంటెలిజెన్స్ టీమ్ ప్రకారం.. చైనా ప్రభుత్వ మద్దతు ఉన్న సైబర్ గ్రూప్‌లు ఈ ఏడాది జరగనున్న పలు దేశాల ఎన్నికలను ప్రభావితం చేయనున్నాయి. ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసేందుకు డ్రాగన్ సోషల్ మీడియా వేదికగా ఏఐ జనరేటెడ్ కంటెంట్‌ను వాడనుందని మైక్రోసాఫ్ట్ టీమ్ పేర్కొంది. తన భౌగోళిక రాజకీయ ప్రయోజనాల నిమిత్తం ఉత్తర కొరియాతో కలిసి ఈ చర్యలకు పాల్పడనుందని ఆ సంస్థ థ్రెట్ అనాలసిస్ సెంటర్ జనరల్ మేనేజర్ క్లింట్ వాట్స్ బ్లాగ్ పోస్టు పెట్టారు. అలాగే ఓటర్ల మధ్య పలు అంశాల్లో విభజన తీసుకొచ్చి, యూఎస్ అధ్యక్ష ఎన్నికల ఫలితాలు తనకు అనుకూలంగా వచ్చేలా నకిలీ ఖాతాలను ఉపయోగిస్తోందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా తన లక్ష్యాల సాధనకు ఏఐ వినియోగాన్ని పెంచిందని పేర్కొన్నారు. ఇటీవల ప్రధాని మోదీ, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ సమావేశమైన సంగతి తెలిసిందే. వారిద్దరూ ఏఐతో ఎదురవుతున్న సరికొత్త సవాళ్ల గురించి చర్చించారు. 'ఏఐ శక్తిమంతమైనదే. కానీ.. సరైన శిక్షణ లేకుండా దీన్ని అందిస్తే దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. తప్పుడు వ్యక్తుల చేతుల్లో పడితే వక్రమార్గంలో పయనిస్తుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో డీప్‌ఫేక్‌ను ఎవరైనా వినియోగించొచ్చు. డీప్‌ఫేక్‌తో నా గొంతును కూడా అనుకరించారు' అని మోదీ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఏఐ పెద్ద అవకాశమని.. అయితే సవాళ్లు ఉన్నాయని బిల్‌గేట్స్ హెచ్చరించారు.

## ములుగు జిల్లాలో బారీ ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి

కరిగుట్టలు వద్ద ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎదురుకాల్పుల్లో ముగ్గురు మృతి చెందారు. వారి వద్ద నుంచి ఒకే ఏకే 47, ఒక ఎల్ఎంజీ ఇతర పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మధ్య కాలంలో తెలంగాణ సరిహద్దుల్లో నిఘా పెరిగింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణకు వచ్చే పోయే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. దీంతో తరచూ కాల్పుల ఘటనలు జరుగుతున్నాయి. ఎన్నికల్లో పెద్ద ఎత్తున హింసాత్మక ఘటనలకు మావోయిస్టులు ప్లాన్ చేశారన్న అనుమానంతో తనిఖీలు సాగుతున్నాయి. రిక్రూట్‌మెంట్‌లు కూడా భారీగా జరుగుతున్నాయన్న సందేహాలు పోలీసుల్లో ఉన్నాయి.

## ఖమ్మంలో తేలని అభ్యర్థి

మొదటిపేజీ తరువాయి

అటు ఇండియా కూటమి.. ఇటు రాష్ట్రంలో పొత్తులో భాగంకావడంతో సీపీఐ మాత్రం 5 ఎంపీ సీట్లు ప్రతిపాదన పెట్టింది. సీపీఐ అభ్యర్థనకు కాంగ్రెస్ నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. ఇప్పటికే 17 లోక్‌సభ స్థానాల్లో 14 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం అభ్యర్థి ఎంపికలో తీవ్ర పోటీ ఉండటంతో పక్కనపెట్టింది. అదే ఖమ్మం సీటుపై వామపక్షాలు గంపెడు ఆశలు పెట్టుకున్నాయి. కాంగ్రెస్ ప్రతిపాదనలు పెట్టి రోజులు గుడుస్తున్నా.. కాంగ్రెస్ వైపు నుంచి ఎలాంటి స్పందన లేదు. కలిసొచ్చే పార్టీలతో ముందు కెళ్తామని చెబుతున్నప్పటికీ.. వామ పక్షాలకు సీట్లు ఇచ్చే ఆలోచన మాత్రం చేయడం లేదు. గతంలో ఖమ్మం నుంచి సీపీఎం కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఎంపీగా ఎన్నికయ్యారు. ఆతర్వాత పొత్తులో వివిధ పార్టీలకు మద్దతు తెలుపుతూ వస్తున్నారు. గతంతో పోలిస్తే ఉనికిని కోల్పోతున్నారు. అందుకే ఇతర పార్టీలు వామ పక్షాలకు సీట్లు ఇచ్చే విషయంలో ఆలోచిస్తున్నాయి. అయితే అటు సీపీఐ, ఇటు సీపీఎంకు చెందిన ఇద్దరు కార్యదర్శులు ఖమ్మం జిల్లాకు చెందిన వారే కావడం.. పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధత, కార్యాచరణపై స్తబ్ధుగా ఉండడం కేడర్‌ని అయోమయానికి గురిచేస్తుంది.

## 400 సీట్లతో మళ్లీ అధికారం మాదే

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైందని కేంద్రమంత్రి హామీలను నెరవేర్చే స్థితిలో ఆ పార్టీ లేదని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన గ్యారంటీలను గాలికి వదిలేసిందని విమర్శించారు. గ్యారంటీలను అమలు చేయకుండా రాహుల్ గాంధీ తెలంగాణకు ఏమొహం పెట్టుకుని వస్తారని ప్రశ్నించారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలను ఎక్కడ అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి పార్టీ ఫిరాయింపులపై ఉన్న శ్రద్ధ హామీల అమలుపై లేదని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ రోజురోజుకు కనుమరుగవుతున్నదని చెప్పారు. తెలంగాణలో బీజేపీ బలమైన శక్తిగా ఎదుగుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## మండుటెండల్లో చల్లటి వార్త

– రెండ్రోజుల్లో అక్కడక్కడా వర్షాలు –వాతావరణశాఖ వెల్లడి

హైదరాబాద్ : ఎండలతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రజలకు వాతావరణశాఖ శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో రాగల రెండురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు కురుస్తాయని పేర్కొంది. ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో రాత్రిళ్లు వేడిగా ఉండే అవకాశం ఉంటుందని పేర్కొంది. ఆదివారం ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో అక్కడక్కడ వేడి, తేమతో కూడిన పరిస్థితులుంటాయని చెప్పింది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో రాత్రిపూట వేడిగా ఉంటుందని పేర్కొంది.

# రైతు సమస్యలపై బీఆర్ఎస్ సమరభేరీ

మొదటిపేజీ తరువాయి

పంట ఎండిపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేలు ఇవ్వాలని, వరి, మక్కలకు క్వింటాలకు రూ.500 బోనస్ ఇవ్వాలని, రైతులకు వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇవ్వాలన్నారు. ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లాలో జరిగిన దీక్షలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన రైతు దీక్షలో ఎమ్మెల్యే హరీశ్ రావు పాల్గొన్నారు. నర్సంపేట పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన దీక్షలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎంపీ మాలోతు కవిత, వర్ధన్నపేట దీక్షలో మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. అన్ని రకాల పంటలకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలోని అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన దీక్షలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన దీక్షకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, రైతులు, బీఆర్ఎస్ నేతలు హాజరయ్యారు. నల్లగొండ, నకిరేకల్‌లో మాజీ ఎమ్మెల్యేలు కృష్ణారెడ్డి, చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు. జనగామ ఆర్టీసీ జరిగిన దీక్షలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువన్నారు. సాగునీరు అందక వేల ఎకరాల్లో పంట ఎండిపోయి రైతులు అరిగోస పడుతున్నారని చెప్పారు. హామీ ప్రకారం వరికి క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. సాగునీరు అందక ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.25 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 9న రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని, అది ఇప్పటి వరకు అమలు నోచుకోలేదని విమర్శించారు. నారాయణపేట మున్సిపల్ పార్క్ వద్ద జరిగిన దీక్షలో మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చా లన్నారు. జనగామ జిల్లా పాలకుర్తిలో జరిగిన దీక్షలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, గద్వాల జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దీక్షలో పాల్గొన్నారు.

## తెలంగాణలో వ్యవసాయం సంక్షోభం



రాజన్నసిరిసిల్ల : తెలంగాణలో వ్యవసాయం సంక్షోభంలో ఉందని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 4 నెలల్లోనే ఈ దుస్థితి ఊహించలేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ భవన్ లో రైతు దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రటి ఎండలో ప్రజల్లోకి తిరిగితే.. సీఎం రేవంత్ రెడ్డి ఐపీఎల్ మ్యాచులు అంటూ తిరుగుతున్నారు. కాంగ్రెస్ హామీలను నమ్మి ప్రజలు మోసపోయారు. పాలిచ్చే బర్రెను పంపించి దున్నపోతును తెచ్చుకున్నామని ఆవేదన చెందుతున్నారు. రైతులకు రూ.500 బోనస్ ఇవ్వాలని అడిగితే ఎన్నికల కోడ్ ఉందని అంటున్నారు. చిత్తశుద్ధి ఉంటే సీఎం రేవంత్ ఎన్నికల కమిషన్ కు లేఖ రాయాలి. మేము కూడా ఉత్తరం రాస్తాం. కరువు వస్తే మమ్మల్ని తిడుతారా.? అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఏడాది 14 శాతం ఎక్కువ వర్షపాతం నమోదైంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు. కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ విమర్శలు గుప్పించారు. మేడిగడ్డ నుంచి 200 క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయి. మేడిగడ్డలో పిల్లర్లు కుంగితే రిపేర్ చేయకుండా కేసీఆర్ ను బద్నాం చేస్తున్నారు.' అంటూ కేటీఆర్ మండిపడ్డారు. 'అప్పుడు వర్షాలు పడి పంటలు మునిగిపోయాయని మంత్రి శ్రీధర్ బాబు గగ్గోలు పెట్టారు. ఇప్పుడు వర్షాలు పడలేదని అంటున్నారు. ఎన్నికల ముందు రైతుబంధు కోసం రూ.7 వేల కోట్లు సిద్ధంగా పెట్టాం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆ డబ్బులు ఇవ్వొద్దని కాంగ్రెస్ ఆపింది. ఇప్పుడు ఆ డబ్బులు ఏమయ్యాయో చెప్పాలి. తెలంగాణకు నీళ్లు రావాలంటే ఎత్తిపోతలే మార్గం. కాళేశ్వరం ప్రాజెక్టులో అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి బ్యారేజీలు నిర్మించాం. భారీ మోటార్లు పెట్టి గోదావరి నీళ్లు ఎత్తిపోశాం. ఇవాళ కూడా గోదావరిలో 2 వేల క్యూసెక్కుల నీళ్లు పోతున్నాయి. 300 పిల్లర్లు ఉన్న బ్యారేజీలో 2 పిల్లర్లు కుంగితే ప్రాజెక్ట్ మొత్తం కొట్టుకుపోయిందని దుష్ప్రచారం చేస్తున్నారని అంటూ మండిపడ్డారు. 'డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ ఇస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పటికీ ఒక్క మాట ఎందుకు మాట్లాడటం లేదు. ఎన్నికల్లో ఓడిపోయామని రైతుల తరపున కొట్లాడకుండా ఆగుతామా?. వారికి అండగా నిలబడేందుకు ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త సిద్ధంగా ఉండాలి. రైతు భరోసా, రూ.4 వేల పెన్షన్, రూ.2 లక్షల రుణమాఫీ వచ్చిన వాళ్లు కాంగ్రెస్ కు ఓటెయ్యండి. రాని వాళ్లు మాకు ఓటెయ్యండి. హామీలను నెరవేర్చకుంటే ప్రజలు మమ్మల్ని తిరస్కరిస్తారన్న భయం కాంగ్రెస్ పార్టీలో మొదలైంది. రాష్ట్ర వ్యాప్తంగా తాగునీటి కొరత ఉంది. మిషన్ భగీరథ నిర్వహణ కూడా ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదు. హామీలపై సర్కారును నిలదీద్దాం. 420 కాంగ్రెస్ హామీలను ప్రతి ఒక్కరికీ గుర్తు చేయాల్సిన అవసరం ఉంది. 30 వేల ఉద్యోగాలు ఇచ్చా అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి.. మీ ప్రభుత్వం వచ్చాక ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చిందో చెప్పాలి. ఈ రోజు రాష్ట్రంలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదు. నేతన్నల కోసం టీఆర్ఎస్ పార్టీ దీక్షలు చేస్తోంది. ప్రభుత్వం నేతన్నలను ఆదుకునే వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## కెసిఆర్ రావడంతో మంత్రులకు నిద్రపట్టడం లేదు




సంగారెడ్డి : కేసీఆర్ ప్రజల్లోకి వెళ్తే మంత్రులకు నిద్ర పట్టడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. జహీరాబాద్ లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై మంత్రులు చేసిన వ్యాఖ్యలపై ఆయన తిప్పికొట్టారు. మంత్రులు తమకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని.. రైతుల సమస్యల గురించి కేసీఆర్ మాట్లాడితే అమాత్యులు ఆయన్ను తిడుతున్నారని మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని అంటున్నారని.. ఆయనకు సిగ్గు ఉందా.? అంటూ నిలదీశారు. రాహుల్ గాంధీ తన మేనిఫెస్టోలో ఇతర పార్టీ వాళ్లను పార్టీలోకి తీసుకోవద్దని పెడతారని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ మంత్రులు మాత్రం ఇతర పార్టీల నుంచి తమ పార్టీలోకి తీసుకుంటామని అంటున్నారంటూ సెటైర్లు వేశారు. కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల తర్వాత అటు సూర్యుడు ఇటు పొడిచినా మళ్లీ అధికారంలోకి రాదని హరీష్ రావు జోస్యం చెప్పారు. 'మీరు ఎన్ని చేస్తారో చేయండి. కానీ గుర్తు పెట్టుకోండి. మేము వడ్డీతో సహా మీకు తిరిగి ఇస్తాం.' అని హెచ్చరించారు. మీరు ఎన్ని చేసినా ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకూ మిమ్మల్ని వదిలి పెట్టమని.. వెంట పడతామని అన్నారు. లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. '200 మంది ఆత్మహత్య చేసుకుంటే కాంగ్రెస్ నేతలకు పరామర్శించడానికి సమయం లేదు. కేసీఆర్ హయాంలో పుట్ల కొద్దీ ధాన్యం పండితే.. కాంగ్రెస్ హయాంలో పుట్టెడు కష్టాలు ఎదురవుతున్నాయన్నారు పంట ఎండిపోయిన రైతులకు వెంటనే ఎకరానికి రూ.25 వేల నష్ట పరిహారం ఇవ్వాలి. కాంగ్రెస్ నేతలు చిల్లర, బోగస్ మాటలు పక్కన పెట్టి రైతుల్ని ఆదుకోవాలి.' అని డిమాండ్ చేశారు. 'అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ఊపు తగ్గింది. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి.. ఇప్పుడు ఎన్నికల కోడ్ అడ్డం పెట్టుకుంటున్నారు. రూ.2 లక్షల రుణమాఫీ, వడ్లకు, మక్కలకు రూ.500 బోనస్, రూ.4 వేల పింఛన్, రైతుబంధు రూ.15 వేలు, మహిళలకు రూ.2,500, కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం, రూ.4 వేల నిరుద్యోగ భృతి, ఆడపిల్లలకు ఉచిత స్కూటీ అందిన వాళ్లే కాంగ్రెస్ కు ఓటెయ్యండి. అందని వాళ్లు బీఆర్ఎస్ కు ఓటెయ్యండి. ప్రశ్నించే గొంతుకను గెలిపించాలి.' అంటూ హరీష్ రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో అరచేతిలో వైకుంఠం చూపించారని విమర్శించారు. కాంగ్రెస్ హామీలను ప్రజలు నమ్మడం లేదని బాండ్ పేపర్లు రాసి ఇచ్చి మరీ ప్రజలను మోసం చేశారన్నారు. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని, రెండు లక్షలు రుణమాఫీ చేస్తామన్నారని కానీ ఏ ఒక్కటీ చేయలేదన్నారు. రుణమాఫీ అయి ఉంటే కాంగ్రెస్ కు ఓటు వేయమని, కాకపోతే బీఆర్ఎస్ కు ఓటు వేయమని కోరారు హరీష్ రావు. కాంగ్రెస్ వచ్చింది కేసీఆర్ కిట్ బంద్ అయ్యిందని తెలిపారు. రైతులకు సాగునీరు, రైతు బంధు రావడంలేదని విమర్శించారు. బీబీ పాటిల్ బీఆర్ఎస్ లీడర్లను కొంటున్నారని ఆరోపించారు.

# పదేళ్ళ మోడీ పాలనలో పేదలు మరింత పేదలు

మొదటిపేజీ తరువాయి

ప్రజల గొంతుని వినిపించేలా తాజా మేనిఫెస్టోని సిద్ధం చేశామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే తెలంగాణలో 30వేల ఉద్యోగాలను తమ కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందని.. మరికొన్ని ఉద్యోగాలను త్వరలోనే భర్తీ చేయబోతు న్నామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దేశ ప్రజల మనసులోని మాటలే తమ మేనిఫెస్టోలో ఉన్నాయని.. తామిస్తున్న ఐదు గ్యారెంటీలు తమ మేనిఫెస్టోకి ఆత్మలాంటివని చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని.. వారికి ప్రత్యేక్ష శిక్షణ ఇస్తామని.. అన్ని రంగాల్లోని నిరుద్యోగులకు సంవత్సరానికి రూ.1 లక్ష చొప్పున స్టైఫండ్‌తో ట్రైనింగ్ ఇప్పిస్తామని మాటిచ్చారు. ఉద్యోగాలు చేసే మహిళలు.. ఆఫీసులో, ఇంట్లో కలిపి రెండు ఉద్యోగాలు చేస్తున్నారని ప్రశంసించారు. సంవత్సరానికి ప్రతి పేద మహిళకు రూ.1 లక్ష ఇస్తామని, ఆ డబ్బులను నేరుగా బ్యాంకుల్లో వేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో తరహాలోనే దేశంలోనూ కులగణన చేస్తామని, కులగణన చేస్తే అన్ని విషయాలు బయటపడతాయని వెల్లడిరచారు. దేశంలో ప్రతిరోజూ 30 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ సిఫార్సుల మేరకు.. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని మాటిచ్చారు. అలాగే.. జాతీయ ఉపాధి హామీ పథకం కింద కార్మికులకు కనీసం వేతనం రోజుకి రూ.400 అందిస్తామని చెప్పారు. భారత్‌లోనే ప్రముఖ కంపెనీ ఓనర్లలో ఒక్కరు కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లేరని.. అన్ని రంగాల్లో వారి భాగస్వామ్యం ఉండాల్సినంత లేదని పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థలో కూడా సర్వే చేసి.. భారత్‌లోని ధనం ఎవరి దగ్గర ఉందో బయటపెడతామని అన్నారు. ప్రజల హక్కులను ప్రజలకు తప్పకుండా అందించి తీరుతామని రాహుల్ గాంధీ ఉద్ఘాటించారు. తెలంగాణతో తనకున్నది రాజకీయ సంబంధం కాదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. కుటుంబ సంబంధం అన్నారు. తెలంగాణ ప్రజలు విద్వేషాల బజార్లో ప్రేమ దుకాణాలను తెరిచారు. జీవితాంతం మీకు అందుబాటులో ఉంటానని మాట ఇస్తున్నా. రాష్ట్రం నుంచి చిన్న పిల్లోడు నన్ను పిలిచినా ఇక్కడికి వస్తాను. తెలంగాణ కొత్త రాష్ట్రం. కాంగ్రెస్ పాలనలో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం. మేడ్ ఇన్ చైనా కంటే.. మేడ్ ఇన్ తెలంగాణ అనే వ్యవస్థగా మారాలి' అని రాహుల్ అన్నారు. తెలంగాణలో ఇచ్చిన హామీలను అమలు చేసినట్లుగానే.. జాతీయస్థాయిలోనూ కచ్చితంగా అమలుచేసి తీరుతామని రాహుల్ గాంధీ అన్నారు. కొన్ని నెలల క్రితం అసెంబ్లీ ఎన్నికల సమయంలో తుక్కుగూడలోనే గ్యారంటీ కార్డు విడుదల చేశాను. రూ.500 సిలిండర్, గృహజ్యోతి, మహిళలకు ఉచిత బస్సు, గృహలక్ష్మి, గ్యారంటీలు ఇచ్చాం. వాటిని అమలు చేస్తున్నాం. ఈ సంగతి రాష్ట్ర ప్రజలకు తెలుసు. ఇప్పటికే 25 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చేశాం. మరో 50 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వబోతున్నాం. ప్రజల హృదయాల నుంచి పుట్టిందే మా గ్యారంటీల పత్రం. జాతీయ మేనిఫెస్టోలో 5 గ్యారంటీలు ఉన్నాయి. విద్యావంతులైన యువకులకు సంవత్సరం శిక్షణతోపాటు నెలకు రూ.8,500 ఇస్తాం. మహిళా న్యాయం ద్వారా మహిళలకు ఏటా రూ.లక్ష ఇస్తాం. వాటిని నేరుగా బ్యాంకులోనే జమ చేస్తాం. ఇది ఓ విప్లవాత్మక పథకం. ఇకపై దేశంలో ఏ కుటుంబానికి ఏటా రూ.లక్ష ఆదాయం కంటే తక్కువ ఉండదని అన్నారు. మోదీ ప్రభుత్వం ధనవంతులకే రూ.16 లక్షల కోట్లు రుణమాఫీ చేసింది. రైతుకు ఒక్క రూపాయి కూడా మాఫీ చేయలేదు. స్వామినాథన్ సిఫార్సులను అనుసరించి పంటలకు మద్దతు ధర ఇస్తాం. జాతీయ స్థాయిలో కనీస వేతనం రూ.400కి పెంచుతాం. ఉపాధి హామీ కూలీలకు వేతనం పెంచుతాం. దేశంలో 50శాతం జనాభా బీసీలుండగా... 8శాతం ఎస్టీలు, 15శాతం మంది మైనార్టీలు ఉన్నారు. మొత్తంగా 90శాతం పేదలే ఉన్నారు. దేశంలో ఏ సంస్థలో చూసినా ఈ 90శాతం మంది కనిపించరు. దేశంలోని 90 మంది ఐఏఎస్ అధికారులు ఉంటే ముగ్గురే బీసీలు. జనాభాలో ఓబీసీలు 50శాతం.. ఐఏఎస్‌ల్లో ఓబీసీల వాటా 3 శాతం మాత్రమే అని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ అన్నివర్గాలకు న్యాయం చేస్తుందని, ఇదే పార్టీ అభిమతమని చెప్పారు. మోదీ వద్ద ధనం, సీబీఐ, ఈడీ ఉంటే.. కాంగ్రెస్ వద్ద ప్రేమ, స్వచ్ఛత ఉన్నాయన్నారు. గత సీఎం కెసిఆర్ ఎలా పనిచేశారో మీ



అందరికీ తెలుసు. వేల ఫోన్లు ట్యాప్ చేయించారు. రెవెన్యూ, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను దుర్వినియోగం చేశారు. ట్యాపింగ్ ఆధారాలు దొరక్కుండా నదుల్లో పడేశారు. బెదిరించి, భయపెట్టి బలవంతపు వసూళ్లకు పాల్పడ్డారు. ఇక్కడ మాజీ సీఎం చేసిందే.. కేంద్రంలో మోదీ చేస్తున్నారు. మోదీ వచ్చే ముందు ఈడీ వస్తుంది. దేశంలోనే భాజపా అతిపెద్ద వాషింగ్ మెషీన్‌గా మారింది. దేశంలోని అవినీతిపరులంతా మోదీ ముందే నిల్చొన్నారు. ఎన్నికల సంఘంలోనూ మోదీ మనుషులున్నారు. ఎలక్టోరల్ బాండ్ల జాబితా చూస్తే ఏం జరిగిందో మీకే అర్థమవుతోందని అన్నారు. ఈ సభకు భారీగా జనం హాజరయ్యారు. తుక్కుగూడ వేదికగా కాంగ్రెస్ జనజాతర సభ నిర్వహించింది. కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి, ఉత్తమ్, శ్రీధర్ బాబు, సీతక్క, పొన్నం, సీనియర్ నేతలు విహెచ్ తదితరులు పాల్గొన్నారు.

నినాదం

## సంపాదకీయం

# బలమైన విపక్షం కూడా అవసరమే!

ప్రజాస్వామ్యం బలంగా సాగాలంటే బలమైన ప్రతిపక్షం అవసరం. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపడాలనుకుంటున్నా.. బలమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. బలంగా పోరాడడం లేదు. కనీసం ఇతర పక్షాలను కలుపుకుని పోవడంలోనూ వైఫల్యం కానవస్తోంది. ఇండియా కూటమిని బలంగా నిర్మించడం లోనూ విఫలమయ్యింది. దేశం ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నా...ప్రతిపక్షాలు ఉమ్మడిగా మోడీ ప్రభుత్వాన్ని నిలదీయలేక పోతున్నాయి. ప్రభుత్వ విధానాలను నిగ్గదీయలేకపోతున్నాయి. ఈ ఎన్నికల్లో కూడా పోటీని ఇచ్చేలా కనపడడం లేదు. ఎందుకంటే నితీశ్ మళ్లీ ఎన్డీఏ గూటికి చేరగా, మమతా బెనర్జీ సైలెంట్ గా ఉన్నారు. కేజ్రీవాల్ జైలుకు వెళ్లారు. లా చెప్పుకుంటూ పోతే పెద్దగా బలమైన కూటమిగా కాంగ్రెస్ కానరావడం లేదు. ఈ క్రమంలో కాంగ్రెస్ ఆకర్షణీయమైన మేనిఫెస్టోను ప్రకటించింది. దీనిపై ప్రజలు ఎలా స్పందిస్తారన్నది చూడాలి. అయితే ప్రధాన సమస్యలను చర్చించడంలో కాంగ్రెస్ మేనిఫెస్టో కూడా విఫలం అయ్యింది. ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న నిరుద్యోగం, జిఎస్టీ తదితర అంశాలపై స్పష్టత కానరావడం లేదు. మరోవైపు కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నా, తన పాత్రను బలంగా నిర్వహిం చలేక పోతున్నది. మిగతా పార్టీలను కలుపుకుని అధికారపార్టీ ఆగడాలను అడ్డుకోలేకపోతున్నది. ప్రజలను అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. ప్రజలు ప్రభుత్వ విధానాలతో నానాయాతన పడుతున్నారు. ప్రధానంగా పెట్రో ధరలు, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నిజానికి సమస్యలపై చర్చించే విషయంలో ఉమ్మడిగా పోరాడలేక పోతున్నాయి. నిజానికి దేశంలో కాంగ్రెస్ పార్టీ దుస్థితి గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. బలపడాలన్న కాంక్ష కనిపించడం లేదు. ప్రజల పక్షాన పోరాడాలన్న తపన కానరావడం లేదు. ఒకరకంగా ప్రతిపక్ష పార్టీ బలంగా లేక పోవడం వల్ల మోడీ ఆడిరది ఆటగా సాగుతోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత తాము మరింత బలపడ్డామని, 400 సీట్లు సునాయాసంగా గెలుస్తామన్న ధీమా మోడీకి ఏర్పడిరది. దీంతో మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలను ఖాతరు చేయడం లేదు. వారు ఇచ్చే ఎలాంటి సూచనలను కూడా పరిగణించడం లేదు. ధాన్యం సేకరణపై జాతీయ విధానం కావాలని రైతులు పట్టుబట్టి పోరాడుతున్నా ఖాతరు చేయడం లేదు. దీనిని బట్టి రైతులపట్ల మోడీ ప్రభుత్వానికి ఏ మాత్రం ప్రేమ ఉందో గమనించవచ్చు. బిజెపి అగ్రనేతలకు, దానిని సమర్థిస్తున్న ఆర్ఎస్ఎస్ నేతలకు కూడా ఇదే ధీమా ఏర్పడిరది. పెట్రోలియం ధరలు ఎడాపెడా పెంచడం ఇందుకు సంకేతం. అయితే మోదీ నుంచి ఇంకా ఎటువంటి కీలక నిర్ణయాలు వెలువడ నున్నాయా అని భయపడవలసి వస్తోంది. ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, బీమా సంస్థల ప్రైవేటీకరణ,లేబర్ కోడ్ల అమలు, ప్రభుత్వ ఆస్తుల నగదీకరణతో పాటు మరిన్ని ఆర్థిక సంస్కరణల విషయంలో మరింత వేగంగా చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాగు చట్టాలను వెనక్కు తీసుకున్నా రైతుల గురించి ఆలోచించే దాఖలాలు కనిపించడం లేదు. కనీస మద్దతుధరకు విలువ లేకుండా పోతుంది. మద్దతు ధరల కోసం రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోలేదు. ఒంటరిగా పోరాడి నందున కాంగ్రెస్కు ఫలితం దక్కడం లేదు. ప్రధాన సమస్యలపై కలసికట్టుగా పోరాడేందుకు వ్యూహం పన్నడంలో రాహుల్, సోనియాలు పూర్తిగా విఫలం అవుతున్నారు. మోడీకి కూడా విపక్షాలు అంటే అలుసుగా మారింది. దేశం గురించి గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఇంగితాన్ని ప్రదర్శించడం లేదు. నేతలు ఎవరు కూడా మోడీకి భయపడి ఏమీ మాట్లాడడం లేదు. ఈ క్రమంలో దేశంలో రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి ,మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండిరచిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి...వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయవిధానం, ఆహారపంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటున్నారు. సమస్యలను ఎత్తి చూపడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. దేశంలో విభిన్న వాతావరణ పరిస్థితులు..విభిన్న ఆహారపు అలవాట్లు ఉన్నందున.. ఏ ధాన్యం ఎక్కడ ఎంత అవసరమో ..దానికి అనుగుణంగా ఏ పంటలు అవసరమో కేంద్రం వద్ద ప్రణాళిక లేదు. సమస్యలపై సమగ్రంగా చర్చించాలన్న స్పృహ విపక్షాలకు లేదు. అధికారపక్షానికి అంతకకన్నా శ్రద్ధ లేదు. దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తూ.. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. ఈ సమస్యలపై మోడీ దాటవేత ధోరణితో దేశం తీవ్ర సమస్యను ఎదుర్కోనుంది. అలాగే నిలదీ యకపోవడం వల్ల విపక్షాలు బలహీనంగా మారనున్నాయి. కాంగ్రెస్ ఈ అవకాశాలన్నీ వినియోగించు కోవడంలో పూర్తిగా విఫలం అయ్యిందనే చెప్పాలి. ఈ సమస్యలన్నీ ఎన్నికల ముందు చర్చించాల్సి ఉంది. అనేకానేక సమస్యలను ప్రస్తావించాల్సి ఉంది. విపక్షాలు కనీసం తమ ఎన్నికల ఎజెండాలో వీటిని పెట్టాలి. ప్రజలైనా ఆలోచన చేస్తారు. అప్పుడైన కొంత మేర అధికార బిజెపిలో కదలిక వస్తుందేమో చూడాలి.

# దేశ ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పు

జైపూర్, నినాదం న్యూస్:

దేశ గౌరవం, ప్రజాస్వామ్యానికి మోదీ తూట్లు పొడుస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ నిప్పులు చెరిగారు. లోక్సభ ఎన్నికల్లో సొంతంగా 370 సీట్లు గెలుచుకునేందుకు బీజేపీలో చేరాల్సిందిగా విపక్ష నేతలను బెదిరిస్తున్నారని ఆక్షేపించారు. దేశ రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ సారథ్యంలోని కేంద్ర కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి దేశం గట్టి గుణపాఠం చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజస్థాన్లోని జైపూర్లో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో సోనియాగాంధీ మాట్లాడుతూ, తనను తాను ఒక గొప్పవ్యక్తిగా మోదీ భావించుకుంటూ దేశ గౌరవాన్ని, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని అన్నారు. బీజేపీలో చేరాలని విపక్ష నేతలను బెదిరి స్తున్నారని ఈరోజు దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిరదని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని, ఇదంతా నియంతృత్వమేనని, దానికి కలిసికట్టుగా గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ సీనియర్ నేత సచిన్ పైలట్ మాట్లాడుతూ, ఈసారి ఎన్నికలు ఎంతో నిర్ణయాత్మక ఎన్నికలని అన్నారు. రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని చెప్పారు. రాజ్యాంగాన్ని బలహీనపరచడమే కేంద్ర ప్రభుత్వ విధానమని అన్నారు. రైతులకు కనీసమద్దతు ధర కల్పిస్తామని తొలిసారిగా మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ఛత్తీస్గఢ్లో ప్రకటించారని, ఈ ఎన్నికలు అత్యంత కీలకమైన ఎన్నికలని అన్నారు. ఢల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్లను ఈడీ అరెస్టు చేయడాన్ని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ప్రస్తావిస్తూ, కేంద్రంలోని బీజేపీ హయాంలో విపక్షాలు దాడులకు గురవుతున్నాయని ఆరోపించారు. ప్రతి రాష్ట్రంలోనూ నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పతాక స్థాయికి చేరుకున్నాయని, రైతులు, పేదల గోడు వినే నాథుడే లేడని ఆక్షేపించారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోకు 'న్యాయ్ పాత్ర' అనే పేరు పెట్టిందని, ఇది ఎంతమాత్రం ఎన్నికల తర్వాత మరిచిపోయే ప్రకటనల జాబితా ఎంతమాత్రం కాదని, న్యాయం కావాలని కోరుకుంటున్న దేశప్రజల వాణి అని అన్నారు.



# వివేకా హంతకులు దర్జాగా ఉన్నారు

**వ్యవస్థలు ఏమీ చేయలేక పోతున్నాయ్**

**హంతకులు చట్టసభలకు వెళ్లొద్దన్నదే లక్ష్యం**

**షర్మిల రాజకీయంగా ఎదగకుండా కుట్రలు**

**హైదరాబాద్లో సునీత పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

హైదరాబాద్ :

వైఎస్ వివేకాను హత్య చేసిన వారు దర్జాగా బయట తిరుగుతుంటే.. వ్యవస్థలు ఏమీ చేయలేకపోతున్నాయని ఆయన కుమార్తె డాక్టర్ సునీత ఆవేదన వ్యక్తం చేశారు. హంతకులు అధికారంలో ఉంటే ఎప్పటికీ న్యాయం జరగదన్నారు. వైఎస్ వివేకా హత్యపై ఐదేళ్లుగా జరుగుతున్న పోరాటంలో ఎన్ని కష్టాలుంటాయో ఇప్పుడు అర్థమైందని చెప్పారు. ఎన్నికల వేళ వైఎస్ సునీతా రెడ్డి సంచలనానికి తెరలేపారు. వైఎస్ వివేకా హత్య కేసులో న్యాయం చేయాలంటూ 'జస్టిస్ ఫర్ వివేకా' పేరుతో ప్రజెంటేషన్ ఇచ్చారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో మీడియాతో మాట్లాడిన ఆమె.. వివేకానంద రెడ్డి హత్య ఒక రాజకీయ కుట్రగా అభివర్ణించారు. 2009 వైఎస్ఆర్ మరణం తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలను కుట్రలో భాగంగా పేర్కొన్నారు. తనకు ఏ రాజకీయ పార్టీలతో సబంధం లేదని సునీత స్పష్టం చేశారు. తనకు కావాల్సిన న్యాయం కోసం పోరాటం చేస్తున్నానని అన్నారు. అందులో భాగంగానే రాజకీయ పార్టీలు, బ్యూరో క్రాట్స్ని కలిశానని, కలుస్తానని స్పష్టం చేశారు. ఎవరి పని వాళ్ళు చేస్తే తనకెలాంటి అభ్యంతరం లేదన్నారు. తనకు ఫేవర్ చేయాలని కూడా తాను కోరుకోవడం లేదన్నారు. వివేక కేసులో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. తనకు చదువు, తెలివి, స్థోమత ఉన్నా ఏమీ చేయలేని నిస్సహాయ పరిస్థితి అని వివరించారు. అవినాష్ రెడ్డిని గెలవకుండా చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. హైదరాబాద్లో ఆమె మీడియాతో మాట్లాడారు. తన పోరాటం రాజకీయం కోసం కాదని.. న్యాయం కోసమని స్పష్టం చేశారు. 2009కి ముందు వైఎస్ఆర్, వివేకా ఎవరో ఒకరు కడప ఎంపీగా పోటీ చేశారు. వైఎస్ఆర్ చనిపోయిన సమయంలో జగన్ ఎంపీగా ఉన్నారు. పులివెందులలో ఎవరు పోటీ చేయాలనే అంశంపై చర్చ జరిగింది. చర్చలో వైఎస్ భాస్కర్ రెడ్డి పేరు ముందుకు వచ్చింది. ఆయన పోటీ చేయడాన్ని వివేకా అంగీకరించలేదు. షర్మిల లేదా విజయమ్మ పోటీ చేయాలని వివేకా చెప్పారు. ఈ సమయంలో వివేకాకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించింది. అయితే..దీనిని జగన్ వ్యతిరేకించారు. ఆ తర్వాత జగన్, విజయమ్మ కాంగ్రెస్కు రాజీనామా చేసి బయటకు వచ్చారు. 2011 ఉప ఎన్నికలో జగన్, విజయమ్మ పోటీ చేశారు. ఆ తర్వాత జగన్తో ఉండాలని నిర్ణయించి వివేకా కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చారని అన్నారు. ఆ తర్వాత సీబీఐ కేసుల్లో జగన్ అరెస్టయి జైలులో ఉన్నారు. షర్మిల పార్టీని భుజాన వేసుకుని నడిపించింది. జగన్ వెంట వచ్చిన ఎంపీలు, ఎమ్మెల్యేల రాజీనామా తర్వాత వచ్చిన ఉప ఎన్నికల్లో షర్మిల ప్రచారం చేసి గెలిపించారు. ఉప ఎన్నికల్లో విజయం తర్వాత షర్మిలకు ఆదరణ వస్తోందని పక్కనపెట్టారు. 2014 ఎన్నికల్లో కడప నుంచి ఆమె పోటీ చేస్తారని అందరూ భావించారు. అయితే.. ఆ స్థానాన్ని అవినాష్ రెడ్డికి ఇవ్వాలని నిర్ణయించారు. ఇది వివేకాకు ఇష్టం లేదు. ఆ తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివేకా ఓటమిపాలయ్యారు. అవినాష్ కుటుంబం వెన్నుపోటుతో ఆయన ఓటమిపాలైన విషయం స్పష్టమైంది. నా కుటుంబంలోని వారే వివేకాను హత్య చేశారని నేను మొదట నమ్మలేదు. వారిని సంపూర్ణంగా విశ్వసించడం నేను చేసిన పొరపాటు అని ఆమె అన్నారు. జగన్ జైల్లో ఉన్నప్పుడు పార్టీని అంతా తానై షర్మిల చూసుకుందన్నారు సునీత. 3,000 కిలోమీటర్ల పాదయాత్రను జగన్ కోసమే షర్మిల చేసిందని గుర్తు చేశారు. పార్టీ కోసం పనిచేసిన కుటుంబ సభ్యులు షర్మిల, వివేకాకు జగన్ అన్యాయం చేశారని ఆరోపించారు. జగన్ జైల్లో ఉన్న సమయంలో 2012 బై ఎలక్షన్లలో షర్మిల పోరాటంతోనే వైసీపీకి సీట్లు వచ్చాయని గుర్తు చేశారు. షర్మిల చరిష్మా చూసి అక్కసుతో ఆమెను దూరం పెట్టారని ఆరోపించారు. 2019 ఎలక్షన్లో షర్మిలకు కడప లేదా వైజాగ్ నుండి సీటు ఇస్తారని భావించారన్నారు. కానీ, షర్మిలకు ఎలాంటి సీటును జగన్ కేటాయించలేదన్నారు.2024 ఎన్నికల్లో అవినాష్ రెడ్డి ఓడిపోవాలి షర్మిల గెలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు సునీత. తమ కుటుంబంలో కడప ఎంపి సీట్ చాలా కీలకం అని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర రెడ్డి చనిపోయాక 2009 నుండి కుటుంబంలో విబేధాలు మొదలయ్యాయని అన్నారు. కడప ఎంపీ, పులివెందుల ఎమ్మెల్యే సీట్లలో తమ కుటుంబం నుండే పోటీ చేశారని సునీత పేర్కొన్నారు. 2009 ముందు వరకు ఎంపీగా వివేకా, ఎమ్మెల్యేగా వైఎస్ఆర్ పోటీ చేస్తూ వచ్చారన్నారు. సీబీఐ , కోర్టులలో న్యాయం జరగాలంటే ఆలస్యం అవుతుందని.. అందుకే ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తున్నానని చెప్పారు. అవినాష్ రెడ్డి లాంటి హంతకులు చట్టసభలకు వెళ్లొద్దు అన్నదే తన ధ్యేయం అని పేర్కొన్నారు. ఎంపీ ఎన్నికల్లో సానుభూతి కోసమే వివేకానంద రెడ్డిని హత్య చేశారంటూ సంచలన ఆరోపణలు చేశారు సునీత. 2019 ఎన్నికల్లో అవినాష్ గెలుపు కోసమే వివేకా ప్రచారం చేశాడని.. కానీ అవినాష్ వాళ్ళు చంపాలనుకున్నారని సునీత ఆరోపించారు. రేపటి ఎన్నికల్లో అవినాష్ రెడ్డి ఓడిపోయినా కూడా తన పోరాటం కొనసాగుతుందని సునీత స్పష్టం చేశారు.

## హైదరాబాద్ బిజెపి అభ్యర్థి మాధవీలతకు భద్రత

**వై ప్లస్ సెక్యూరి కల్పిస్తూ హోంశాఖ ఉత్తర్వులు**

న్యూఢిల్లీ:

బీజేపీ తరపున పోటీచేస్తున్న హైదరాబాద్ అభ్యర్థి మాధవీలతకు భద్రత పెంచారు. హైదరాబాద్ అనేది ఎంత సెన్సిటీవ్ నియోజకవర్గమో అందరికీ తెలిసిన విషయమే. అందుకే అక్కడి నుంచి పోటీ చేస్తున్న కొంపెల్ల మాధవీలతకు హై సెక్యూరిటీ కల్పిస్తూ కేంద్ర హోంశాఖ నిర్ణయం తీసుకుంది. ఆమెకు వై ప్లస్ సెక్యూరిటీ కల్పిస్తూ.. కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ లోఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీపై మాధవీలత పోటీ చేస్తున్నారు. ఈ క్రమంలోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వైఓ ప్లస్ సెక్యూరిటీలో భాగంగా మాధవీలతకు 11 మంది పోలీసు సిబ్బంది సెక్యూరిటీగా ఉంటారు. ఆరుగురు పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్లు ఆమెకు ఎల్లప్పుడూ భద్రతగా ఉంటారు. మరో ఐదుగురు సాయుధులైన గార్డులు మాధవీలత ఇంటి వద్ద సెక్యూరిటీగా ఉండనున్నారు. పొలిటికల్ లీడర్స్, వ్యాపారవేత్తల భద్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్రం సెక్యూరిటీ కల్పిస్తోన్న సంగతి తెలిసిందే. మాధవీలత ప్రముఖ విరించి ఆస్పత్రి చైర్ పర్సన్గా ఉన్నారు. ఈమె గత కొంతకాలంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ యాకుత్పురాలోని సంతోశ్నగర్లో పుట్టి పెరిగిన మాధవీలత.. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నత చదువులు చదివారు. ఆర్టిస్ట్, ఫిలాసఫర్, భరతనాట్య నృత్యకారిణి, ఎంటర్ప్రిన్యూర్ అయిన మాధవీలత.. విరించి గ్రూఫ్ ఫౌండర్ కొంపెల్ల విశ్వనాథ్ను 2001లో మ్యారేజ్ చేసుకున్నారు. ఈమె లతామా ఫౌండేషన్ ఛైర్పర్సన్గా కూడా పనిచేస్తున్నారు. గత 2 సంవత్సరాలుగా పాతబస్తీ వేదికగా గోశాలతో పాటు భారీ యజ్ఞశాల ఏర్పాటు చేసి.. హిందూ ధర్మాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. పాతబస్తీలో ఇప్పటివరకు ఓటమి చూడని అసదుద్దీన్ ఓవైసీపై ఆమె పోటీ చేస్తున్నారు. ఈసారి ఆయన్ను ఓడిరచి తీరుతానని మాధవీలత గట్టిగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సున్నితమైన పాతబస్తీలో ఆమె ప్రచారం, పర్యటనలు ఉండటంతో.. కేంద్రం వై ప్లస్ సెక్యూరిటీ కల్పించింది.

## నీళ్లపై అవగాహన లేకుండా ఉత్తమ్ మాటలు

**మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య విమర్శలు**

హైదరాబాద్:

త్వరలో 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్లో చేరబోతున్నా రంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనాన్ని రేపుతున్నాయి. కేసీఆర్ అహంకరపూరిత వైఖరి వల్లే ఆ పార్టీకి ఈ దుస్థితి ఏర్పడిరదంటూ మంత్రి అన్నారు. అయితే ఉత్తమ్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య స్పందించారు. ప్రజలను భ్రమల్లో పెట్టాలని 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్లో చేరతారని అంటున్నారని మండిపడ్డారు. నీళ్లకు, ఎమ్మెల్యేల చేరికకు ఏం సంబంధమని మాజీ మంత్రి ప్రశ్నించారు.శనివారం పొన్నాల మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్కు గోదావరి జలాలపై అవగాహన లేదని ఉత్తమ్ అనడం విడ్డూరంగా ఉందని అన్నారు.

# షర్మిల ఓ పెయిడ్ ఆర్టిస్ట్

**ఆమె తెలంగాణ నుంచి ఎందుకు మాయం అయ్యారు**

**షర్మిల చాలా సంజాయిషీలు చఇవ్వాల్సి ఉంది**

**చంద్రబాబు కుట్రలు ప్రజలు గమనించాలి**

**రావణుడిలా వేషాలు మార్చి వస్తున్నారు**

**ఓటమి భయంతోనే పొత్తులకు సిద్ధం**

**జనసేన, బిజెపిల్లోనూ బాబు మనుషులకే టిక్కెట్లు**

**చంద్రబాబు కోసం పనిచేస్తున్న పురంధేశ్వరి**

**ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శలు**

అమరావతి :

పీసీసీ చీఫ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను పెయిడ్ ఆర్టిస్టుగా ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అభివర్ణించారు. తాడేపల్లిలోని వైసీపీ ఆఫీసులో మీడియాతో మాట్లాడుతూ..కడప లోక్సభ బరిలోకి దిగిన షర్మిల తాను వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డనని .. వైఎస్ అవినాష్ రెడ్డి వివేకాను చంపిన వ్యక్తి అని.. ఎవరికి ఓటు వేయాలో ఆలోచించాలని ప్రజల్ని కోరుతున్నారు. హంతకుల ప్రభుత్వం పోవాలంటే సీఎం జగన్ ను ఓడిరచాలని పిలుపునిస్తున్నారు. ఈ అంశంపై సజ్జల రామకృష్ణారెడ్డి అసహనం వ్యక్తం చేశారు. షర్మిల ఇవ్వాల్సిన సంజాయిషీలు చాలా ఉన్నాయన్నారు. తెలంగాణ నుంచి హఠాత్తుగా షర్మిల ఎందుకు మాయం అయ్యారని సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. ఏపీ వచ్చి కాంగ్రెస్ బాధ్యతలు తీసుకున్నారని.. వాటిని ఎవరిచ్చారన్నారు. షర్మిల కాంగ్రెస్ బాధ్యతలు ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్తో కొట్లాడుతానని తెలంగాణలో పార్టీ పెట్టారని.. .ఇప్పుడు పెయిడ్ ఆర్టిస్టలాగా మాట్లాడుతున్నారని మండపడ్డారు. వివేకా హత్య కేసు గురించి నాలుగేళ్లుగా మాట్లాడని ఆమె.. ఇప్పుడెందుకు మాట్లాడుతున్నారన్నారు. మరో నెలలో ప్రజాకోర్టులో ఇదంతా తేలుతుందన్నారు. మీడియా సమావేశంలో చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. జనసేన, బీజేపీలో ఉన్నవాళ్లకు నిరాశే కలిగిందని.. చంద్రబాబు ఎవరికి అనుకుంటే వాళ్లకు సీట్లు ఇచ్చేలా చేశారన్నారు. తన మనుషులకే టికెట్లు ఇప్పించుకున్నారు. బీజేపీలో కూడా బాబు చెప్పినట్లే సీట్లు ఖరారు అయ్యాయన్నారు. అయినా 2019 ఎన్నికలంటే టీడీపీ ఘోరంగా ఓడిపోబోతోందన్నారు. 2019లో అధికారంలో ఉన్నప్పుడు కూడా చంద్రబాబు తీరు ఎలా ఉందో అందరికీ తెలుసు. ఆయన పాలనను ప్రజలు మరిచిపోలేదు. గత ఎన్నికల సమయంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సీఈవో మీదకు దూకుడుగా వెళ్లారు. దబాయించి మాట్లాడారన్నారు. చంద్రబాబు కక్షతో వలంటీర్ వ్యవస్థపై విష ప్రచారం చేసింది. ఇప్పుడు ఎన్నికల ముందు ఆ వ్యవస్థను దూరం చేసింది. తన ఏజెంట్ నిమ్మగడ్డతో ఫిర్యాదు చేయించారు.వృద్ధులకు, దివ్యాంగులకు ఫించన్లు, పథకాలు అందకుండా కుట్ర చేస్తోంది. వలంటీర్ వ్యవస్థ వల్ల రెండ్రోజుల్లో ఫించన్ల పంపిణీ పూర్తయ్యేది. కానీ, ఇప్పుడది ఆలస్యం అయ్యింది. దీంతో పెన్షనర్లలోనూ ఆందోళన వ్యక్తం అయ్యింది. దురదృష్టవశాత్తూ.. ఎండలకు తాళలేక కొందరు చనిపోయారు. అధికారులపైనా చంద్రబాబు అండ్ కో ఫిర్యాదు చేశారు. చంద్రబాబు రాక్షస మనస్తతత్వం ఏ నాయకుడిలో కనిపించలేదన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రతీ వ్యవస్థ పారదర్శకంగా పని చేస్తోంది. కోవిడ్ సమయంలోనూ సీఎం జగన్ ఒక్క పథకం కూడా ఆపకుండా అందించారన్నారు. ఇకపోతే చంద్రబాబు తన కూటమిలోని వాళ్లనే చిన్న చూపు చూస్తున్నారని.. ఆయన వల్లే బీజేపీ, జనసేనకు అసలు ఉనికే లేకుండా పోయిందని రామకృష్ణారెడ్డి అన్నారు. ఓటమిని గ్రహించే చంద్రబాబు పిచ్చిపట్టినట్లు ప్రవర్తిస్తున్నారని, ప్రజలకు సంక్షేమం అందకుండా కుట్రలు చేస్తున్నారని సజ్జల మండిపడ్డారు. వలంటీర్ వ్యవస్థ వల్ల రెండ్రోజుల్లో ఫించన్ల పంపిణీ పూర్తయ్యేది. కానీ, ఇప్పుడది ఆలస్యం అయ్యింది. దీంతో పెన్షనర్లలోనూ ఆందోళన వ్యక్తం అయ్యింది. దురదృష్టవశాత్తూ.. ఎండలకు తాళలేక కొందరు చనిపోయారు. అధికారులపైనా చంద్రబాబు అండ్ కో ఫిర్యాదు చేశారు. చంద్రబాబు రాక్షస మనస్తతత్వం ఏ నాయకుడిలో కనిపించలేదు. చంద్రబాబు వదిన పురందేశ్వరి జాతీయ పార్టీలో ఉన్నా.. ఎజెండా మాత్రం చంద్రబాబు కోసం పని చేయడమే. అహంకారంతో ఈ మధ్య ఆమె అధికారులపైనే ఫిర్యాదు చేశారు. చంద్రబాబే సీఎం అనుకుని ఆమె లేఖ రాశారా?. ఈసీ తాను చెప్పినట్లు వింటుందని లేఖ రాశారా? తెలియదు. తన మరిదిని సీఎం చేయాలన్నదే ఆమె తాపత్రయంగా కనిపిస్తోందన్నారు. చంద్రబాబు చేష్టలతో ఏపీ ప్రజలు ఉలిక్కిపడ్డారు. 2014`19 పాలన ఎక్కడ పునరావృతం అవుతుందో అని ఆలోచన చేశారు. రావణుడిలా చంద్రబాబు మారు వేషంలో ఓటర్ల దగ్గరకు వస్తున్నారు. బాబు సాధువు రూపంలో వచ్చి నమ్మించే యత్నం చేశారు. ఏపీ ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రతీ వ్యవస్థ పారదర్శకంగా పని చేస్తోంది. కోవిడ్ సమయంలోనూ సీఎం జగన్ ఒక్క పథకం కూడా ఆపకుండా అందించారు. సచివాలయ ఉద్యోగులు లక్షా పాతిక వేల మంది ఉన్నారని చంద్రబాబే స్వయంగా ఒప్పుకున్నారని అన్నారు.

# పొలిటికల్ నిరుద్యోగులకు అడ్డాగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం








- ఎమ్మెల్యే కేపీ. వివేకానంద
- ఈటెల, పట్నం సునీత మహేందర్ రెడ్డి కుటుంబాలు పదవుల కోసం రాజకీయాలు.
- పార్టీ మారింది మేయర్, కార్పొరేటర్లు మాత్రమే, క్యాడర్ కాదు. ఓటర్లు టిఆర్ఎస్ పార్టీకే ఫిక్స్.
- విస్తృత స్థాయి సమావేశంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలపై ధ్వజం

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకుల, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద, బిఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే 35 రోజులు మనకు ఎంతో కీలకమని గత పదేళ్లలో చేపట్టిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రతి ఒక్కరికి వివరిస్తూ ప్రతి నాయకుడు ఇంటింటికి తిరుగుతూ ఓటర్లకు వివరించాలన్నారు. రెండు జాతీయ పార్టీలు ప్రజల బాగోగులు పట్టించుకోవని వారు ఏ పనిచేయాలన్నా ఢిల్లీ నుంచి ఆదేశాలు రావాలన్నారు. రాష్ట్రాల అభివృద్ధి జాతీయ పార్టీలతోనే వేగవంతంగా జరుగుతుందని దీనికి నిదర్శనం గత పదేండ్ల కాలంలో తెలంగాణలో జరిగిన అభివృద్దే సాక్ష్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందో, కూలుతుందో తెలియని అయోమయ స్థితిలో ఉన్నదని విమర్శించారు. అనంతరం ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పదేళ్ల క్రితం కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో అస్తవ్యస్తంగా మౌలిక సదుపాయాలు ఉండేదని గత పదేళ్ల కాలంలో ఎమ్మెల్యే వివేకానంద 6000 వేల కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ఇప్పుడు కత్బుల్లాపూర్ అంటే అభివృద్ధిలో నెంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేట ర్లు మేకల వెంకటేశం, బాలాజీ నాయక్, ఆగం రాజు, కాసాని సుధాకర్, రాఘు వేందర్‌రావు, రవి కిరణ్, రజిత రవికాంత్, జ్యోతి నరసింహారెడ్డి, బొర్ర దేవి చందు, శనిగల ప్రణయ ధనరాజ్ యాదవ్, గాజుల సుజాత, పైడి మాధవి, కొలన్ సునీల్ రెడ్డి, విజయలక్ష్మీ సుబ్బారావు, కో–ఆప్షన్ సభ్యులు వీరేష్, చంద్ర గిరి జ్యోతి సతీష్, మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథా లయ చైర్మన్ నాగరాజు యాదవ్, దుండిగల్ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జస్వంత్, నాగేష్, బొబ్బ శ్రీనివాస్, శ్రీకర్ గుప్తా, నరసింహ రాజు, బిక్షపతి, స్టాలిన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, కొండా వేణుగోపాల్, మధుసూదన్, మురళి యాదవ్, రామకృష్ణ, కదరయ్య, కొలన్ సత్తిరెడ్డి, విజయ్ కుమార్, విజయ రవీంద్ర బాబు, ఏనుగుల రాజశేఖర్ రెడ్డి, బిక్షపతి, అశోక్, ముత్యాలు, యూత్ అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, షేక్ ఖాన్, నబీ, సలీం, కుమార్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అర్పిత, నాయకు రాలు నర్మదా, స్వర్ణ, రోహిణి, నాయకులు సాంబశివరెడ్డి, వీరుడు యాదగిరి, డి. స్వామి, అజయ్ వర్మ, దివాకర్ రెడ్డి, చంద్రయ్య, యూత్ నాయకులు ఆనంద్ రెడ్డి, కే.క్రిష్ణ, అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మాకు న్యాయం జరగాలని ప్రభుత్వాన్ని కోరిన రైతులు

**శంషాబాద్ ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):** చౌదర్ గూడా, పెద్ద షాపూర్ అనుసంధానరోడ్డు నిర్మాణంలో చౌదర్ గూడా గ్రామ రైతుల భూమి సర్వే నెంబరు 213 గల భూమి లో నుండి రోడ్డుని వేయడంతో మాకు అన్యాయం జరుగుతుందని రైతులు కోరారు. ఆ భూమి రోడ్డులోకి పోవడంతో జీవనోపాధి కూడా కోల్పోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మాకు న్యాయం చేయాలని శంషాబాద్ ఎమ్మార్వో నాగమణి కి వినతిపత్రం అందజేసి ధర్నా చేసిన రైతులు మనోర, రూపాస్, సంజీవ, శ్యామ్ ఆవేదన వ్యక్తం చేశారు.

## పలు కుటుంబాలకు ఆర్థికసాయం



**ఆళ్లపల్లి ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని నడిమిగూడెం గ్రామానికి చెందిన కొమరం కాంతారావు, గుండాల మండలం సాయనపల్లి గ్రామానికి చెందిన బొమ్మెర రామ్మూర్తి పంచాయతీ కార్మికుడు గత కొన్ని నెలల క్రితం మృతిచెందగా గుండాల మండలం యాపల గడ్డ గ్రామానికి చెందిన సివిల్ విద్యార్థి పాయం సుధాకర్ వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో చంద్రం, నాయుడు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మినిస్టర్ క్వార్టర్స్‌లోని ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలు కప్పి కృతజ్ఞతలు తెలిపారు. కూన శ్రీశైలంగౌడ్ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల మంత్రి తుమ్మల నాగేశ్వర్ హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి పాల్గొన్నారు.

## దాహార్తి తీర్చుటకు చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు ఎంతో దోహదం





### కొలన్ శ్రీనివాస్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్) :** వేసవికాలంలో ప్రయాణికులు వాహనదారుల దాహార్తి తీర్చుటకు దాతలు ముందుకు వచ్చి ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ కాంగ్రెస్ నాయకులు అల్లాడి మహేష్ గుప్తా, మిత్రబృందం ఆధ్వర్యంలో వేసవికాలంలో మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రగతి నగర్ మూడు కోతుల జంక్షన్ వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ ఇలాంటి మరెన్నో సమాజ సేవ కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షిస్తూ అల్లాడి మహేష్ గుప్తా, వారి మిత్ర బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో నీరుమళ్ళ వెంకటేష్, రాజేందర్ ,నిజాం వంశీ ,వంశీ కిషోర్, నాగేష్, మురళి, శ్రవణ్, పాంపర్తి రాకేష్, రాకేష్, లక్ష్మణ్, పవన్, భరత్ ,ప్రశాంత్, రాంబాబు, మోరంపూడి శ్రీనివాస్, మేడ శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, చింతల శ్రీనివాస్, మా రెడ్డి ప్రశాంత్, శ్రీరామ్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవిధ్యయంగా ప్రజాసేవలో రాగిడి లక్ష్మారెడ్డి

### భారీ మెజార్టీత గెలిపించి ఆదరించండి: రాగిడి రజిని





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్) :** మల్కాజ్గిరి పార్లమెంట్ బి ఆర్ ఎస పార్టీ అభ్యర్థిగా ప్రజాసేవ కోసం ముందుకు వస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి ఇంతకాలం సామాజిక సేవ ధ్యేయంగా పని చేశారని రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిని తెలిపారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్ లో జై భారతమ్మ ఆల్ ఇండియా సేవస్తోపల్ సమితి నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో ఉండే నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు.మధుర చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి ట్రస్ట్ ద్వారా ఎంతోమందికి జీవనోపాధి కల్పించడంతోపాటు,ఎన్నో మెగా మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేసి ఎంతో మందికి కంటి ఆపరేషన్లు చేయించి కంటి అద్దాలు సహితం అందించామని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులలో, ఆపదలో ఉన్న నిరుపేదలకి ఎక్కడ ఉంటే అక్కడ నేనున్నా అనే వ్యక్తి రాగిడి లక్ష్మారెడ్డి అని ఆయన సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా రాగిడి రజని కోరారు.ఈ కార్యక్రమంలో సబిత, బేగం, నీలమ్మ, శాంతమ్మ, అబ్రహం తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సుభాష్ నగర్ డివిజన్లో ఘనంగా నిర్వహించారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవం 45వ వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు కంది శ్రీరాములు ఆధ్వర్యంలో సుభాష్ నగర్ 130 డివిజన్ లోని వివిధ కాలనీలలో వివిధ బస్తీలలో భారతీయ జనతా పార్టీ కాషాయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి హాజరై భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొని పార్టీ ఆవిర్భవించడానికి ఆనాటి బిజెపి నాయకులు పడ్డ కష్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చా కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ అంగిడి మల్లేష్, జిల్లా ఆఫీస్ సెక్రటరీ దారం సాయి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మారి గణేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి భీమ్ రాజు, విజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు విగ్నేష్, కార్యదర్శి గంధం కుమారస్వామి, బూత్ అధ్యక్షులు బాలరాజు, శివ, మహిళా నాయకురాలు వనమాల, బిజెపి అభిమానులు పాల్గొన్నారు.






# కరువు కష్టాలను తలపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 నినాదం న్యూస్:**మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపుమేరకు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం సమీపంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు దీక్ష నిర్వహించారు. రైతుదీక్షలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని ఆరోపించారు. సాగు నీరు ఇవ్వకుండా, రైతు బంధు, రుణ మాఫీ వంటి పథకాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. వరి పంటకు బోనస్ ఇవ్వకుండా, ఎండిపోయిన పంటలకు నష్ట పరిహారం ప్రకటించకుండా రైతులను మోసం చేస్తోందన్నారు. గత ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ చూస్తుందని, రైతుల పంటలు ఎండిన రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని 24 గంటల కరెంట్ ఇస్తామని సగం కరెంట్ కూడా రైతులకు ఇవ్వడం లేదని మండి పడ్డారు. రైతులకు పెట్టుబడి సాయం రూ.15 వేలు ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. మండు టెండల్లో రైతులకు నీళ్లు అందించే సోయి కాంగ్రెస్ వారికి లేదని మిషన్ భగీరథ నీటిని గత ప్రభుత్వం అందించిందని దాన్ని కొనసాగించలేని స్థితిలో కాంగ్రెస్ దద్దమ్మలు ఉన్నారన్నారు. ఎంపీ ఎన్నికలకు ముందు అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు కోడ్‌ను సాకుగా చూపిస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు తప్పని సరిగా బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పై బురద చల్లడం ఆపి ఎన్నికల హామీలను నెరవేర్చే విధంగా పని చేయాలని సూచించారు.



ఈ దీక్షలు ఆరంభం మాత్రమేనని మా పార్టీ ఉద్యమ పార్టీని అని మళ్లీ ఉద్యమ బాట పడుతామని వేటాడి వెంటాడుతమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల పక్షాన ఎల్లప్పుడూ ఉంటామని ప్రజా ఉద్యమాలు చేయడం కెసిఆర్ కు గులాబీ జెండాకు కొత్తేమీ కాదని అనుక్షణం ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై అనునిత్యం పోరాటాలు చేస్తామని. ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మార్చుకొని రైతులకు 500ల బోనస్ ప్రకటించి, రైతులకు ఇచ్చినటువంటి హామీలు రుణమాఫీ బెనిఫిట్స్ అన్ని అందేలా చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. బంట్వారం మండలం ప్రధాన కార్యదర్శి అల్లపురం శ్రీనివాస్ మాట్లాడుతూ హామీల అమలులో పేరుకు వాగ్దానాలు చేస్తూ అమలులో మాత్రం అరుగు దాటడం లేదని రైతుబంధు రైతుల అందించడంలో విఫలమైనటువంటి ప్రభుత్వం రైతు బీమా రైతు సంక్షేమాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ మాట లకు పరిమితమైందని ఎలక్షన్ కోడ్ ను అడ్డం చెప్పి తగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కార్యక్రమంలో విద్య మౌలిక సదుపాయాల మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, జెడ్పి వైస్ చైర్మన్ విజయ్ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, ధారూర్ మండల మాజీ పార్టీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మర్పల్లి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు రామ్‌రెడ్డి, ధారూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వైస్ చైర్మన్ రాములు రాజుగుప్త, వెంకటయ్య, యువ నాయకులు సుభాన్‌రెడ్డి, జైపాల్ రెడ్డి, మల్లేష్, రాజేందర్‌గౌడ్, అశోక్,పెద్ది అంజి, కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి ఆవిర్భవ దినోత్సవం

- దేశ ప్రజల ప్రయోజనాల కోసమే భారతీయ జనతా పార్టీ
- వికారాబాద్ జిల్లా అధికార ప్రతినిధి జుంటుపల్లి వెంకట్



**వికారాబాద్:** తాండూర్ పట్టణ బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ పార్టీ అవిర్భవ దినోత్సవం సందర్భం గా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. జుంటుపల్లి వెంకట్ మాట్లాడుతూ అఖండ భారతంలో అతిపెద్ద పార్టీ బిజెపి అని దేశ ప్రయోజనాలే పార్టీకి మొదటి కర్తవ్యమని అందుకు కింది స్థాయి నుంచిపై వరకు పార్టీ క్యాడర్ కృషి చేస్తుందని దేశ చరిత్రలో ఏకతాటిగా ప్రజా సంక్షేమ సౌలభ్యాలతో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం మరోసారి అకౌంటు విజయంతో కొలువు తిరగడం ఖాయమని, చేవెళ్ల నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మేర బూత్ సబ్సే మజుభుత్ అనే నినాదం కింద పట్టణ బీజేపీ దళిత మోర్చ అధ్యక్షుడు లాలు ప్రసాద్ ఆధ్వర్యంలో పాత తాండూర్ బూత్ అధ్యక్షకార్యదర్శుల తో కలిసి టిఫిన్ బాక్స్ తెచ్చుకొని టిఫిన్ తినడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు లలిత జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్. జిల్లా కార్యవర్గ సభ్యుడు సుదర్శన్ గౌడ్.జిల్లా అధికార ప్రతినిధి జుంటిపల్లి వెంకట్, పట్టణ దళిత మోర్చ అధ్యక్షుడు లాలు ప్రసాద్ సభ్యులు పాల్గొన్నారు.

### బహిరంగసభ బస్సు ర్యాలీని ప్రారంభించిన...

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మార్చి 6 (నినాదం న్యూస్):** తుక్కుగూడలో శనివారం సాయంత్రం నిర్వహించనున్న జన జాతర భారీ బహిరంగ సభకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు భారీ బస్సు ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ బస్సు ర్యాలీని గండి మైసమ్మ చౌరస్తా వద్ద కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజారంజక మేనిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ విడుదల చేస్తుందని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో మెజారిటీ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బి – బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, నిజాంపేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నాణ్యమైన మద్దతు ధర కల్పించడానికి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు!

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- దళారులు నమ్మి మోసపోవద్దు
- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి కలెక్టర్
- వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి
- జిల్లా వ్యాప్తంగా 410 కొనుగోలు కేంద్రాలు
- గ్రేడ్ ఏ రకానికి రూ.2203.. గ్రేడ్ బీ రకానికి రూ.2183
- కౌడిపల్లి మండలం మహమ్మద్‌నగర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్.





**మెదక్ ప్రతినిధి, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):** జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శని వారం రబీ సీజన్ (2023–24) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో భాగంగా కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఫ్యాక్స్, ఐకెపి, మార్కెటింగ్, శాఖల ద్వారా 410 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు ఐకెపి ద్వారా ఈరోజు వరకు (91 ) కొనుగోలు కేంద్రాలు, ఫ్యాక్స్ ద్వారా (46) మొత్తం వరకు(137) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, మిగిలిన సెంటర్స్ పూర్తిస్థాయి లో రెండు రోజుల్లో రైతులకు అందుబాటులోకి వస్తా యని వివరించారు రైతులు కాయకష్టం చేసి అహర్ని శలు కష్టపడి వరి పంటను పండిస్తారని, రైతుకు భరోసా కల్పిస్తూ మద్దతు ధర కల్పించే విధం గా చర్యలు తీసుకుంటున్నామని రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభు త్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా దాన్యం విక్రయించి మద్దతు ధర పొం దాల న్నారు. ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. నిర్దేశించిన బరువుకంటే ఎక్కువ ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని ఆయన స్పష్టం చేశారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూకేంద్రాలకు తరలించాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల అధికారులు కొనుగోళ్లు నిత్యం పర్య వేక్షించాలని ఆదేశించారు.ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటా లుకు రూ.2203, గ్రేడ్ బీ రకానికి రూ.2183 నిర్ణయించినందని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్లు, తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ నగర్ సీఈవో దుర్గయ్య, ఏ డి ఏ పుణ్యావతి, మండల అభివృద్ధి అధికారి టి శ్రీనివాస్, ఐకెపి ఎపిఎం దుర్గా గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి స్కూల్ విద్యార్థుల అవస్థలు

**స్కూల్ బస్సులు లేక**
**కాలినడకన వెళ్తున్న విద్యార్థులు**
**పట్టించుకోని సింగరేణి యాజమాన్యం**






**మణుగూరు ఏప్రిల్ 6 ( నినాదం న్యూస్) :** మణుగూరు సింగరేణి స్కూల్లో విద్యార్థుల అవస్థలు అంతా ఇంత కాకుండా ఉన్నాయి. అసలే ఎండాకాలం ఒంటిపూట బదులు మధ్యాహ్నం సమయాల్లో స్కూలు అయిపోగానే స్కూల్ బస్సులు లేక చిన్నారులు అవస్థలు పడుతున్నారు. సింగరేణి స్కూల్లో చదివే చిన్నారులు సింగరేణి యాజమాన్యమే స్కూల్ తరఫున ప్రైవేటు అద్దె బస్సులను సమకూర్చుతూ నిత్యం విద్యార్థులని స్కూల్ నుంచి కాలనీలో వైపు తిప్పుతూ ఉండేది. కానీ మార్చి నెల ఎండింగ్ అవడంతో స్కూల్ బస్సులు కు సింగరేణి యాజమాన్యం ఇచ్చిన టెండర్లు ముగిసిపోవ డంతో ఆయా బస్సులు ఉపసంహరించుకు న్నారు. ఎండలు మణుగూరు ప్రాంతంలో 44 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదవుతున్న సమయాల్లో చిన్నారులు ఎండల్లో నడిచిపోతూ ఎండల్లో ఇంటికి తిరిగి వస్తున్నారు. ఈ చిన్నారులు పరిస్థితు లు చూసిన వారు ఎవరికైనా గుండె తరుక్కు పోతూ ఉంటుంది కానీ సింగరేణి యాజమాన్యానికి మాత్రమే జాలి కలగడం లేదు. ఏప్రిల్ 23 వరకు స్కూలు లాస్ట్ డే వరకు పని చేస్తూ ఉంటాయి. సింగరేణి స్కూల్యాజమాన్యానికి బస్సుల టెండరు మార్చి నెలాఖరుకు ముగుస్తుంటాయి. ఇక తర్వాత ఎండల్లో మాడి పోతూ విద్యార్థులు కష్టాలే కష్టాలు అయినా యాజమాన్యం పట్టించుకోవడంలేదని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అసలే సింగరేణి కాలరీస్ వేసవి సీజన్ ఈ ప్రాంతంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతూ ఉంటాయి. మిట్ట మధ్యాహ్నం అంటే అగ్నిగోళం మండిపోతూ ఉంటుంది. అదే సమయంలో స్కూల్ విడిచి పెట్టడంతో విద్యార్థులు కష్టాలు తనివి తీరలేనిగా ఉన్నాయి. ఇప్పటికైనా స్కూలు లాస్ట్ డే వరకు తాత్కాలికంగా బస్సులు ఏర్పాటు చేసి చిన్నారులను కాలనీ నుంచి స్కూలు వరకు వాహనాలు ఏర్పాటు చేయాలని పలు రాజకీయ పార్టీలు విద్యార్థి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే అనేక మంది విద్యార్థులు ఎండ వేడికి తట్టుకోలేక అస్వస్థకు గురవుతున్నట్లు విద్యార్థులు తల్లిదండ్రుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఛలో తుక్కుగూడ జన జాతర సభ

**సత్తుపల్లి నుండి భారీగా తరలిన శ్రేణులు.. భారీ బస్, కార్ ర్యాలీ**



**సత్తుపల్లి, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుక్కుగూడ లో శనివారం నాడు సాయంత్రం అసెంబ్లీ ఎన్నికల విజయం తర్వాత జరిగే మొట్టమొదటి కాంగ్రెస్ జన జాతర భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ సభకు తరలి వెళ్లారు. జై కాంగ్రెస్, జై రాహుల్, జై రేవంత్ నినాదాలతో అభిమానులు కోలహాలంగా బస్సులు, కార్లు, బొలెరో వాహనాలలో బయలుదేరారు. డాక్టర్ రాగమయి దయానంద్ కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తుక్కుగూడ సభ ప్రతిపక్షాలకు కనువిప్పు కలిగేలా ఉంటుందని, జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయ బేరి మోగిస్తుందని ధీమ వ్యక్తం చేశారు. ఖమ్మం పార్లమెంటు కు జరిగే ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ అందించి సోనియ గాంధీకి కానుక ఇద్దామని అన్నారు. తుక్కుగూడ సభలో ఎన్నికల మ్యానిఫెస్టో కూడా విడుదల చేస్తారని, ఇది అన్ని వర్గాల ప్రజలకు ఆశాజనకంగా ఉండబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివా.వేణు, సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, కొత్తూరు ప్రభాకర్ రావు, కమల్ పాషా, గాదె చెన్నారావు, సందీప్ గౌడ్, ఐ.శ్రీను, సృజలా రాణి, వేంసూరు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెల్ది జగన్మోహన్రావు, పెనుబల్లి నుండి సీతారామారావు ఆధ్వర్యంలో, కల్లూరు నుండి పసుమర్తి చందర్రావు ఆధ్వర్యంలో, తల్లాడ నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దర్గాను సందర్శించి చాధర్‌ను సమర్పించిన ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలోని జీతే పీర్ దర్గాను ఎమ్మెల్యే కేపీ. వివేకా నందా, బిఆర్ఎస్ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం రాబోయే ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గంలో బిఆర్ఎస్ గెలుపొం దాలని కోరుతూ చాధర్ ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం,జీతే పీర్ దర్గా అధ్యక్షులు సయ్యద్ ఫరూక్ అలీ, దర్గా కమిటీసభ్యులు,మైనార్టీసోదరులు తదితరులు పాల్గొన్నారు.



## మీ ఓటే మీ భవిష్యత్..




**ఆళ్లపల్లి ఏప్రిల్ 6 నినాదం న్యూస్:** ప్రజాస్వామ్యంలో ఓటు అతి బలమైన ఆయుధమని ఆళ్లపల్లి, మర్కోడు గ్రామాల్లో ఐసిడిఎస్ సెర్ప్ ఉద్యోగుల ఆధ్వర్యంలో దేశంలో జరిగే 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీఓ బత్తిన శ్రీనివాసరావు, మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఓటు హక్కు కలిగిన పౌరుడు విధిగా తమ ఓటు వినియోగించుకోవాలని అన్నారు ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న బలాన్ని అందరు గుర్తించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సోయం రామయ్య, తాటి బుల్లి బాబు, పంచాయతీ కార్యదర్శులు రమేష్, నాగరాజు, అంగన్వాడి టీచర్లు సుజాత, మమత,జయశ్రీ, బుచ్చమ్మ, రమణ ,విమల, లత, బాయమ్మ ,రజిత, ఐకెపి ఉద్యోగులు జయశ్రీ ,సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు శశికుమార్‌కు శాలువాలతో సన్మానం





**ఆళ్లపల్లి ఏప్రిల్ 6 నినాదం న్యూస్):** మండల పరిధిలోని కిచ్చనపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మాచర్ల శశికుమార్ 25 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా ఉపాధ్యాయ వృత్తి చేపట్టి ఎటువంటి అంతరాయాలు లేకుండా ఎంతోమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యబోధన అందించి దిగ్విజయంగా తమ సేవలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల పరిధిలోని మర్కోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబులాల్ అధ్యక్షతన ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం మాచర్ల శశికుమార్‌వారి సతీమణి ప్రేమలత దంపతులకు ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగా పట్టు శాలువలతో సన్మానం నిర్వహించారు. ప్రధానోపాధ్యా యులు బాబులాల్, శాంతారావు, నాగేశ్వరరావు, టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ శశి కుమార్ చిన్ననాటి నుండే మిమిక్రీ ,నాటికలు, పాటలు, ఆటలు ,వంటి కళలలో ప్రావిణ్యం కలిగి ఉన్నారని విద్యార్థులకు తమదైన శైలిలో ప్రత్యేక శిక్షణ ఇస్తూ శాస్త్రీయ భావాలు పెంపొందిస్తూ విద్యను అందిస్తున్నారని ఆంగ్ల విద్యలో నిపుణులైనందు వల్ల ఉన్నత తరగతి విద్యార్థులకు ఆంగ్ల భాషను బోధిస్తూ వ్యాకరణాలు నేర్పిస్తుండేవారని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి భావి భారత నిర్మాతలుగా విద్యార్థులను తన విద్యను పంచాలని సంకల్పంతో 1988-1998 వరకు పది సంవత్సరాలపాటు ప్రవేట్ పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తి చేపట్టి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విద్యను అందించాలనే దూరదృష్టితో అక్టోబర్ 1998లో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉద్యోగం సంపాదించారని మొట్టమొదటిగా దుమ్ముగూడెం మండలం ప్రాథమిక పాఠశాల కొత్తూరు నందు ఉపాధ్యాయ వృత్తి చేపట్టి, తదుపరి కొత్తగూడెం మండలం ప్రాథమిక పాఠశాల దుబ్బ తండా నందు రెండు సంవత్సరాల పని చేసి, తమ సొంత మండలం గార్ల ప్రాథమిక పాఠశాల ముల్కనూరులో తర్వాత బోనకల్ మండలంలో ప్రాథమిక పాఠశాల బ్రాహ్మణపల్లి నందు పనిచేస్తూ... చివరిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలోని మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతం మర్కోడులో ఉంటూ ప్రాథమిక పాఠశాల కిచ్చనపల్లిలో పనిచేస్తూ దాదాపు 25 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా ఉపాధ్యాయ వృత్తి చేపట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతిరామ్, పిఆర్టియు మండల అధ్యక్షులు, బి. కిషన్, టిఎస్ టిటిఎఫ్ ఇస్లావత్, నరేష్, రమేష్, ఏటిఎఫ్ మండల నాయకులు, ఎస్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, హరినాథ్ రవి, భోజ్య, రాంబాబు, బాలు, సత్యనారాయణ, నాగలక్ష్మి, సమ్మక్క, శైలజ, రాధ, రమేష్, రాందాస్, వీరన్న, సుజాత, జోగయ్య, బాలకృష్ణ, వసంత రావు,గ్రామపెద్దలు, అనుమోల వెంకన్న, ఈశ్వరోజు అంజయ్య, కిచ్చనపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కూరపాటి, ఇంటూరితో ఎంపీలు నామ, వద్దిరాజు మర్యాదపూర్వక భేటీ



**ఖమ్మం ఏప్రిల్06, ( నినాదం న్యూస్ ):** ఖమ్మం మమత ఆస్పత్రి రోడ్డులో ఫైవ్ ఇలిమెంట్స్ అపార్ట్మెంట్ లో నివాసం ఉంటున్న టీడీపీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు ను శనివారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలిసి మర్యాదపూర్వకంగా కలసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారిరువురి మధ్య గత స్మృతుల నేపథ్యంలో మాటా మంతి జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో ఉన్నప్పుడు జరిగిన బాబ్రీ ప్రాజెక్టు వద్ద సరిహద్దుల్లో జరిగిన గొడవ, పోలీస్ లాఠీ ఛార్జీలో గాయపడిన అంశాలను గుర్తు చేసుకున్నారు.తన కోసం అడ్డుపడిన అంశాన్ని గుర్తు చేసుకున్నారు.ఆనాటి పలు అంశాలపై ఈ సందర్భంగా వారిద్దరూ నెమరు వేసుకున్నారు. వారితో పాటు ఇంటూరి శేఖర్, మలీదు వెంకన్న , తదితరులు ఉన్నారు. ఖమ్మం మమత ఆస్పత్రి రోడ్డులో నివాసం ఉంటున్న డీసీసీబీ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకులు ఇంటూరి శేఖర్ గారి స్వగృహానికి శనివారం ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వెళ్లి,మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడి పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మలీదు వెంకన్న, మోరంపూడి ప్రసాద్, నామ సేవా సమితి నుంచి రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బహిరంగ సభకు భారీగా తరలిన నేతలు

**తుక్కుగూడ బహిరంగ సభకు బయలుదేరిన కారేపల్లి కాంగ్రెస్ నాయకులు**

**కారేపల్లి, ఏప్రిల్ 6(నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ



నిర్వహిస్తున్న బహిరంగ సభకు శనివారం కారేపల్లి మండల కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. తుక్కుగూడలో జరగనున్న భారీ బహిరంగ సభకు కారేపల్లి మండల పరిధిలోని పలు గ్రామాలు నుండి వందలాది మంది నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. కారేపల్లి మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, ఎస్టి సెల్ మండల నాయకులు మేదరి టోనీ ఆధ్వర్యంలో నాయకులు వివిధ వాహనాలలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాంకుడోత్ గోపాల్ నాయక్, సొసైటీ డైరెక్టర్ బానోతు హీరలాల్ నాయక్, వైరా నియోజకవర్గ యువజన నాయకుడు ధరావత్ వినోద్ నాయక్, నాయకులు సెట్ రామ్ నాయక్, మాన్సింగ్, వీరభద్రం,మేదరి రాజా, వీరు నాయక్, కళ్యాణ్,బాబు తదితరులు పాల్గొన్నారు..

## మతోన్మాద బిజెపిని ఓడించండి

**లౌకికవాదం ప్రజాస్వామ్య పార్టీలను గెలిపించండి: సిపిఐ జిల్లా కార్యదర్శి**





**మణుగూరు ఏప్రిల్ 6 ( నినాదం న్యూస్) :** రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాది బిజెపి పార్టీని ఓడించి లౌకికవాద ప్రజాస్వామ్యం పార్టీలను గెలిపించుకుందామని సిపిఐ జిల్లా కార్యదర్శి షాబిరిపాసా పిలుపునిచ్చారు. శనివారం మణుగూరు సిపిఐ పార్టీ కార్యాలయంలో సర్ రెడ్డి పుల్లారెడ్డి అధ్యక్షుడు జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో రెండోసారి బిజెపి ఎన్డీఏ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల పై బహుజనులపై దాడులు జరిగాయని ప్రశ్నించిన వారిని అణగదుకుతున్నారన్నారు. బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడిన వాళ్లపై ఈడి సిబిఐ పేర్లతో దాడులు చేస్తూ భయభ్రాం తులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. దేశంలో నిరుద్యోగ యువత పెరిగిపోయిందని ఐదు సంవత్సరాల్లో కోట్ల ఉద్యోగాలు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం నమ్మబలికిందని వారు అన్నారు .ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా అమలు చేయకుండా కార్పొరేట్ కంపెనీలకు పెద్దపీట వేస్తూ సామాన్యులపై జిఎస్టి భారం మోపుతున్నారన్నారు. పెట్రోలు డీజిల్ నిత్యవసర వస్తు ధరలు ఆకాశం నంటుతున్నాయని నేడు ఎలక్షన్ దగ్గరకు పడుతుండటంతో గ్యాస్‌కు వందరూపాయలు తగ్గిస్తామనిబూటక హామీలు పలుకుతున్నారని వారు ఆరోపించారు.ఆచరణ కానీ హామీలతో ప్రజలను మోసంచేస్తూ మూడోసారి కూడా గెలవాలని బిజెపి ఆశ పడుతుందని వారు ఆరోపిం చారు. రైతు చట్టాలను కార్మిక చట్టాలను మారుస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయా లపై నేడు అనేక రాష్ట్రాల్లో ఆందోళన కొనసాగుతూనే ఉందని వారు ఆరోపించారు. ప్రజా వ్యతి రేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై నేడు అనేక రాష్ట్రంలో ఆందోళన కొనసాగుతున్నాయని వారు అన్నారు. ప్రజావ్యతిరేకవిధానాలు అవలంబిస్తున్న బిజెపిని ఓడించి ప్రజా స్వామ్య పరిరక్షణ కొరకు పాటుపడే పార్టీ నీ గెలిపించుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య చారి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపరుస్తున్న కావాలని ప్రతిపక్షాలు రాద్ధాం తం చేస్తున్నాయని అన్నారు. కేంద్రంలో బిజెపిని ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొనిరావాలని దీని కోసం వామపక్ష లౌకికవాదం ప్రజాతంత్ర పార్టీలన్నీ ఏకం కావాలనే అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నరాటి ప్రసాద్ ముత్యాలు విశ్వనాథం సర్ రెడ్డి పుల్లారెడ్డి మున్నా లక్ష్మీకుమారి వెంకటేశ్వంరావు కమటం వెంకన్న శంకర్ శ్రీనివాసు సత్యం భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## మునగాలలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మునగాల,ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):** బిజెపి 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మునగాల మండల కేంద్రంలో శనివారం ఆ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి బండారు కవిత అమరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు పార్టీ జెండాను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ...జాతీయవాద భావంతో, సైద్ధాంతిక నిబద్ధతతో, సేవానిరతితో ప్రజల మన్ననలు అందుకుంటూ, అప్రతిహత విజయాలు సాధిస్తూ ఇవాళ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భారతీయ జనతాపార్టీ అవతరించిందని, పార్టీని ముందుకు నడిపించడమే కాకుండా దేశాన్ని కూడా అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళుతూ ప్రధాని నరేంద్ర మోదీ దేశఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేశారని రాబోయే ఎన్నికల్లోనూ మళ్ళీ ప్రధానిగా గెలిచి, భారత్‌ను విశ్వగురువుగా నిలిపే రోజులు చాలా దగ్గరలోనే ఉన్నాయని అన్నారు..అనంతరం స్థానిక పోలింగ్ బూత్ పరిధిలో కార్యకర్తలు, గ్రామస్థులతో టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని చేపట్టారు. బూత్ స్థాయి నుండి బిజెపిని బలోపేతం చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో నేలమర్రి గ్రామానికి చెందిన గోవిందరెడ్డిని మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ గారు, మునగాల మండల పార్టీ అధ్యక్షులు భద్రం రాజు కృష్ణ ప్రసాద్, వెలివోలు చిట్టయ్య, ప్రధాన కార్యదర్శి వీరబాబు, గోవిందా చారి,మధు,కాసాల శ్రీను,గోపి, సైదులు, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రమును ప్రారంభించిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ లయన్స్ క్లబ్ ఆఫ్ ఉషోదయ అధ్వర్యంలో ఉషోదయ కాలనీ ఫేజ్2 సంక్షేమ సంఘం సంయుక్తంగా ఉషోదయ కాలనీ ఫేజ్2లో చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి గాజు లరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా విచ్చేసి అభినందనలు తెలియ జేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పేరా రెడ్డి, కార్యదర్శి రవికాంత్, జాయింట్ సెక్రటరీ కుమార్, సలహాదారు కామేశ్వర రావు, డివిజన్ కార్యదర్శి నవాబ్ భాయ్, లయన్స్ క్లబ్ సెక్ర టరీ వద్దచ్యుత్, కోశాధికారి రాంకుమార్, సలహాదారు రిషీందర్, సాగర్ పాల్గొన్నారు.

# రైతులకు బిఆర్ఎస్ అండగా...

- **ఖమ్మం నియోజకవర్గం మంచుకొండలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున నిరసన.**



**ఖమ్మం ఏప్రిల్06, ( నినాదం న్యూస్ ):** రైతులకు పంటలకు సాగు నీరు అందించడం వల్లే నేడు వ్యవసాయ రంగం దయనీయ పరిస్థితిని వచ్చిందని ఖమ్మం నియోజకవర్గం రఘునాధపాలెం మండలం మంచుకొండలో బిఆర్ఎస్ అద్వర్యంలో నిర్వహించిన నిరసన దీక్షలో వక్తలు పాల్గొని మాట్లాడారు.బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నేడు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నేడు బీఆర్ఎస్ రైతు దీక్షలు చేపట్టాలని ఇచ్చిన పిలుపు మేరకు మంచుకొండలో మాజి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి ఆదేశాల మేరకు నిరసన దీక్ష చేపట్టారు.రైతులు పండించిన ధాన్యం క్వింటాకు రూ.500 బోనస్న నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి వంద రోజుల పాలనలో 200 మంది రైతులు చనిపోయారని, వారి కుటుంబాలను ఎవరు పట్టించుకున్నరు అని ప్రశ్నించారు. సాగు నీరు లేక రైతులు తమ ఎండిన పంటపొలాలను చూడలేక ఆత్మహత్యలే శరణ్యమని చనిపోతున్నా ప్రభుత్వంకు చలనం లేకపోవడం సిగ్గుచేటు అన్నారు.వ్యవసాయంకు కరెంటు లేదు, నీళ్లు లేవు, గిట్టుబాటు ధర లేదు కేవలం రైతుల కళ్ళలో కన్నీళ్లే మిగిలాయని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేలు తక్షణమే పరిహారంగా చెల్లించాలని లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.దీంతో పాటు చనిపోయిన రైతుల కుటుంబాలకు రూ.20 లక్షలు పరిహారం చెల్లించాల డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకావాలని,2 లక్షల రైతు రుణమాఫీ, రైతుబంధు 15 వేలు, వడ్లకు మక్కలకు 500 బోనస్, రైతు కూలీలకు 12 వేలు, కౌలు రైతుల 15 వేలు ఇస్తామని చెప్పిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదని అన్నారు.కేసీఆర్ హయాంలో పంటలు విస్తారంగా పడినవి తప్ప ఏనాడు ఎండిపోలేదు అని కాంగ్రెస్ వచ్చింది, వెంటనే కరువొచ్చిందని విమర్శించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్తారని, అందుకే టిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావుకి ఓటు వేసి గెలిపించుకుందామని పిలుపుని చ్చారు. కేసీఆర్ నాయకత్వంలో రైతులకు మేలు చేసే దాకా బీఆర్ఎస్ నిర్విరామంగా పోరాడుతుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వీరు నాయక్, మాజీ ఆత్మ చైర్మన్ క్యా లక్ష్మణ నాయక్, ఎంపీటీసీ రాణి శంకర్, మాజీ జెడ్పిటిసి కుర్రా భాస్కర్ రావు, కాపా భుచక్రం, పెంట్యా, ధరావత్ మోహన్, మంద విజయ్, లక్ష్మా, బానోత్ రవి, చందర్, హుస్సేన్, అంగోత్ బాబు, బడవత్ లాలు, వాంకుడోత్ బిక్షం, తేజవత్ రాములు, లక్ పతి, జాటోత్ సూర్యా, బదావత్ చిరంజీవి,ఎండి పాషా, రామకృష్ణ, కొత్తపల్లి మంద వీరభద్రం గురుమూర్తి, హనుమత్ రావు, కాకనబోయిన నాగేశ్వర రావు, కురా రాజబాబు,మాజి సర్పంచ్ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వచ్చింది... కరువొచ్చింది

- కేసీఆర్ హయాంలో పంటలు పండడం తప్ప ఎండడు లేదు
- కరెంటు లేదు, నీళ్లు లేవు. కన్నీళ్లే మిగిలాయి
- రైతులకు మేలు చేసే దాకా బీఆర్ఎస్ పోరాడుతుంది
- పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్పాలి
- మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**
సాగు నీరందక పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఎకరాకు రూ.25 వేల పరిహారం వెంటనే అందించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు యాసంగి పంటలకు క్వింటకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని కోదాడ మాజీ శాసనసభ్యులు , బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు కోదాడ నియోజకవర్గ స్థాయి రైతు భరోసా నిరసన దీక్షను మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్‌లి మాట్లాడుతూ.... దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని సేకరించిన రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్ దేనని అలాంటిది ఇప్పుడు రైతాంగం నీళ్లు లేక నష్టపోతున్నారు అని ప్రభుత్వం పై మండిపడ్డారు. మొద్దు ప్రభుత్వాన్ని నిద్రలేపడానికి రైతు దీక్షలు చేస్తున్న మన తెలిపారు.రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండి.2 లక్షల రైతు రుణమాఫీ, రైతుబంధు 15 వేలు, వడ్లకు మక్కలకు 500 బోనస్, రైతు కూలీలకు 12 వేలు, కౌలు రైతుల 15 వేలు ఇస్తామని చెప్పిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదు ఎద్దేవా చేశారు.కేసీఆర్ హయాంలో పంటలు పండడం తప్ప ఎండడు లేదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ వచ్చింది, కరువొచ్చిందని ఆయన అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్పాలి.రైతులకు మేలు చేసే దాకా బీఆర్ఎస్ పోరాడుతుంది.రైతులు ధైర్యంగా ఉండాలి. ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దు. మీకు అండగా మేముంటాం ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అన్ని స్థాయిల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నాయకులు, మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారులు మండల అభివృద్ధికి కృషి చేయాలి



**తుంగతుర్తి, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**
మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కూరంమణి అన్నరు.శనివారం నాగారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు.వేసవి దుష్ట గ్రామాల్లో నీటి కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.పెండింగ్ పనులను వెంటనే పూర్తిచేయలన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బ్రహ్మయ్య,ఎంపిడిఓ గాలి శోభారాణి,ఎంపీటీసీలు,పంచాయతీ కార్యదర్శులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు



**మల్హర్‌రావు, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**
మండల కేంద్రమైన తాడిచర్లలో శనివారం బిజెపి పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బిజెపి పార్టీ మంథని అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు పార్టీ నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకులతో టిఫిన్ బైటక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ స్థాపించిన బిజెపి పార్టీ నేడు అంచెలంచెలుగా ఎదిగి ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరించిందని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు నరేంద్ర మోడి ముందుకు సాగుతున్నాయి దేశం కోసం, ధర్మం కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రదాని మోడీ కృషి చేస్తున్నారని అన్నారు. అంకితదీక్షతో ఎందరో నాయకులు అనేక కష్టనష్టాలకోర్చి నిరంతరం పార్టీ అభ్యున్నతికి కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు పేరాల రాజేశ్వర్ రావు, బూత్ అధ్యక్షులు రాగం విజయ్ కుమార్, బండి శ్రీనివాస్, అంగజాల సంజీవ్, తోకల గణేష్, మల్లెవేణి రమేష్, గాదనవేన రాజయ్య, కోట నవీన్, జొన్నల శేరాలు, సమ్మయ్య, చందు, సాయి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు దారేది..

**మల్హర్‌రావు, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**
మల్హర్ రావు మండలంలోని కొండంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కుంభంపల్లి గ్రామంలో సుమారు 40 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి.మనిషి ఆఖరి మజిలీ కష్టాలు తీర్చడానికి గత ప్రభుత్వం సుమారు 12 లక్షల రూపాయలతో కొండంపేట గ్రామ సమీపంలో స్మశాన వాటిక నిర్మించింది.కానీ కుంభంపల్లి గ్రామం గ్రామ పంచాయతీ కి 10 కిలో మీటర్ల దూరంలో ఉండటంతో గ్రామంలో ఎవరైనా చనిపోతే వారిని స్మశాన వాటిక కి తీసుక వెళ్లడం గ్రామ ప్రజలకు తలకు మించిన బారంగా మారుతోంది.ఒక వేళ వ్యయ ప్రయాసలకోర్చి వెళ్దాం అంటే వల్లెంకుంట,కొయ్యూరు, ఎడ్లపల్లి ఎక్స్ రోడ్ మీదుగా మూడు గ్రామాలు దాటి కొండంపేట స్మశాన వాటిక కి వెల్లవలసి ఉంటుంది.దీంతో ఇబ్బందుల దృష్ట్యా గత కొన్ని సంవత్సరాలుగా కుంభంపల్లి గ్రామంలో ఎవరైనా చనిపోతే గ్రామ సమీపంలో కిలో మీటర్ దూరం లో ఉన్న మానేరు నదిలో అంత్య క్రియలు నిర్వహిస్తున్నారు. గ్రామం నుండి మానేరు నది కి వెళ్ళే మధ్యలో కుంభం మాటు ఉండటంతో చని పోయిన వ్యక్తిని నిలువెత్తు నీళ్ళ నుండి ప్రాణాలకు తెగించి తీసుక వెళ్ళవలసి వస్తుంది అని



గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కుంభం మాటు పై కల్వర్టు నిర్మిస్తే గ్రామ ప్రజల ఇబ్బందులు తీరుతాయి అని గ్రామ ప్రజలు కోరుతున్నారు. గత సంవత్సరం నవంబర్ లో ఎన్నికల ప్రచారానికి వచ్చిన మంథని ఎమ్మెల్యే,మంత్రి శ్రీధర్ బాబు కి గ్రామ ప్రజలు తమ ఇబ్బందుల గురించి తెలుపగా వారు సానుకూలంగా స్పందించి కుంభం మాటు పై కల్వర్టు నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని , అధికారులు స్పందించి మాటు పై కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి గ్రామ ప్రజల ఇబ్బందులు తీర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



**మల్హర్ రావు, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**
మలహర్ రావు మండలం కొయ్యూరు గ్రామంలో విలేకరుల సమావేశంలో భూపాల్ పల్లి జిల్లాజాతీయ బీసీ సంఘం ఇన్చార్జి విజయగిరి సమ్మయ్య నాయి మాట్లాడుతూ ఆర్ఎంపీ డాక్టర్లు పి ఎం పి డాక్టర్స్ తెలంగాణ రాష్ట్రం రావడానికి కూడా వాళ్ళ సకల జనుల సమ్మెలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొని మద్దతు ప్రకటించారు రాష్ట్రం వచ్చిన తర్వాత మా గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవకులకు ప్రభుత్వం మాకు ఏమైనా న్యాయం చేస్తారని ఆశించారు ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా కూడా వీరిని పట్టించుకున్న పాపాన పోలేదు తెలంగాణలో ప్రతి గ్రామంలో ప్రజలతో గ్రామీణ వైద్యులకు ఉన్న సంబంధాలు చాలా గొప్పయి గత కరోనా టైం లో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేశారు. నా ప్రాణానికన్నా ప్రజలే ముఖ్యమని పనిచేశారు చాలామంది డాక్టర్స్ కరోనా టైంలో చనిపోవడం జరిగింది. వారి కుటుంబాలను ఆదుకోవాలి గ్రామీణ ప్రాంతంలో పనిచేసే ప్రతి ఆర్ఎంపీ డాక్టర్. ను ఆరు నెలలు ట్రైనింగ్ ఇచ్చి 2009. యాక్టు అమలు చేయాలి. గ్రామ వైద్యులుగా గుర్తించాలి నెలసరి వేతనం కూడా ఇవ్వాలి మెడికల్ షాప్ పెట్టుకోవడానికి ప్రభుత్వం ప్రతి ఒక్కరికి 20 లక్షలు 80% శాతం తోటి రుణం ఇవ్వాలి ప్రత్యేక హెల్త్ కార్డు కూడా మంజూరు చేయాలి తెలంగాణ గ్రామీణ ప్రాంతంలోఆర్.ఎం.పి.పి ఎం పి. డాక్టర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి ఎన్నికల ఇచ్చిన హామీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## పరకాలలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పరకాల, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పరకాల పట్టణ కేంద్రంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి పార్టీ జెండాను అవిష్కరించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా 43వ భూత్ అధ్యక్షులు, పరకాల కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న సబ్కా సాత్ సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ మంత్రాన్ని సాకారం చేసేందుకు పార్టీ కృషి చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో 400 పైచిలుకు ఎంపీ అభ్యర్థులు గెలుస్తారని అందులో పరకాల మొదటి స్థానంలో గెలిచి మన ప్రధాని నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా టిఫిన్ బైటెక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కాచం గురుప్రసాద్, గుజ్జు సత్యనారాయణ రావు, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్, ఎర్రం రామన్న, మాజీ సర్పంచ్ సిరంగి సతీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి, ఉపాధ్యక్షులు సంగ పురుషోత్తం, మిడిదొడ్డి నరేష్,



మహిళ మోర్చా అధ్యక్షులు వెలిశెట్టి శారద, కోశాధికారి మంతెన సంతోష్, దంచనాల సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వర్లు, పిట్ట కిషోర్, సంగ నరేష్, సాదు ప్రణయ్, దామ సతీష్, లక్క సతీష్, నాయకులు ఆకుల శ్రీదర్, సారంగం నరేష్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించాలి



**కోదాడ టౌన్, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**
కొమరబండ తేజ విద్యాలయంలో విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరంలో క్రీడలు , పాఠ్యేతర అంశాలకు సంబంధించిన వివిధ పోటీలకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ రావెల్ల సీతారామయ్య బహుమతులను అందజేశారు. విద్యార్థులను వారికి ఇష్టమైన రంగాలలో ప్రోత్సహించాలని , చదువుల్లో ఒత్తిడి కన్నా ప్రోత్సాహం ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపల్ రాంబాబు, డైరెక్టర్ సోమిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ వేణుగోపాలరావు అధ్యాపకులు పాల్గొన్నారు. వివిధ అంశాల్లో రాణించినా చిన్నారులకు బహుమతులు అందించడం జరిగింది.

## జన జాతరకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**పరకాల, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి నిర్వహించ తలపెట్టిన "జనజాతర" సభకు పరకాల నియోజకవర్గం శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మండలం నుంచి పది బస్సుల్లో సుమారు ఆరువందల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల మాజీ శాసనసభ్యులు మొలుగూరి బిక్షపతి మున్సిపల్ చైర్ పర్సన్ అనిత రామకృష్ణ. పట్టణ అధ్యక్షులు కోయడ శ్రీను పరకాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి కలిసి జెండా ఊపి బస్సులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూహైదరాబాద్ తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన జనజాతర సభలో ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే, కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరు కావడం జరుగుతుందనిపార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీకి దేశంలో ఇదే తొలి ఎన్నికల సంగ్రామ సభ కాబట్టి ముఖ్యంగా ఐదు గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్త మ్యానిఫెస్టో రిలీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్‌ఫిల్ గ్యాస్ ద్వారా విద్యుత్ ఉత్పత్తికి సహకారం

- బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**
ల్యాండ్‌ఫిల్ గ్యాస్ ద్వారా విద్యుత్ (ఎల్ఎఫ్‌జీ) ఉత్పత్తికి సహకారం అందిస్తామని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లో దక్షణ కొరియా కు చెందిన సేజింగ్ కంపెనీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమీషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ల్యాండ్‌ఫిల్ గ్యాస్(ఎల్ ఎఫ్ జీ) విద్యుత్ ఉత్పత్తి ని వివరిస్తూ వేస్ట్-టు-ఎనర్జీ, కార్బన్ క్రెడిట్ అంశాల్లో ప్రత్యేకత కలిగి ఉన్నామని,ల్యాండ్‌ఫిల్ నుండి సేకరించిన ల్యాండ్‌ఫిల్ గ్యాస్‌ను ఉపయోగించి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం జరుగుతుందని, కొరియాలో ఇప్పటికే 13 ఎల్ ఎఫ్ జీ విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని, డిజైన్, సేకరణ, నిర్మాణం తో పాటు ఆపరేషన్‌ను ను విజయవంతంగా నిర్వహించామని, చైనా, వియత్నాం, థాయ్‌లాండ్ , ఉజ్బెకిస్తాన్ దేశాలలో ఎల్ఎఫ్‌జి విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులను నిర్వహించిన అనుభవం ఉందని, ఎల్ ఎఫ్ జీ విద్యుత్ ఉత్పత్తి ద్వారా దుర్వాసన, వ్యర్థాల వల్ల కలిగే పర్యావరణ కాలుష్యం వంటి సమస్యలకు పరిష్కారం లభించడం తో పాటు స్థానికంగా విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చునని, ఎల్ ఎఫ్ జీ ను వెలికితీసిన తర్వాత మిగిలిన అంత్య



ఉత్పన్నాలతో స్థిరీకరించబడిన ల్యాండ్‌ఫిల్ సైట్‌లలో పార్క్, గోల్ఫ్ కోర్స్ మొదలైనవాటిగా ఉపయోగించుకో వచ్చునని వరంగల్‌లో ఉన్న పరిస్థితులను అధ్యయనం చేసిన తర్వాత ఎల్ఎఫ్‌జి విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్ట్‌ను చేపట్టడానికి తాము ఆసక్తి గా ఉన్నామని నగరం నుండి సేకరించిన సమాచారాన్ని సమీక్షించడం జరిగిందని తెలిపారు. అనంతరం దక్షిణ కొరియా ప్రతినిధులు క్షేత్ర స్థాయి లో రాంపూర్ డంప్ యార్డ్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సేజింగ్ కంపెనీ డైరెక్టర్ డి వై కిమ్ ప్రతినిధి అభిషేక్ రాజ్, సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఈ ఈ సంజయ్ కుమార్, ఏ ఈ సంతోష్ కుమార్, స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల నాయకులు



**కేసముద్రం, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**
శనివారం నాడు స్థానిక హరిహర గార్డెన్ లో మున్నూరు కాపు నాయకులు తోట మధు-మంజుల కుమారుడు సాయి కుమార్ వివాహ రిసెప్షన్ లో మాజీ ఉప సర్పంచ్ లు రావుల మురళి, ముత్యాల నాగమణి శివకుమార్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, బానోత్ దేవేందర్ నాయక్ హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసి వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.ఈ వేడుకలో బానోత్ వెంకన్న నాయక్, తోట అఖిల్,తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర కుమార్

**చింతపల్లి, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**
ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని దేవరకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్. పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. దేవరకొండ పట్టణంలో శనివారం జరిగిన రైతు దీక్షా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 2 లక్షల రైతు రుణమాఫీ, రైతుబంధు 15 వేలు, వడ్లకు, మక్కలకు 500 రూపాయల బోనస్, రైతు కూలీలకు 12 వేలు, కౌలు రైతులకు 15 వేలు ఇస్తామని చెప్పిన హామీల్లో ఏ ఒక్కటీ



అమలు కాలేదని ఆయన తెలిపారు. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు చనిపోయారని, వారి కుటుంబాలను ఏ మంత్రీ కూడా పరామర్శించక పోవడం విచారకరమని ఆయన అన్నారు.ఎండిన పంటపొలాలను చూడడానికి రావడం లేదని ఆయన ఆరోపించారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయల పరిహారం చెల్లించాలని, చనిపోయిన రైతుల కుటుంబాలకు 20 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయపు మాటలు మాని, రైతులను కాపాడాలని అన్నారు.కేసీఆర్ హయాంలో పంటలు పండడం తప్ప ఎండ లేదని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ వచ్చింది, కరువొచ్చిందని, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ , అడ్వకేట్ గాజుల ఆంజనేయులు, టి వి ఎన్. రెడ్డి, వేంకటేశ్వర రావు, డి. చంద్ర శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నాయకుడు సంతోష్

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**



బిజెపి యువమోర్చా రాష్ట్ర కమిటీలో నిజామాబాద్ జిల్లా వాసికి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నాయకుడు సంతోష్ కు స్థానం దక్కింది. ఈ సందర్భంగా నాయకుడు సంతోష్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో నే కాకుండా భవిష్యత్తులో కూడా పార్టీని బలోపేతం చేసే విధంగా అదేవిధంగా తెలంగాణలోని అన్ని పార్లమెంట్ స్థానాల్లో బిజెపి అధికారం లోకి వచ్చే విధంగా తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. పార్టీ అధిష్టానం అలాగే యువమోర్చాను బలోపేతం చేసి కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వం బలపరిచేలా అందరి కృషితో ముందుకు వెళ్తానని అన్నారు.

## కవితా రెడ్డి హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టోపిలు, హెల్త్ కార్డులు పంపిణీ

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**




జర్నలిస్టులు విధి నిర్వహణలో ఎండను సైతం లెక్కచేయకుండా పనిచేస్తుంటారని, అందుకే తన హెల్త్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా టోపీలను పంపిణీ చేస్తున్నామని ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కవిత రెడ్డి పేర్కొన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్లో టోపీల పంపిణీ, హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జర్నలిస్టు కుటుంబంలో ఉన్న మహిళలు, మహిళా జర్నలిస్టులు ఒక ఆధార్, రేషన్ కార్డ్ నంబర్ తో పాటు ఒక ఫోటోను ఇచ్చినట్లయితే తమ ఆసుపత్రిలో కేవలం 100 రూపాయలకే (ఓ పి) ఉచిత వైద్య సదుపాయాలని అందిస్తామని తెలిపారు. ఎండలు మండుతుండడంతో జర్నలిస్టులు విధి నిర్వహణలో ఎండను, ఇటు ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా పనిచేస్తారని అందుకే తమ ఫౌండేషన్ ద్వారా టోపిలను పంపిణీ చేశామని, భవిష్యత్తులో జర్నలిస్టులకు తమ ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతడ్పుల రామకృష్ణ, కార్యదర్శి బైరి శేఖర్, కోశాధికారి సందీప్, కమిటీ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేస్తోంది

- క్వింటాల్ వరికి రూ.500 బోనస్ ను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**



వరికి క్వింటాల్ కు అదనంగా రూ.500 బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ లో రైతుల కోసం పోరుబాట పట్టారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రూ. రెండు లక్షల రుణమాఫీ, క్వింటాలుకు రూ. 500 బోనస్, ఎకరానికి రూ.15వేల రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి 117 రోజులు దాటినా వాటి ఊసెత్తడంలేదని పేర్కొన్నారు. అబద్ధపు హామీలిచ్చి కాంగ్రెస్ రైతులను మోసం చేసిందన్నారు. ఎన్నికల సమయంలో రైతులకిచ్చిన హామీల అమలును కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిందని బాజిరెడ్డి గోవర్ధన్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, నిర్వహణలోపం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండి తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతుల కష్టాలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు అధికారులను నియమించి అంచనా విలువ వేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వరికి క్వింటాలుకు అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వాలన్నారు. వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వాలని కోరుతూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్రావు, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, జడ్పీటీసీ యువ నాయకులు బాజిరెడ్డి జగన్, బీఆర్ఎస్ నగరాధ్యక్షుడు సిర్పరాజు, వివిధ మండలాల నుండి జెడ్పీటీసీ , ఎంపిపి, ఎంపీటీసీలు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, ముఖ్యంగా రైతు సోదరులు, బీఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలి

- నీటి ఎద్దడి నివారణకుప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి...
- ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య...

**కోదాడ, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**




గ్రామాల్లో మంచినీటి ఎద్దటి లేకుండా చూడాలని ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య అన్నారు. శనివారం కోదాడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడారు.గ్రామాల్లో బోర్లు,మోటార్ లు మరమ్మతులకు గురైతే వెంటనే మరమత్తులు చేయించాలన్నారు. అవసరమైతే ట్యాంకర్ ల ద్వారా నీళ్ళ ను సప్లయ్ చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలు వడ దెబ్బ కు గురికాకుండా ఆరోగ్య శాఖ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులు ఉష్ణోగ్రత పెరగక ముందే పూర్తి చేయించాలన్నారు. పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. సమావేశాలను అన్ని శాఖల అధికారులు హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి మందలపు కృష్ణకుమారి శేషు, ఎంపీడీవో రామచంద్రరావు, వైస్ ఎంపీపీ లిక్కి గురవమ్మ, ఏవో పాలెం రజిని, పంచాయతీరాజ్ ఏఈ రాము, వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# వనపర్తి మున్సిపాలిటీని కైవసం చేసుకున్న కాంగ్రెస్

- చైర్మన్ పుట్టపాక మహేష్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**

వనపర్తి మున్సిపాలిటీలో నెలకొన్న రాజకీయ ఎట్టకేలకు శనివారం చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికతో తెరపడింది ఎమ్మెల్యే శాసనసభ ఎన్నికల అనంతరం వనపర్తి నియోజకవర్గం లో మున్సిపాలిటీలో గతం లో చైర్మన్ వైస్ చైర్మన్ లపై వ్యతిరేకత నెలకొంది ఈ సందర్భంగా పలుసార్లు చైర్మన్ వైస్ చైర్మన్ ల తీరును వ్యతిరేకిస్తున్న కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్కు అవిశ్వాస తీర్మానం పెట్టాలని వినతిపత్రం సమర్పించడం జరిగింది దీంతో మున్సిపల్ అధికారులకు నోటీసులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ మున్సిపల్ తీరుపై నెలకొన్న వ్యతిరేకతను గ్రహించిన చైర్మన్ వైస్ చైర్మన్ గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ స్పందించి తమ పదవులను స్వచ్ఛందంగా రాజీనామా చేశారు దీంతో చైర్మన్ వైస్ చైర్మన్ పదవులు ఖాళీ కావడంతో ఆశావాహుల పైరవీలు మొదలయ్యాయి ముఖ్యంగా మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్న కౌన్సిలర్లు ప్రయత్నాలు చేసినప్పటికీ టిఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన కౌన్సిలర్లే చైర్మన్ వైస్ చైర్మన్ పదవులు దక్కించుకున్నారు దీంతో ఏకాభిప్రాయంతోనే ముందుకు వెళ్తామని వారు తెలిపారు. వనపర్తి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం అయింది. శనివారం వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో జరిగిన



ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ఆర్డిఓ పద్మావతి వ్యవహరించారు. సమావేశానికి కాంగ్రెస్, బిఆర్ఎస్, తెలుగుదేశం పార్టీకి చెందిన మొత్తం 22 మంది కౌన్సిలర్ ల తో పాటు ఎక్స్ అఫీషియో ఓటు కలిగిన ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి హాజరయ్యారు. మున్సిపల్ చైర్మన్ గా కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్ పుట్టపాక మహేష్ ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఆర్ ఎస్ కౌన్సిలర్ పాకనాటి కృష్ణ నామినేషన్ దాఖలు చేశారు. రెండు పదవుల కోసం వీరు ఇద్దరే నామినేషన్లు దాఖలు చేయడం తో వారి ఎన్నిక ఏకగ్రీవం అయింది. మొత్తం 33 మంది కౌన్సిలర్లు ఉన్న మున్సిపల్ కౌన్సిల్లో బల నిరూపణ పరీక్షకు 11 మంది కౌన్సిలర్లు డుమ కొట్టారు. చైర్మన్ ఎన్నికకు 13వ వార్డ్ కౌన్సిలర్ పుట్టపాక మహేష్ నామినేషన్ ఏయగా కౌన్సిలర్ వెంకటేష్, సత్యం సాగర్ బలపరచగా మిగతా కౌన్సిలర్లు,సభ్యులు ఆమోదం తెలిపారు. వైస్ చైర్మన్ పదవికి 20వ కౌన్సిలర్ పాకనాటి కృష్ణ నామినేషన్ వేయగా కౌన్సిలర్ భువనేశ్వరి ప్రతిపాదించడం జరిగింది. మిగతా కౌన్సిలర్లు ఆమోదించడం జరిగింది. దీనితో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కొత్తగా ఎన్నికైన పుట్టపాక మహేష్, పాకనాటి కృష్ణ లచే రిటర్నింగ్ అధికారి పద్మావతి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నియామక పత్రాలు అందజేశారు. చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో టిఆర్ఎస్ పార్టీ చెందిన కౌన్సిలర్లు, కాగితల లక్ష్మీనారాయణ, మహమ్మద్ సమ్మద్, ఉంగులం అలేఖ్య, భారతి, కంచరవి, పెండెం నాగన్న యాదవ్, గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, కామరున్ ఈసా బేగం తోపాటు, కాంగ్రెస్ పార్టీకి చెందిన, బి. రమాదేవి. బొడ్డుపల్లి పద్మ గైర్హాజరయ్యారు, కొత్తగా ఎన్నుకోబడిన చైర్మన్, వై చైర్మన్ తో పాటు కౌన్సిలింగ్ సభ్యులను ఎమ్మెల్యే మెగా రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బాణాసంచ పేల్చి కొత్తగా ఎన్నుకోబడిన పూలమాలలతో నూతన సభ్యులను ఘనంగా సన్మానించి సంబరాలు జరుపుకున్నారు.

## వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

- వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**



వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఖానాపూర్ మండల పరిధిలోని అశోకనగర్ లో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా వ్యవస్థను జిల్లా పంచాయతీ అధికారి కల్పన, మండల ప్రత్యేక అధికారి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, లతో కలిసి పరిశీలించారు. గ్రామాల్లో చివరి ఇంటి వరకు త్రాగునీటి సరఫరా క్రమం తప్పకుండా జరగాలన్నారు. గ్రామంలో ప్రజలను నీటిసరఫరా తీరును అడగగా సంతృప్తి వ్యక్తం చేశారు. బోర్వెల్స్, చేతి పంపుల పనితీరుపై క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్ మిషన్ భగీరథ తాగునీటి సరఫరా అనివార్య కారణాల వలన నిలిచిపోతే ప్రత్యామ్నాయంగా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మరమ్మతులకు గురైన బోర్లు, చేతి పంపులను వెంటనే బాగుచేయించాలని సూచించారు. సర్పంచులు లేనందున ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి ప్రతిరోజు సందర్శించి తాగునీటి ఎద్దడి రాకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని సూచించారు. అంతకు ముందు కలెక్టర్ ఓవర్హెడ్ ట్యాంకులను, బోర్ల ను పరిశీలించి నీరు ప్రజలకు తగినంతగా సరఫరా చేస్తున్నారా అని కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఖానాపూర్ మండలంలోని జెడ్పిహెచ్ఎస్, కెజిబివి పాఠశాలలను, అశోక్ నగర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా గుర్తించి చేయవలసిన మరమ్మత్తులు పరిశీలించారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించుకొని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ వాసంతి,ఎం పి డి ఓ,తహశీల్దార్,ఎం పి ఓ, ఏ పి ఓ, గ్రామ కార్యదర్శిలు, తదితరులు, పాల్గొన్నారు.

## చెత్త కుప్పల్లో బాల్యం..



**కోదాడ, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**

పలకా బలపం పట్టి పాఠశాలకు వెళ్లాల్సిన చిన్నారులు చెత్త కుప్పల్లో చిత్తు కాగితాలు ఏరుకుంటున్నారు. బడి బయట పిల్లల కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు.. వారి బతుకులు మార్చడం లేదు. పసి పిల్లలు పాఠశాలల్లోనే ఉండాలన్న ప్రభుత్వ లక్ష్యం కేవలం మాటలకే పరిమితమవుతోంది. ఇందు కోసం ప్రభుత్వం ఏటా కోట్లలో నిధులు వెచ్చించినా బాలల బతుకులు మాత్రం మారడం లేదు. తల్లిదండ్రుల అవగాహన లోపం, పేదరికం, నిరక్షరాస్యత ఒక కారణమైతే.. క్షేత్ర స్థాయి అధికారుల నిర్లక్ష్యంతో బాల్యం బుగ్గిపాలవుతోంది. కోదాడ పట్టణంలో ఆజాద్ నగర్లో రోడ్ల వెంబడి ఎంతో భవిష్యత్తు కలిగిన బాలలు ఇలా చిత్తు కాగితాలు ఏరుకుంటూ నినాదం కెమెరాకు కనిపించారు.

## రజాకార్ల పాలనను గుర్తుతెస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- బీఆర్ఎస్ మునిగిపోయే పార్టీ
- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**




తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రజాకారుల పాలన గుర్తుకు తెస్తుందని, అందుకు నిదర్శనం అవినీతి దోపిడీలేనని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో ప్రతిపక్షాలు ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు బిజెపిపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఇక కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే డిసెంబర్ 9న రైతులకు రెండు లక్షల రుణమాఫీ అందిస్తామని అబద్ధపు ప్రచారం చేసిందని ఆయన ఆరోపించారు. తెలంగాణలో దోచుకున్న సొమ్మును దక్షిణ తెలంగాణకు ముఖ్యంగా కొడంగల్ ప్రాంతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాధనాన్ని ఆయన సొంత నియోజకవర్గానికి మళ్ళిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికీ రుణమాఫీ చేయలేదన్నారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 2,500 అందిస్తామని, రైతు భరోసా సైతం ఇప్పటికి వేలాదిమందికి డబ్బులు పడడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు హైదరాబాద్లోని బిల్డర్లను భయభ్రాంతులకు గురిచేస్తూ, కోట్ల రూపాయలను దండుకుంటున్నారని అన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల సమయంలోనే సుమారు 50 వేల కోట్లకు పైగా నే దోచుక పోతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెంచి పోషిస్తుందని అన్నారు. ఉత్తర తెలంగాణకు ఇద్దరు మంత్రులు మాత్రమే ఉంటే దక్షిణ తెలంగాణ ముఖ్యమంత్రి కేబినెట్లో ఆరుగురు మంత్రులను తీసుకోవడం వెనక చూస్తుంటే మతలబు ఏంటని ఆయన ప్రశ్నించారు. హిందుత్వం అంటే కాంగ్రెస్ పార్టీకి గిట్టదని, మైనారిటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం వంత పాడుతుందని ఆయన భారత రాజ్యాంగాన్ని మత ప్రాతిపదికన కాంగ్రెస్ పార్టీ విడదీసిందని ఆయన మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ వల్లే భారతదేశం విడిపోయిందని ప్రపంచ దేశాల్లో ప్రధాని మోడీ అనతి కాలంలోనే ఖ్యాతిని సంపాదించారని, దేశం భద్రంగా ఉండాలంటే మరోసారి ప్రధాని మోడీ గెలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పత్రిక సమావేశంలో జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి పటేల్, బిజెపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, న్యాలంరాజు, మహిళా కార్పొరేటర్ పంచ రెడ్డి ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



**నూతనకల్, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**

పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సై సైదులు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని మిర్యాల, ఎర్రపాహడ్ సిఐఎస్ఎఫ్ బలగాలతో కావాతు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ అసాంఘిక శక్తుల కు ఎలాంటి తావు ఇవ్వకుండా ఓటర్లు నిర్భయంగా ఓటు వేసి నచ్చిన నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు ప్రజలు పోలీసులని సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్ రెడ్డి,పోలీస్ సిబ్బంది,బలగాలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా ప్రత్యేక అధికారి రాష్ట్ర ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డ్ డైరెక్టర్ కార్యదర్శి శృతి ఓజా

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**

జిల్లాలోని ఏ ఒక్క గ్రామంలో తాగు నీటి సమ స్య రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి (రాష్ట్ర ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డ్ డైరెక్టర్ కార్యదర్శి) శృతి ఓజా ఆదేశించారు.వేసవి కాలంలో తాగు నీటి సమస్య రాకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించగా వనపర్తి జిల్లాకు శృతి, ఓజా ఐ. ఎ.ఎస్ ను నియమించడం జరిగింది. ఇందులో భాగంగా శనివారం ప్రత్యేక అధికారి శృతి ఓజా వనపర్తి జిల్లాను సందర్శించి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి ఐ.డి.ఒ.సి ప్రజావాణి హాల్లో మండల ప్రత్యేక అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవో లు, మున్సిపల్ కమిషనర్లతో తాగు నీటి సరఫరా, సమస్యల పై సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లాలో తాగునీటి డిమాండ్ ఎంత ఉంది, సప్లై ఎంత ఇస్తున్నాము అనే వివరాలను మిషన్ భగీరథ కార్యనిర్వహక ఇంజనీరు ను అడిగి తెలుసుకున్నారు. పైప్ లైన్ లీకేజీలు ఎక్కడ ఉండోద్దని, ఎస్.డి.ఎఫ్. ద్వారా మిషన్ భగీరథ కొరకు మంజూరు అయిన పనులు యుద్ధప్రాతిపదికన రెండు మూడు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ బోరు బావులు, చేతి పంపులు అన్ని మరమ్మతులు చేయించారా లేదా అని ఎంపీడీవో లను ప్రశ్నించారు. ఎక్కడైనా హ్యాబిటేశన్ లో మిషన్ భగీరథ నుంచి నీటి కొరత ఏర్పడితే వెంటనే స్థానికంగా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని సూచించారు. మంచి నీటి ఓవర్ హెడ్ ట్యాంకుల పై సరైన మూతలు ఉండే విధంగా నీటి కాలుష్యం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ముందుగా అన్ని చేతి పంపులు మరమ్మతులు చేయించి ఉంచాలని, వాటితో పాటు ప్రభుత్వ బోరుబావులు మరమ్మతులు చేయించిఅవసరమైనప్పుడు తాగు నీటి సమస్య వచ్చినప్పుడు నీటి సరఫరా చేసేవిధంగా చూసుకోవాలని సూచించారు. అవసరం అయితే ప్రైవేట్ వ్యక్తుల వ్యవసాయ బోరు బావులు సైతం లీజుకు మాట్లాడి సిద్ధంగా ఉంచుకోవాలని తెలియజేశారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని బోర్లు మరమ్మతులు చేయించారు వాటి ప్రస్తుత స్థితిగతులు ఎంటి అని అడిగి తెలుసుకున్నారు. వేసవిలో తాగు నీటి సమస్య తలెత్తకుండా ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపాలిటీ వార్డుల్లో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక చేసుకొని సమస్యలను అధిగమించెందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి ఇంటికి సరిపడా తాగు నీరు, నాణ్యమైనది సరఫరా చేసేందుకుఇప్పటికే జిల్లాస్థాయి అధికారులను మండలస్థాయి ప్రత్యేక అధికారులుగా మండల స్థాయి అధికారులను గ్రామ ప్రత్యేక అధికారులు గా నియమించడం జరిగిందని, వారు క్షేత్రస్థాయిలో పర్యటించి వేసవిలో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ వనపర్తి జిల్లాలో తాగు నీటి సమస్య తలెత్తకుండా రెండు నెలల నుండి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన కార్యాచరణ ప్రణాళికను జిల్లాప్రత్యేక అధికారిని కి వివరించారు.జిల్లాలో తాగునీటి సమస్యను



అధిగమించడానికి జిల్లా యంత్రాంగం పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఎస్. డి.ఎఫ్ పనులు మూడు రోజుల్లో పూర్తి చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. మే నెలలో తాగు నీటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ప్రతేక అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి వారికి మిషన్ భగీరథ నీరు వస్తుందా లేక స్థానిక బోరు నీరు వస్తుందా, నాణ్యమైన నీరు సరఫరా అవుతుందా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అనే వివరాలు సేకరించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ వివరిస్తూ జిల్లాలో తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు ఇప్పటివరకు చేపట్టిన పనులు, ముందస్తు ఏర్పాట్లను వివరించారు. తాగునీటి సమస్య ఎక్కడైనా వస్తె వెంటనే పరిష్కరించేందుకు వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, మిషన్ భగీరథ అధికారులు, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవో లు, ఏ. ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలి

- రైతు కన్నీరు పెడితే రాష్ట్రానికి అరిష్టం
- బిఆర్ఎస్ రైతుదీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ నియోజకవర్గంలో రైతులకు మరో తడి నీళ్లు అందించేదాకా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వదిలిపెట్టనని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పిలుపుమేరకు హుజరాబాద్ పార్టీ కార్యాలయం వద్ద చేపట్టిన ఒక్కరోజు రైతు దీక్షలో భాగంగా ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆదేశాల మేరకు 118 నియోజకవర్గాలతో పాటు ఈ నియోజకవర్గంలో కూడా రైతులకు ప్రభుత్వం వెంటనే సాగునీరు అందించాలని ఉద్దేశంతో దీక్ష చేపట్టామన్నారు. ఈ దీక్ష రాజకీయాల కోసం చేయడం లేదని, రైతుల బాధ ఆవేదన చూసి నా హృదయం బరువెక్కిందని అందుకోసమే రైతుల పక్షాన నిలబడుతున్నామని అన్నారు. నియోజకవర్గంలోని రైతులందరూ నీళ్ల కోసం పడే గోస చాలా దయనీయంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని కమలాపూర్ ఇల్లంతకుంట జమ్మికుంట మండలాలలోని చాలా గ్రామాల రైతులు నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క ఎకరం కూడా ఎందుకు ఎండ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ దుస్థితి ఎందుకు ఎదురయింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి రైతులకు సరిపడా నీళ్లు ఎందుకు అందించడం లేదో చెప్పాలని అని ఆయన డిమాండ్ చేశారు. రైతు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఎంత అందంగా ఉంటుందో కెసిఆర్ రాష్ట్రం తో పాటు దేశం మొత్తానికి చూపించారన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా దిగిపోగానే రైతులకు నీళ్లు బంద్, రైతుబంధు అయిపోతాయి, కరెంటు కట్ అయిపోతుందా అని ఆయన ప్రశ్నించారు. పరిపాలన చేయడం చాతకాక పోవడంతోనే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతుల కోసం కేసీఆర్ కష్టపడుతూ పొలాల వంటి తిరుగుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం సరదాగా ఐపీఎల్ మ్యాచ్ వీక్షించడం సిగ్గుచేటని అన్నారు. రేవంత్ రెడ్డి రైతు కాదని ఒక బ్లాక్ మెయిలర్ అని అన్నారు. హుజురాబాద్ రైతుల కోసం ఎంత దూరమైనా వెళ్తానని అవసరమైతే వేల మంది రైతులతో గేట్ల వద్దకు వెళ్లి గేట్లు కూడా బద్దలు కొడతానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీల్లో కనీసం ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో నెరవేరలేదని రేపటి నుంచి గ్రామాల్లో వాళ్ళు ఎలా తిరుగుతారో చూస్తానన్నారు. రైతులకు నీళ్లు ఇచ్చేదాకా వదిలేదే లేదని, నీళ్లు ఇవ్వకుండా ఊర్లలో తిరుగుతే వీపులు పగిలిపోతాయని హెచ్చరించారు. నీలి ఇవ్వడం చేతగాక కాళేశ్వరం మీద పడి ఏడ్చిన కాంగ్రెస్ నాయకులు కెసిఆర్ బయటకి రాగానే కాళేశ్వరం నుంచి నీళ్లు ఎలా వచ్చాయని ఆయన ప్రశ్నించారు. రైతుల పక్షాన దండం పెట్టి అడుగుతున్నానని ఇంకో తడి కి అవసరమైన నీరు వెంటనే అందించాలని అన్నారు. కెసిఆర్ మీద కోపం ఉన్న లేక బిఆర్ఎస్ నాయకుల మీద కోపం ఉంటే మాపై తీర్చుకోండి తప్ప రైతుల పొట్ట మీద కొట్టొద్దని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. ఇప్పుడు పండే పంట మీద కాంగ్రెస్ ప్రభుత్వం 500 బోనస్ కలిపి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ దీక్షలో మాజి ఎస్సీ కార్పొరేషన్ చెర్మెన్ బండ శ్రీనివాస్ ,టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ కరీంనగర్ కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక,శ్రీనివాస్, జమ్మికుంట చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, అన్ని మండలాల ఎంపీపీ లు జడ్పీటీసీ లు సర్పంచ్లు పిఎసిఎస్ చెర్మెన్ లు రైతు బంధు సమితి సభ్యులు నియోజకవర్గంలోని రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఛలో తుక్కుగూడ సభకు తరలిన మండల కాంగ్రెస్ నాయకులు

**జమ్మికుంట, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**

జమ్మికుంట మండలం నుండి జన జాతర మధ్య కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టో విడుదల సభకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో జమ్మికుంట నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వీరవేని పరుశురాం పర్లపల్లి నాగరాజు రాచపల్లి సమ్మయ్య సలిగంటి సతీష్ రాచపల్లి సాగర్ రాచపల్లి శ్రీనివాస్ నాగినేని రాజేశ్వర్ రావు తాల్ల శ్రావణ్ కరట్లపల్లి శ్రీనివాస్ ఎరబాటి రమేష్ దొగ్గల భాస్కర్ రాచపల్లి శేఖర్ కొలుగురి సాయి రాచపల్లి వంశీ రాచపల్లి రజిని కుమార్ రాచపల్లి అశ్విన్ గుర్రపు సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి

- బోర్నపల్లిలో గ్రామంలో అలుముకున్న విషాద ఛాయలు
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన వోడితల ప్రణవ్

**జమ్మికుంట, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**

హుజురాబాద్ మునిసిపల్ పరిధిలోని బోర్నపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బోర్నపల్లి గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ జాతరకు వెళ్లి తిరుగు ప్రయాణం అవుతున్న తరుణంలో ఆగి ఉన్న మొరం టిప్పర్ లారీ ద్విచక్ర వాహనంపై బోల్తా పడటంతో ముగ్గురు మృత్యువాత పడ్డారు. ఒకే కుటుంబానికి చెందిన అన్నా చెల్లెలు గంట విజయ్, గంట వర్ష తో పాటు సింధుజ లు మృతి చెందారు. బోర్నపల్లి ముదిరాజ్ బోనాల జాతరకు వెళ్లి వస్తుండగా ఈ ఘటన జరగడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ ఆ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. హుజురాబాద్ లో ఉన్న స్థానిక కాంగ్రెస్ నాయకులను మృతుల కుటుంబ సభ్యుల వద్దకు పంపించారు. ప్రమాదం జరిగిన సంఘటన పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకుంటామని ఆయన తెలిపారు.

## జగిత్యాల ఎమ్మెల్యే కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్



**జగిత్యాల, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**
జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తండ్రి సీనియర్ అడ్వకేట్ మాకునూరి హనుమంతరావు మృతిచెందగా శనివారం నాడు బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సంజయ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించారు. జగిత్యాల పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో గల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను కేటీఆర్ పరామర్శించారు. ఇటీవల జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తండ్రి సీనియర్ న్యాయవాది మాకునూరి మృతి చెందారు. ఈ సందర్భంగా హన్మంతరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి వెంట టెస్కాబ్ ఛైర్మన్ రవిందర్ రావ్,జగిత్యాల జడ్పి చైర్ పర్సన్ దావ వసంత, మాజీ లైబ్రరీ ఛైర్మెన్ పాల్గొన్నారు.

## ఈనెల 13న కరీంనగర్‌లో గ్రాండ్ అబ్రాడ్ ఎడ్యుకేషన్ ఫెయిర్

- కరీంనగర్ విద్యార్థులు ఈసదవకాశాన్ని వినియోగించుకోండి
- జియో 7పై సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ముకర్రం మహమ్మద్



**కరీంనగర్, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**
ఆకాశమే హద్దుగా విదేశాల్లో ఎంబిబిఎస్ విద్యను అభ్యసించి డాక్టర్ కావాలని కోరుకునే ఔత్సాహిక విద్యార్థులకు జియో7 పై సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈనెల 13న కరీంనగర్ పట్టణంలోని ప్రతిమ మల్టీప్లెక్స్ కన్వెన్షన్ 3లో "అబ్రాడ్ ఎడ్యుకేషన్ ఫెయిర్" సెమినార్ ను నిర్వహిస్తున్నట్లు జియో7 పై మేనేజింగ్ డైరెక్టర్ ముకర్రం మహమ్మద్ తెలిపారు. శనివారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ముఖరం మహమ్మద్ ఈ సెమినార్ కు సంబంధించిన పలు వివరాలను వెల్లడించారు. యూఎస్, యూకే, కెనడా, జార్జియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, యూరప్ దేశాలలోని ప్రముఖ పేరొందిన యూనివర్సిటీలకు సంబంధించిన ప్రతినిధులు ఈ సెమినార్ కు హాజరవుతున్నారని చెప్పారు. కరీంనగర్ చరిత్రలో విదేశీ యూనివర్సిటీలకు చెందిన ప్రతినిధులు నేరుగా ఇలాంటి సెమినార్ కు రావడం మొదటిసారని పేర్కొన్నారు. విద్యార్థులకు సెమినార్ కాగానే స్పాట్ అడ్మిషన్ సౌకర్యం ఉంటుందని, అంతర్జాతీయ స్కాలర్షిప్స్ నాలుగు లక్షల వరకు, తెలంగాణ ప్రభుత్వ విదేశీ విద్య స్కాలర్షిప్ 20 లక్షల వరకు రుణ సదుపాయాన్ని కల్పిస్తున్నామన్నారు. ఎంబిబిఎస్ చదవాలనుకునే విద్యార్థులు జార్జియాలోని ప్రముఖ ప్రభుత్వ యూనివర్సిటీ "ఎస్ఈయు" ప్రతినిధులు హాజరవుతున్నారని చెప్పారు. ఇందులో నీట్ ఉత్తీర్ణులు అయిన వారు, నీట్ ఉత్తీర్ణులు కాని వారికి ఎంబీబీఎస్ లో అడ్మిషన్ దొరుకుతుందన్నారు. ఎంబిబిఎస్ చదివే విద్యార్థులకు జార్జియా దేశంలోని ప్రముఖ యూనివర్సిటీలో ఒక ఏడాదికి రూ.4.50 లక్షలు మాత్రమే ఉందని, ఇంటర్ లో 82% పైగా ఉత్తీర్ణులైన వారికి ఒక సంవత్సరం పాటు ట్యూషన్ ఫీజు మినహాయింపు ఉంటుందని, ఈ యూనివర్సిటీలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు 15వందల యుఎస్ డాలర్ల మెడికల్ కిట్ లేదా ల్యాప్ టాప్ ఉచితంగా అందిస్తున్నామన్నారు. కెనడా ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ కు సంబంధించి, కెనడాలోని ప్రముఖ యూనివర్సిటీలకు చెందిన ప్రతినిధి బృందం వస్తుందన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఎంబిబిఎస్ విద్యను అభ్యసించాలనే తపన కలిగిన విద్యార్థులు ఈ సెమినార్ కు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ అబ్రాడ్ ఎడ్యుకేషన్ ఫెయిర్ కు హాజరయ్యే వారికి ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని పూర్తిగా ఉచితమని చెప్పారు. మరిన్ని వివరాలకు ముకరం మహమ్మద్ 8818810711 కు సంప్రదించాలని కోరారు.

## తుక్కుగూడ జన జాతర సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

**జమ్మికుంట, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**

హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వోడితల ప్రణవ్ అధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రం నుండి తుక్కుగూడ లో జరిగే జన జాతర సభకు 18 గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గుడేపు సారంగపాణి వంగ రామకృష్ణ, ఎంపీటీసీ ఎక్కేటి సంజీవరెడ్డి మాట్లాడుతూ ఈ రొజు తుక్కుగూడ లో జరిగే జనజాతర సభకు ముఖ్య అతిథి గా ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే రాహుల్ గాంధీ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను ప్రకటిస్తారని రాహుల్ గాంధీ గత ఏడాది నుంచి భారత్ జోడో ,న్యాయ యాత్ర ద్వారా ప్రజల కష్ట సుఖాలను తెలుసుకొని దేశ వ్యాప్తంగా రైతులకు,మహిళలకు, యువకులకు, కర్షకులకు, సామాజిక న్యాయం అమలు దిశగా రాజ్యాంగాన్ని దేశాన్ని పరిరక్షించే బాధ్యత తో దేశ వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టరు ఈ దేశానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో సేవలను అందించింది బిజెపి మాత్రం మతం పేరుతో దేవుడి పేరుతో రాజకీయం చేయడం ఓట్లు అడగడం సిగ్గు చేటు బిజెపి పార్టీకి చిత్త శుద్ధి ఉంటే ప్రతి ఇంటికి మోడీ గారు ఏ పథకాలు అందించరో చెప్పి ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు ఈ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రజలకు ఎం చేసింది చెప్పి ఓట్లు అడిగే దమ్ము ఉందని అదే బిజెపి పార్టీకి ఓట్లు అడిగే హక్కు లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్ళారు.

## ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టిన వారిపై కఠిన చర్యలు తప్పవు

- మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్



**జమ్మికుంట, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతినగర్‌లో గల సర్వేనెంబర్ 887లో గల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారన్న ఫిర్యాదుతో మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశాల మేరకు అధికారులు అక్రమంగా వేసిన షెడ్‌ను తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకోవడం, నిర్మాణం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ భూములను అక్రమంగా ఎవరు ఆక్రమించుకున్న ఉపేక్షించేది లేదని,వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూములలో ఆన్ లైన్ లో టీఎస్ బిపాస్ లో అనుమతి అప్లై చేసి వారం రోజుల వ్యవధిలోనే పర్మిషన్ పొందగలరన్నారు. ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపడితే వాటిని మున్సిపల్ ఆధ్వర్యంలో కూల్చి వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ వరుణ్, టీ పీ స్ ప్రదీప్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంజీవని మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో నేడు ఉచిత మెగా వైద్య శిబిరం


- సందర్భం ఏదైనా ప్రజల ఆరోగ్యమే సంజీవని లక్ష్యం
- నేడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం
- ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యజమాన్యం



**జమ్మికుంట, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**
జమ్మికుంట పట్టణంలోని సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో నేడు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు హాస్పిటల్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో అనుభవజ్ఞులైన డాక్టర్ల చే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరంలో డాక్టర్ ఉడుగుల సురేష్ ఎండి జనరల్ ఫిజీషియన్ ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా ఇస్తారని అలాగే డాక్టర్ కిషోర్ కామిశెట్టి చాతి వ్యాధి నిపుణులు కూడా ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు కూడా అందిస్తారని అంతేకాకుండా డాక్టర్ ముషం సురేష్ ఆర్థోపెడిక్ కూడా కీళ్లు ఎముకలకు సంబంధించిన సమస్యలకు పరిష్కారం చూపుతూ వైద్య సేవలు అందిస్తారని హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ పడాల కిరణ్ కుమార్ గౌడ్ తెలిపారు. అంతేకాకుండా మహిళలకు డాక్టర్ అనిత డాక్టర్ ప్రణీత గైనకాలజిస్ట్ సేవలతో పాటు గర్భిణీలకు ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతూ వారికి కూడా ఉచితంగా సేవలు అందిస్తూ పంతులు కూడా ఇస్తారని ఆయన తెలిపారు. జమ్మికుంట పట్టణంలో అత్యాధునిక వైద్య పరికరాలు కలిగి 24 గంటలు సేవలందిస్తున్న సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యజమాన్యం పేదలకు సేవలు అందించడంలో ఎప్పుడు ముందు ఉంటుందని సందర్భం ఏదైనా పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సంజీవని హాస్పిటల్ వైద్యులు సేవలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. కరీంనగర్ వరంగల్ హనుమకొండ పట్టణాలకు దీటుగా జమ్మికుంటలో సంజీవని హాస్పటల్ లో వైద్య సేవలు అందిస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

## కనగర్తిలో బిజెపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన యువ నాయకులు మట్ట పవన్ రెడ్డి

**జమ్మికుంట, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**

భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందకుంట మండల కేంద్రంలోని కనగర్తి గ్రామంలో సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మట్ట పవన్ రెడ్డి మాట్లాడుతూ దేశంకోసం ధర్మంకోసం నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి,దేశం ప్రథమం, పార్టీ ద్వితీయము తర్వాత వ్యక్తిగతం అని నమ్మి ఎలాంటి పదవులు, డబ్బుకి ఆశ పడకుండా పార్టీ సేవలో పునీతులవుతున్న నా తోటి కార్యకర్త మిత్రులకు ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నిర్వహించిన టిఫిన్ బైటక్ కార్యక్రమంలో చర్చిస్తూ రాబోయే ఎంపీ ఎలెక్షన్ లో బండి సంజయ్ కుమార్ గారి గెలుపు కోసం ప్రతి బూత్ లో కేంద్ర ప్రభుత్వం విజయాలను పథకాలను వివరిస్తూ వారి గెలుపు కోసం కృషి చేయాలనీ ఇప్పుడు దేశం లో మోడీ మరియు భాజపా హరిష్మా నడుస్తుంది ఈ ఎలెక్షన్ లో 400కన్నా ఎక్కవ స్థానాలను బీజేపీ కైవసం చేసుకొని చరిత్ర సృష్టిస్తుందని రాబోయే రోజులలో సంచలన నిర్ణయాలు తీసుకొని ప్రజలకు మంచిపాలన అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మట్ట పవన్ రెడ్డి,మట్ట బాల్ రెడ్డి,బండి రాజు,దురిశెట్టి ఓంకార్,మట్ట సుధాకర్ రెడ్డి,దేవునూరి కిరణ్,పోలు సంపత్, బుర్ర మల్లయ్య,బండి భాస్కర్,బచ్చలి అశోక్,బచ్చలి అనిల్,కొత్తగట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ జన జాతర సభకు తరలి వెళ్ళిన కాంగ్రెస్ శ్రేణులు

**కరీంనగర్, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**
తుక్కుగూడలో జరిగిన జన జాతర బహిరంగసభకు నగరం నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు. నగర కాంగ్రెస్ కార్యాలయం నుండి కార్లలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైతుల నోట్లో మట్టికొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్



**కరీంనగర్, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**
తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణం అడ్డుకున్నది అప్పటి కాంగ్రెస్ ఏపీ, మహారాష్ట్ర సీఎం లు కిరణ్ కుమార్ రెడ్డి, మహారాష్ట్ర సీఎం పృథ్విరాజ్ చౌహాన్ లే ఎకరం భూమి కూడా ఇవ్వడం వీలు కాదంటేనే మేడిగడ్డ వద్ద బ్యారేజ్ నిర్మాణం చేశాము. ఎలాగూ అధికారంలోకి రామనే ఉద్దేశ్యంతో పీసీసీ అధ్యక్షుడి హోదాలో సీఎం రేవంత్ రెడ్డి అడ్డగోలు అబద్దాలు చెప్పి...తీరా ఇప్పుడు అధికారంలోకి వచ్చాక రైతుల నోట్లో మట్టికొడుతున్నారని రైతుల ఉసురు పోసుకుంటే ప్రభుత్వానికి పుట్టగతులుండవని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ,ఇది కాలం తెచ్చిన కరువు కాదని...కాంగ్రెస్ ప్రభుత్వ రైతులపై కక్షగట్టి తెచ్చిన కరువని అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రైతుల బ్రతుకులు ఆగమైపోతున్నాయని అన్నారు. సాగు నీళ్లు లేక ఎండిన పంటలకు ప్రభుత్వం వెంటనే ఎకరాకు 25000ల పంట నష్ట పరిహారంతో పాటు యాసంగి వరి పంటకు క్వింటాలుకు 500ల భోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మద్దతు ధర కంటే ఏ ఒక్క రైతు పంట అమ్ముకోరని... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పడానికే కమిటీల పేరుతో కాలయాపన చేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే డిసెంబర్ 9 నాడు 2లక్షల రుణమాఫీ చేస్తాం..రైతులు బ్యాంకులకు వెళ్లి రుణాలు తెచ్చుకోవాలని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు రైతు రుణమాఫీపై ఎందుకు స్పందించడం లేదన్నారు. మాయమాటలు మోసపూరిత హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు హామీలను అమలు చేయడం లేదన్నారు. రైతులకు ఎండిన పంటలకు 25000ల నష్ట పరిహారం, క్వింటాలు కు 500ల భోనస్, 2లక్షలరైతు రుణమాఫీ చేసేంత వరకు పోరాటం చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఇక నుంచి పోరుబాట తప్పదని రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాక విడిచి పెట్టేది లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావు, మాజీ పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ చైర్మన్ రవిందర్ సింగ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ పొన్నం అనీల్, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పరగడుపున బొప్పాయి తింటే

**బొప్పాయిలో విటమిన్ సీ ఉంటుంది. దీంతో ఆరోగ్య ప్రయోజనాలు కూడా మెండు. అయితే, పరగడుపున తింటే వీటి ఆరోగ్య ప్రయోజనాలు ఎక్కువగా పొందుతారు.**



**డైజెస్టీవ్ ఎంజైమ్..** బొప్పాయిలో పపైన్, కైమోపపైన్ వంటి ఎంజైమ్స్ ఉంటాయి. పరగడుపున బొప్పాయి తింటే ఎంజైమ్స్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. దీంతో కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి సమస్యలను తొలగిస్తుంది.

**ఇమ్యూనిటీ..** బొప్పాయిలో విటమిన్ సీ ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని కూడా పెంచుతుంది. పరగడుపున తీసుకుంటే ఎంతో మంచివి. విటమిన్ సీ పుష్కలంగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిపెరుగుతుంది.

**బరువు నిర్వహణ..** బొప్పాయిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది బరువు నిర్వహణకు తోడ్పడుతుంది. పరగడుపున బొప్పాయి తింటే కేలరీలు తక్కువగా ఉండటం వల్ల బరువు పెరగకుండా ఉంటారు.

**స్కిన్ హెల్త్..** బొప్పాయిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సీ, బీటా కెరోటిన్ ఉంటాయి. ఇది ఫ్రీ రాడికల్ డ్యామేజ్ నుంచి మన చర్మాన్ని కాపాడుతుంది. దీంతో ముఖం మెరిసిపోతుంది. పరగడుపున బొప్పాయిని తీసుకోవడం వల్ల మీ ముఖ రంగు కూడా మెరుగవుతుంది.

**డిటాక్సిఫికేషన్..** బొప్పాయిలో డైటరీ ఫైబర్, ఎంజైమ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది నేచురల్ డిటాక్సిఫైయర్ గా పనిచేస్తుంది. పరగడుపున బొప్పాయిని తినడం వల్ల శరీరంలో విషపదార్థాలు బయటకు వెళ్లిపోతాయి. పేగు ఆరోగ్యం మెరుగవుతుంది.

**మలబద్ధకం..** మలబద్ధకం సమస్యతో దీర్ఘకాలికంగా బాధపడేవారికి కూడా బొప్పాయి మంచిది. ఇందులోని ఫైబర్ కంటెంట్, డైజెస్టివ్ ఎంజైమ్ నేచురల్ గా మలబద్ధకం సమస్యకు రెమిడీగా పనిచేస్తుంది.

**గుండె ఆరోగ్యం..** బొప్పాయిలో పొటాషియం కావాల్సిన మినరల్స్ ఉంటాయి. ఇది బీపీ, కార్డియోవాస్క్యులర్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఉదయం బొప్పాయిని తసీఉకోవడం వల్ల బీపీ లెవల్స్ అదుపులో ఉంచి గుండె సమస్యలు రాకుండా నివారిస్తుంది.

**న్యూట్రియేంట్..** బొప్పాయిలో న్యూట్రియేంట్స్ పుష్కలంగా ఉంటాయి. అంతేకాదు ఇందులో విటమిన్ సీ, పొటాషియంతోపాటు విటమిన్ ఏ, ఇ, కే, బీ మినరల్స్ ఉంటాయి.

**కంటి చూపు..** బొప్పాయిలోని బీటా కెరోటిన్ ఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఏ గా మారుతుంది. కంటి సంబంధిత సమస్యలను నివారిస్తుంది.

# కొబ్బరి చిప్పలతో... కొత్త బ్యాటరీలు!




నగరాల్లోనే కాదు- పట్టణాల్లోనూ ఇన్వర్టర్ల వినియోగం పెరుగుతోంది. వాటితోపాటూ ఇంటింటా సౌరవిద్యుత్తు ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. ఇక, స్కూటర్ నుంచి బస్సుల దాకా అన్నీ ఇప్పటికే 'ఈవీ'లుగా మారుతున్నాయి. వీటన్నింటికీ బ్యాటరీ అవసరం తప్పనిసరి కదా! లెడ్-యాసిడ్, లిథియం-అయాన్ ఇలా బ్యాటరీ రకం ఏదైనా సరే- వాటి సామర్థ్యాన్ని 125 శాతం పెంచేస్తోంది 'కాంక్రి' అనే స్టార్టప్. అదీ... ఖాళీ కొబ్బరి చిప్పలతో! వాటికీ బ్యాటరీలకీ లింకేమిటని ఆశ్చర్యపోతున్నారు కదా... అయితే కాంక్రి గురించి మీరు తెలుసు కోవాల్సిందే!


**సింగపూర్‌లో వచ్చిన ఐడియా!...** అక్షయ్, మహీ- ఇద్దరిదీ రాజస్థాన్‌లోని జైపూర్. ఒకే స్కూల్లో చదివారు. బీటెక్‌లో కాలేజీలు మారినా మనసులు కలిశాయి. ముందు అక్షయ్ సింగపూర్ వెళ్ళి అక్కడి జాతీయ యూనివర్సిటీలో పీహెచ్‌డీలో చేరాడు. రెండేళ్ళ తర్వాత మహీ కూడా అక్కడి నన్యాంగ్ వర్సిటీలో మాస్టర్స్ చేయడానికి వచ్చింది. అక్కడ చదువుతున్నప్పుడే ఇద్దరూ పర్యావరణహిత ఇంధనాలపైన ఆసక్తి పెంచుకున్నారు. కాగితాలు, జుట్టు, రబ్బరు, ప్లాస్టిక్... ఇలా 15 రకాల వ్యర్థాలతో ఎరువుల్ని తయారుచేయడానికి ప్రయత్నించారు. వాటన్నింటినీ కాదనుకుని చివరికి- కొబ్బరి చిప్పలపైన దృష్టిపెట్టారు. వాటిని కాల్చి- ఆ కాల్చిన పొడి నుంచి 'నానో కార్బన్స్' అనే అతిసూక్ష్మ, నల్లటి పొడిని వేరు చేసే ఓ విధానాన్ని కనిపెట్టాడు అక్షయ్ జైన్. దానిపైన పేటెంట్ కూడా తీసుకున్నాడు. కొబ్బరి చిప్పలోని గట్టిదనానికి తగ్గట్టే ఈ 'నానో కార్బన్స్'కీ మన్నిక ఎక్కువని నిరూపించాడు. వీటిని బ్యాటరీల్లో వాడొచ్చన్న విశ్వాసంతో- అజయ్, మహీ జంట మళ్ళీ భారత్‌కి వచ్చారు!

**ఇలా చేస్తారు...** భారత్‌కి వచ్చాక పలు బ్యాటరీ కంపెనీల మెట్లు ఎక్కారు అజయ్, మహీలు. తమ నానో కార్బన్స్‌ని 'లెడ్ ఆసిడ్' బ్యాటరీల్లో గ్రాఫైట్‌కి బదులుగానూ, ఆధునిక లిథియం-అయాన్ బ్యాటరీల్లో లెడ్, లిథియంలకి ప్రత్యామ్నాయంగానూ ఉపయోగించవచ్చని చెప్పారు. అంతేకాదు, తమ ఆవిష్కరణలోని ప్రత్యేకత వల్ల బ్యాటరీ సామర్థ్యం 125 శాతం మేరకు పెరుగుతుందనీ నిరూపించారు. ఎంత మంచి ఆవిష్కరణ అయితేనేం- మొదట్లో వీళ్ళనెవరూ నమ్మలేదు. కనీసం ప్రయోగాలకి ల్యాబుని అందించడానికీ వెనకాడారు. దాంతో- తమకున్న అతితక్కువ వనరులతోనే రోజుకి 'ఒక్క గ్రాము' నానో కార్బన్‌ని తయారుచేసి సంతృప్తి పడేవాళ్ళు అక్షయ్-మహీలు. అలా ఒకటీరెండూ కాదు ఏడేళ్ళపాటు నిరీక్షించాల్సి వచ్చింది ఇద్దరూ!

**ఆ తర్వాతే...** 2020 తర్వాత ప్రభుత్వాలు విద్యుత్తు వాహనాలకి భారీ ఎత్తున రాయితీలు ఇవ్వడం మొదలుపెట్టాయి. దాంతో బ్యాటరీల అవసరం పెరిగింది. అప్పుడే కంపెనీలు వీళ్ళ ఆవిష్కరణని సీరియస్‌గా తీసుకోవడం ప్రారంభించాయి. తమ ల్యాబుల్ని వాడుకోవడానికి అనుమతీ ఇచ్చాయి. అలా వాళ్ళు పెద్ద ఎత్తున నానో కార్బన్స్‌ను తయారుచేశాకే 'బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్' వీళ్ళ పద్ధతి సురక్షితమేనంటూ సర్టిఫికెట్ ఇచ్చింది. దాంతో 'కాంక్రీ' పేరుతో 2020లో స్టార్టప్‌ని ఏర్పాటుచేశారు. పదేళ్ళ వాళ్ళ కష్టానికి ఫలశ్రుతిగా అన్నట్టు ఇటీవల కేంద్ర ఇంధన వనరుల శాఖ ప్రతిష్ఠాత్మక 'నేషనల్ ఎనర్జీ ఎఫిషియంట్ ఇన్నొవేషన్' అవార్డుని అందించింది. ప్రస్తుతం లారెస్, ల్యూమినస్ సహా దేశంలోని పలు బ్యాటరీ కంపెనీలు వీళ్ళ నానో కార్బన్స్‌తో సరికొత్త బ్యాటరీలు తయారుచేస్తున్నాయి. ఒకప్పుడు రోజూ 'ఒక్క గ్రాము' మాత్రమే నానో కార్బన్స్ తయారుచేస్తూ సంతృప్తి పడ్డ అక్షయ్, మహీలు- ఇప్పుడు ఆయా కంపెనీల కోసం రోజూ 2000 కిలోల మేరకు తయారుచేసి అందించే పారిశ్రామికవేత్తలయ్యారు! అంతేకాదు, వందలాది రైతుల నుంచి కొబ్బరి చిప్పల్ని సేకరిస్తూ వాళ్ళకి ప్రత్యామ్నాయ ఆదాయ వనరుగానూ మారారు!

**భవిష్యత్తులో ఒక్క ఎలక్ట్రిక్ వెహికల్స్(ఈవీ) మాత్రమే కాదు- ఇంటింటికీ సౌరవిద్యుత్తు వాడకం కూడా పెరిగే అవకాశం ఉంది. ఆ కరెంటుని నిల్వ చేయడానికి బ్యాటరీల అవసరమూ పెరుగుతుంది. అలా 2030 కల్లా మనదేశంలో 680 గిగా వాట్ల మేరకు 'గ్రిడ్' బ్యాటరీ స్టోరేజీ పెరుగుతుందట. ఇప్పటికే ఏటా 80 గిగా వాట్ల వంతున కొత్త బ్యాటరీలు వస్తున్నాయట! పెట్రోలు, నేలబొగ్గుకి ప్రత్యామ్నాయ ఇంధనంగా వీటిని తెస్తున్నారన్న విషయం మనకు తెలుసు. కానీ- ఈ బ్యాటరీల తయారీలోనూ ఎంతోకొంత పర్యావరణ విధ్వంసం ఉంటోంది. మన ఇళ్ళలోని ఇన్వర్టర్‌లలో ఉపయోగించే 'లెడ్ యాసిడ్' బ్యాటరీల్లో గ్రాఫైట్ అనే పదార్థాన్ని వాడతారు. ఇక 'ఈవీ'ల్లో వాడే ఆధునిక బ్యాటరీల్లో గ్రాఫైట్‌తోపాటూ లెడ్, లిథియం అనే లోహాల్ని ఉపయోగిస్తారు. సమస్యేమిటంటే... ఈ గ్రాఫైట్, లెడ్, లిథియం- వీటన్నింటినీ నేలని తవ్వి తీయాల్సిందే! ఆ మేరకు పర్యావరణానికి ముప్పు ఏర్పడ్డట్టే. అందుకే వాటికీ ఓ ప్రత్యామ్నాయం చూపించాలనుకున్నారు అక్షయ్ జైన్, మహీ సింగ్ అనే యువజంట. అందుకు ఖాళీ కొబ్బరి చిప్పల్ని ఎంచుకున్నారు!**




# అవని

## మీ వయస్సు ప్రకారం మీకు ఎంత నిద్ర అవసరమో తెలుసా?

ఈ కాలంలో నిద్రలేమి సమస్యతో విపరీతంగా బాధపడుతున్నారు. దీనికి స్ట్రెస్ కారణం కావచ్చు. ఏ ఇతర అనారోగ్య సమస్యలు కావచ్చు. అయితే, నిద్రలేమితో చాలామంది ఇతర అనారోగ్య సమస్యల కలుగుతాయి. అయితే, మీ వయస్సు రీత్యా ప్రతిరోజూ ఎంత నిద్ర అవసరమో తెలుసుకుందాం.



నవజాత శిశువు.. అప్పుడే పుట్టిన శిశువు నుంచి మూడు నెలల పిల్లల వరకు నిద్ర అందరి కంటే ఎక్కువ అవసరం ఉంటుంది. నవజాత శిశువుకు రోజుకు దాదాపు 14- 17 గంటల నిద్ర అవసరం.

చిన్నపిల్లలు.. నాలుగు నెలల నుంచి 11 నెలల వరకు చిన్నపిల్లలకు రోజుకు 12-15 గంటల నిద్ర అవసరం ఉంటుంది. ఏడాది నుంచి రెండేళ్లు ఉన్న పిల్లలకు ప్రతిరోజూ 11 నుంచి 14 గంటల నిద్ర అవసరం ఉంటుంది. ఇది మంచి మెదడు పనితీరుకు ఎంతో అవసరం.

ప్రీ స్కూలర్స్.. మూడేళ్ల నుంచి ఐదేళ్ల వరకు ఉన్న పిల్లలు ప్రతిరోజూ నిద్ర 10 గంటల నుంచి 13 గంటలు అవసరం ఉంటుంది. వీళ్లు ప్రీ స్కూల్ కు చెందినవారు. స్కూళ్లకు వెళ్లే ఆరు నుంచి 12 ఏళ్ల వయస్సు ఉండే పిల్లలకు సరైన నిద్ర అవసరం. ఇది వారి ఎదుగుదలకు ఎంతో అవసరం. ప్రతిరోజూ 9-12 గంటల నిద్ర అవసరం ఉంటుంది.

టీనేజీ..13 ఏళ్ల నుంచి 18 ఏళ్ల వయస్సు ఉన్న టీనేజీ పిల్లలు స్పోర్ట్స్, చదువులతో ఎక్కువగా అలసిపోతారు. ఈ సమయంలో వారి అవయవాలు కూడా పెరుగుతుంటాయి. టీనేజీ ఉన్నవారికి ప్రతి రోజూ 8 నుంచి 10 గంటల నిద్ర అవసరం ఉంటుంది.

పెద్దలు..ఇక 18 నుంచి 60 ఏళ్ల వయస్సు ఉన్నవారు ఉద్యోగాలు, ఫ్యామిలీ వర్క్‌తో బిజీగా ఉంటారు. వీళ్లు ఎక్కువ స్ట్రెస్‌కు కూడా గురవుతారు. ఈ వయస్సు వారికి ఎక్కువ రెస్ట్ కూడా అవసరం. ఈ వయస్సుకు చెందినవారు ప్రతిరోజూ 7-9 గంటల నిద్ర అవసరం. 61 ఏళ్లు ఆపైన ఉన్నవారికి ప్రతిరోజూ 7 నుంచి 8 గంటల నిద్ర అవసరం అవుతుంది. ఈ వయస్సువారిలో నిద్రలేమి కూడా వేధిస్తుంది. దీనికి ప్రధాన కారణం వారి ఆరోగ్య సమస్యలు

# మార్కెట్

## బంగారం వెండి ధరలు ధగధగ..

### హైదరాబాద్‌లో పసిడి రూ.71,290




ఆర్థిక సంవత్సరం (2024-25) ప్రారంభంలో బంగారం, వెండి ధరలు ధగధగమెరుస్తున్నాయి. శనివారం (2024 ఏప్రిల్ 6) దేశీయ బులియన్ మార్కెట్లో ఆభరణాల తయారీకి వినియోగించే 22 క్యారట్ల బంగారం ధర రూ.1200 పెరిగి రూ.65,350లకు చేరుకున్నది. మరోవైపు 24 క్యారట్ల మేలిమి బంగారం తులం ధర రూ.1310 పెరిగి రూ.71,290 వద్ద గరిష్ట స్థాయికి చేరుకున్నది. ఏప్రిల్ నెల తొలి ఆరు రోజుల్లోనే 22 క్యారట్ల బంగారం తులం ధర రూ.3300, 24 క్యారట్ల బంగారం పది గ్రాములు ధర రూ.3600 పెరిగాయి. ఇంతకుముందు మార్చి 29న 22 క్యారట్ల బంగారం తులం ధర రూ.1300, 24 క్యారట్ల బంగారం పది గ్రాములు ధర రూ.1,420 పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లోనూ బంగారం, వెండి ధరలు మెరుస్తున్నాయి. స్పాట్ గోల్డ్ ఔన్స్ బంగారం ధర 2300.49 డాలర్లకు పరిమితమైంది. అంతకుముందు ఇంట్రా డే ట్రేడింగ్‌లో 2304.09 డాలర్ల గరిష్ట స్థాయిని తాకింది. మరోవైపు కిలో వెండి ధర కూడా రూ.1800 పెరిగి రూ.83,500లకు చేరుకుంది. తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నైలో 22 క్యారట్ల బంగారం తులం ధర రూ.66,150 పలికితే, 24 క్యారట్ల బంగారం తులం ధర రూ.72,160 పలికింది. ముంబైలో ఆభరణాల తయారీకి వినియోగించే 22 క్యారట్ల బంగారం తులం ధర రూ.65,350 చేరితే, 24 క్యారట్ల బంగారం (10 గ్రాములు) ధర రూ.71,290 వద్ద ముగిసింది. దేశ రాజధాని ఢిల్లీలో పది గ్రాముల బంగారం (22 క్యారట్స్) ధర రూ.65,500, 24 క్యారట్ల బంగారం తులం ధర రూ.71,440 వద్ద ముగిసింది. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్ కతా, తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో 22 క్యారట్స్ బంగారం తులం ధర రూ.65,350, 24 క్యారట్స్ బంగారం రూ.71,290 కోట్లకు చేరుకున్నది.

# వైభవంగా 9ఎం ఫెర్టిలిటీ బై అంకుర హాస్పిటల్ మొదటి వార్షికోత్సవం





**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** మహిళలు మరియు పిల్లల కోసం అంకుర హాస్పిటల్ యొక్క మార్గదర్శక విభాగం, 9ఎం ఫెర్టిలిటీ, సహాయ పునరుత్పత్తి రంగంలో అద్భుత విజయాలతో తమ మొదటి వార్షికోత్సవాన్ని వైభవంగా జరుపుకుంది. అధిక-నాణ్యత కలిగిన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో నిబద్ధతకు ప్రసిద్ధి చెందిన అంకుర హాస్పిటల్, వంధ్యత్వ సంరక్షణలో శ్రేష్ఠతకు ప్రతీకగా నిలిచేలా 9ఎం ఫెర్టిలిటీని పరిచయం చేసింది. గత సంవత్సర కాలంలో, 9ఎం ఫెర్టిలిటీ పరిశ్రమలో అగ్రగామిగా నిలిచింది, అసాధారణమైన రీతిలో మొత్తం 79.5%. విజయాలను నమోదు చేసింది. ఇటీవలి కాలంలో , 9ఎం ఫెర్టిలిటీ విశేషమైన విజయ శాతంను సాధించింది, గత మూడు నెలల్లో అత్యధికంగా 82% విజయవంతమైన రేటు నమోదు చేయటం తో పాటుగా గత ఆరు నెలల్లో స్థిరమైన రీతిలో 83% విజయాల రేటు నమోదు చేసింది. ఈ గణాంకాలు సంతానోత్పత్తి చికిత్సల పరంగా ప్రపంచ సగటును అధిగమించాయి, పునరుత్పత్తి వైద్యంలో శ్రేష్ఠతకు కొత్త ప్రమాణాన్ని ఏర్పరిచాయి. 9ఎం ఫెర్టిలిటీ యొక్క విజయానికి దాని నిబద్ధత, నాలుగు స్తంభాలకు ఆపాదించబడింది: నైతిక మరియు పారదర్శక సేవ, వ్యక్తిగతీకరించిన విధానం, సాక్ష్యం-ఆధారిత చికిత్సలు మరియు అధునాతన సాంకేతికత. అత్యాధునిక సంతానోత్పత్తి చికిత్సఅవకాశాలు అయినటువంటి ప్రీ-జెనెటిక్ పరీక్షలు మరియు ఎండోమెట్రియల్ రెసెప్టివ్ అర్రే (ఎరా ) వంటివి ఉపయోగించడం ద్వారా, 9ఎం ఫెర్టిలిటీ వంధ్యత్వ చికిత్సలు చేయించుకుంటున్న జంటలకు అసాధారణ విజయానికి మరియు ఆరోగ్యకరమైన ఫలితాలకు అధిక అవకాశాలను నిర్ధారిస్తుంది. మరియు వంటి ప్రీ-జెనెటిక్ పరీక్షలు , గర్భాశయానికి మార్పిడి చేయడానికి ముందు జన్యుపరమైన అసాధారణత కోసం పిండాలను పరీక్షిస్తాయి. కుటుంబంలో జన్యుపరమైన సమస్యలు , వయస్సు మరియు ఇతర కారణాల వల్ల డౌన్స్ సిండ్రోమ్ వంటి క్రోమోజోమ్ అసాధారణతలతో పిల్లలు పుట్టడాన్ని కొన్ని జంటలు నివారించవచ్చు. పరీక్షలు వంధ్యత్వ చికిత్సలకు అధిక విజయావకాశాలకు భరోసా ఇవ్వడమే కాకుండా ఆరోగ్యకరమైన పిండాలను కూడా నిర్ధారిస్తాయి. ఎండోమెట్రియల్ రెసెప్టివ్ అర్రే అనేది సంతానోత్పత్తి చికిత్సల యొక్క అధిక విజయవంతమైన రేటును సాధించడానికి మరొక ఉత్తమ పరీక్ష. ఎరా లో, కాబోయే తల్లి గర్భాశయంలోని పొరను ముందుగా సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలించి, పిండాన్ని స్వీకరించడానికి బాగా సిద్ధమైందని నిర్ధారించడం చేస్తారు , తద్వారా విజయవంతమైన ఇంప్లాంటేషన్ అవకాశాలు పెరుగుతాయి. ఇన్-విట్రో ఫెర్టిలైజేషన్ , ఇన్-విట్రో మెచ్యూరేషన్ , మరియు గర్భధారణను ఆలస్యం చేయాలనుకునే జంటలు/వ్యక్తుల కోసం ఫెర్టిలిటీ ప్రిజర్వేషన్ అవకాశాల వంటి అధునాతన వంధ్యత్వ చికిత్సల యొక్క సుదీర్ఘ జాబితా 9ఎం అందిస్తుంది. అద్భుతం ఏమిటంటే, అజోస్పెర్మియా ఉన్న పురుషులు మరియు కొన్ని అంతర్లీన సమస్యల కారణంగా స్పెర్మ్‌లను ప్రభావవంతంగా స్కలనం చేయలేకపోయే వారికి , 9ఎం ఫెర్టిలిటీలో వారి స్వంత బీజకణాలతో గర్భం దాల్చగలిగారు. సాధారణ సందర్భాల్లో, దాత స్పెర్మ్‌లు అటువంటి సందర్భాలలో ఉపయోగించబడతాయి, అయితే టెస యం టెస వంటి అధునాతన పరీక్షల లభ్యత ద్వారా 9ఎం ఫెర్టిలిటీ స్పెర్మ్‌లను కాబోయే తండ్రుల నుండి తిరిగి పొందవచ్చు, ఇది జంటల ఆనందాన్ని మరింత పెంచుతుంది. టెస యం టెస 9%వీ% ఫెర్టిలిటీ డైరెక్టర్ మరియు హెడ్ డాక్టర్ శ్రీవాణి కొత్త , ప్రతి జంటకు వారి వంధ్యత్వ ప్రయాణంలో వ్యక్తిగతీకరించిన సంరక్షణ మరియు మార్గదర్శకత్వం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. "వంధ్యత్వానికి సంబంధించిన ప్రతి కేసు ప్రత్యేకమైనది అని వెల్లడించిన డాక్టర్ శ్రీవాణి కొత్త , 9ఎం ఫెర్టిలిటీలోని మా నిపుణుల బృందం తమ అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న ఉత్తమ ఎంపికలతో వంధ్యత్వాన్ని అర్థం చేసుకోవడానికి మరియు పరిష్కరించడంలో జంటలకు సహాయం చేయడానికి అంకితం చేయబడింది" అని అన్నారు.భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా వంధ్యత్వ రేట్లు పెరుగుతూనే ఉన్నందున, ప్రత్యేకమైన వంధ్యత్వ సంరక్షణ కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి 9%వీ% ఫెర్టిలిటీ విస్తరణకు సిద్ధంగా ఉంది. అంకుర హాస్పిటల్‌లోని సీనియర్ పీడియాట్రిషియన్ మరియు క్లస్టర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ భువనేశ్వర్, నాసిక్, విజయవాడ, ఖమ్మం, తిరుపతిలలో కొత్త 9ఎం ఫెర్టిలిటీ సెంటర్‌లు మరియు హైదరాబాద్ , పూణేలలో అదనపు శాఖల కోసం ప్రణాళికలను ప్రకటించారు మరియు

తద్వారా ప్రస్తుతం కేవలం 2 కేంద్రాలు- హైదరాబాద్ మరియు పూణేలో ఒక్కొక్కటి నుంచి 11 కేంద్రాల వరకు వీటి సంఖ్య పెరుగుతుంది. "మహిళలు మరియు పిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం అంకుర హాస్పిటల్‌ని వేలాది కుటుంబాలు విశ్వసిస్తున్నాయి," అని డాక్టర్ ప్రసాద్ చెప్పారు, మరియు 9%వీ% ఫెర్టిలిటీ ద్వారా వంధ్యత్వానికి మా విశ్వసనీయ మరియు ఊహాజనిత పరిష్కారాలను మరిన్ని కమ్యూనిటీలకు మరింతగా విస్తరించేందుకు మేము సంతోషిస్తున్నాము" అని వెల్లడించారు. కుటుంబాలను నిర్మించడం, కలలను పెంపొందించడం మరియు అన్నింటికంటే గొప్ప బహుమతి-జీవిత బహుమతి ని వెతుకుతున్న వారి నిరీక్షణను తీర్చటంలో అచంచలమైన నిబద్ధతతో , సహాయక పునరుత్పత్తి యొక్క ప్రకృతి దృశ్యాన్ని పునర్నిర్వచించడాన్ని 9ఎం ఫెర్టిలిటీ కొనసాగిస్తుంది.


## రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన ఎవుసం బాగుపడదు

- రైతు రుణమాఫీ 2 లక్షలు వెంటనే చేయాలి
- సాగునీరు, కరెంటు లేక కన్నీరు పెడుతున్న రైతులు
- ప్రతిపక్షాలపై బురద జల్లడం కాదు ప్రభుత్వం ఏం చేస్తుందో రైతులకు చెప్పాలి



**పెద్దపల్లి, ఏప్రిల్ 06 (నినాదం న్యూస్):**
రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన ఎవుసం బాగుపడదని పెద్దలు చెప్పిన నీతి అక్షర సత్యం అని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ శనివారం రాష్ట్ర వ్యాప్త ధర్నాలకు పిలుపు ఇవ్వడంతో పెద్దపల్లి పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తో పాటు టిఆర్ఎస్ శ్రేణులు నిరసన దీక్షకు దిగారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా వరి ధాన్యం పంట క్వింటాలుకు మద్దత్తు ధర కంటే రూ.500ను బోనస్ గా యాసంగి పంట నుండే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో పంట వేసుకునే పరిస్థితి లేక ధర్నాలు, నిరసనలు చేసేటట్లు రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తుందని రాత్రి పూట మోటార్లు పెట్టేటట్టు చేసి రైతులకు నిద్ర కరవు చేస్తున్నాడని అన్నారు. సాగునీరు సరిగా అందించకపోవడంతో కోతకు వచ్చిన పంటలు ఎండిపోయాయని పంట నష్టం అయిన రైతులకు ఎకరానికి 25 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎలక్షన్ ముందు కాంగ్రెస్ పార్టీ చెప్పిన విధంగా రైతు రుణమాఫీ రూ.2లక్షలను తక్షణమే మాఫీ చేయాలని అన్నారు.రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక రైతు మొఖంలో ఆనందం ఆవిరైపోయిందని, సాగునీళ్లు, నాణ్యమైన కరెంట్, పంట పెట్టుబడి లేక రైతులు కన్నీళు పెడుతున్నారని వాపోయారు.ఎన్నికలకు ముందు సరిగ్గా కేసీఆర్ చెప్పింది చెప్పినట్లే ఇప్పుడు జరుగుతోందని కాంగ్రెస్ వస్తే ఆత్మహత్యలు, ఇన్వర్టర్లు, జనరేటర్లు, కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్ ఫార్మర్లు, ఎరువుల బాధలు, మద్దతు ధర లేక నష్టాలు, అప్పులు, మిత్తిలు తప్పవని కేసీఆర్ చెప్పింది ఇప్పుడు దృశ్యరూపంగా కనిపిస్తోందని తెలిపారు. పదేళ్లు సమర్థవంతంగా పాలించి కరువు ఛాయలను దగ్గరకు రానియ్యని దార్శనికుడు కెసీఆర్ అని పరిపాలన చేతగాక 4 నెలల్లోనే రాష్ట్రమంతటా కరువు విలయతాండవం చేయిస్తున్నది వ్యవసాయంపై అవగాహన లేని రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ప్రస్తుత సీఎం వర్షాలు కురవలేదని తప్పించుకునే కుటిల ప్రయత్నం చేస్తున్నారని సాధారణ వర్షపాతం కన్నా అధికంగా వర్షాలు కురిశాయని వాతావారణ శాఖ లెక్క తేల్చి ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాల బట్టలిప్పిన సీఎం రేవంత్ రెడ్డికి బుద్ధి రావడం లేదని అన్నారు. ప్రతిపక్షాలపై బురద జల్లడం మానేసి సంక్షోభంలోకి వెళుతున్న రైతాంగాన్ని వారికి కావలసిన సాగు నీరు కరెంట్ ఏవిధంగా ఇస్తారో ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు ఓదెల జడ్పీటీసీ గంట రాములు యాదవ్, పెద్దపల్లి ఎంపీపీ బండారు స్రవంతి శ్రీనివాస్, ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు, రఘువీర్ సింగ్, శ్రీనివాస్ గౌడ్, ఉప్పు రాజకుమార్, దాసరి ఉష, వెంకట్ రెడ్డి, బైరెడ్డి రాంరెడ్డి, మార్కు లక్ష్మణ్ రైతులు కార్యకర్తలు పెద్ద ఎత్తున దీక్షలో పాల్గొన్నారు.

## గడ్డం వంశీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం



**మంథని ఏప్రిల్ 6( నినాదం న్యూస్):**
రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీ కృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికర్ కిషన్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం అయన మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంటుకు ప్రతినిత్యం వహించి కేంద్ర మంత్రిగా భాద్యతలు నిర్వహించి కార్మిక సంక్షేమానికి ఎన్నో సంస్కరణలు తీసుకవచారన్నారు. కార్మికుల మన్ననలు పొందిన వెంకటస్వామి మనుమడు విద్యావంతుడు యువకుడు సౌమ్యుడు ఈ ప్రాంత ప్రజల పట్ల అవగాహనా కల్గిన వంశీ కృష్ణ రాజకీయ రంగంలోకి రావడం కాంగ్రెస్ పార్టీకి ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని రాజకీయాలకు రాకముందు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వంశీ కృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపేంచేందుకు మంథని నియోజకవర్గ ప్రజలు, పెద్దపల్లి పార్లిమెంట్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, శ్రీధర్ బాబు నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు సమరోత్సహంతో విజయము సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## వేసవిలో విద్యార్థులకు తాగునీటి కష్టాలు



**మంథని ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):**
వేసవిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. వివరాల్లోకి వెళితే..... ముత్తారం మండలం సర్వారం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మిషన్ భగీరథ నీరు పాఠశాల సమయంలో రాక తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని విద్యార్థులు తెలిపారు. పాఠశాలలో తొలగించిన చేతి పంపుకు మరమ్మత్తులు చేసి విద్యార్థుల కష్టాలు తీర్చాలని అధికారులను కోరారు.

## గట్టెపల్లి మానేరు ఇసుక త్రవ్వకాలు ఆపాలంటూ... వంటా వార్పు

- మానేరు ఇసుక తరలింపు నిలిపివేయాలని దీక్ష
- అవసరమైతే దేనికైనా సిద్ధం : మానేరు పరిరక్షణ కమిటీ



**సుల్తానాబాద్, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామంలోని మానేరు వాగు నుండి ఇసుక తరలింపు నిలిపి వేయాలంటూ గ్రామస్తులు వివి ధ రూపాలలో ని రసనలు వెల్లు వెత్తాయి. ఇటీవల మైనింగ్ అధి కారి శ్రీనివాస్, తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, సిఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్ ప్రజల సమక్షంలో ఆదేశించిన ఇసుకను తరలిస్తూ త మ గ్రామాన్ని ఎడారిగామార్చడమేలక్ష్యంగా పె ట్టుకున్న కాంట్రాక్టర్లు ఎన్నిసార్లు అడ్డుకున్న ఇ సుక తరలిస్తున్నారని ఓపికలు నశించి వాగు లో నే తమ మఖము వేసి నిరసన తెలుపుతున్నా మని గ్రామ ప్రజలు ఆరోపించారు. ఈ మేరకు శనివారం గట్టేపల్లి మానేరు వాగులో వంట వార్పు చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భం గా ఎట్టి పరిస్థితుల్లో ఇసుకను తరలించనివ్వ మని అవసరమైతే ఎంత దూరమైనా వెళ్లేందు కు సిద్ధంగా ఉన్నామని ఇసుక క్వారీ యజమా నులు తమ గ్రామ ప్రజల ఆవేదనను అర్థం చేసు కొని ఊరును ఎడారిగా మార్చకుండా సాగు త్రా గు నీరుకు ఇబ్బందులు ఎదురు కాకుండా తక్షణ మే వదిలేసి వెళ్లిపోవాలని ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నల్ల వెల్లి రాజమౌళి, దన్ నాయక్ దామోదర్ రావు, శీలం శంకర్ ,కొ ల్లూరి సంతోష్, దాసరి సంతోష్ ,కోడి కనకయ్య, బంద శంకర్ ,మాను పాటి సంతోష్ వీరస్వామి, రమేష్ ,మల్లయ్య రాజారామ్,ప్రదీప్ ,తిరుపతి, గుర్రం శ్రీనివాస్ గౌడ్,మహేందర్ పలు వురు పాల్గొన్నారు.


## సేవారత్న అవార్డు అందుకున్న చిలుమోజు వీరాచార్యులు



**సుల్తానాబాద్, ఏప్రిల్ 06(నినాదం న్యూస్):**
తను చేసిన సేవలకు సేవా రత్న అవార్డు దక్కిం దని బ్రహ్మశ్రీ చిలుమోజు వీరాచార్యులు సంతో షం వ్యక్తం చేశారు.ఈ మేరకు బిట్ బిట్ డాన్స్ అకాడమీ శ్రీ దేవా కళాబృందం వారి ఆధ్వర్యం లో శ్రీ క్రోధినామసం,ఉగాది పర్వదినాన్ని పురస్క రించుకొని జ్యోతిష్య వాస్తు పురోహిత రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు గాను సుల్తానా బాద్ పట్టణానికి చెందిన దైవజ్ఞ బ్రహ్మశ్రీ చిలు మోజు వీరాచార్యులకు శ్రీ దేవాకళాబృందం సం స్థ చైర్మన్ చిర్ర రాజు, కంపాటి అనిల్ చైర్మన్ బి ట్బిట్ డ్యాన్స్ అకాడమీ వ్యవస్థాపకులు తుమ్మ ల విజయ్, గ్రౌండ్ మాస్టర్ పులిపాక దేవేందర్ డాన్స్ మాస్టర్ వీర్ల ప్రశాంత్ మానవికాస వేదిక కళామండలి రాష్ట్ర అధ్యక్షులు దాసరి రామ స్వామి లు సేవారత్న అవార్డు తోపాటు ప్రశంస పత్రాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా తనకు అవార్డు అం దజేసిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు.

## 5 శాతం రిబేట్‌తో ఆస్థిపన్ను చెల్లించండి

- మున్సిపల్ కమీషనర్ కట్ల వేణుమాధవ్



**సుల్తానాబాద్, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు ఆస్తిపన్ను చెల్లించేవారికి 5 శాతం రిబేటుతో ఏ ప్రిల్ 30 లోపు చెల్లించిన వారికి వర్తించే విధంగా ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని మున్సిపల్ క మిషనర్ కట్ల వేణుమాధవ్ స్పష్టం చేశారు.ఈ మేరకు 2024-25 సంవత్సరానికి ముందస్తుగా ఆస్తి పన్ను చెల్లించిన వారికి 5 శాతం బిల్లులో రిబేట్ వర్తిస్తుందని ఆయన తెలిపారు. ఈ అ వకాశాన్ని ఏప్రిల్ 30 లోపు సుల్తానాబాద్ మున్సిపల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పోలింగ్ అధికారుల సహాయ పోలింగ్ అధికారులకు శిక్షణ

- సహాయ రిటర్నింగ్ అధికారి వి. హనుమా నాయక్




**మంథని ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):**
పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనలపై పోలింగ్ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం మంథని శాసనసభ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి వి. హనుమా నాయక్ అన్నారు. శనివారం రామగిరి లోని జే.ఎన్.టి.యు.హెచ్, యూనివర్సిటి కళాశాల, మంథని యందు మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో గల 2వ బ్యాచి పోలింగ్ సహాయ పోలింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మే13న జరిగే పోలింగ్ ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్నికల కమీషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గతంలో అనేక మార్లు పోలింగ్ విధులు నిర్వహించినప్పటికీ ప్రతి ఎన్నిక ప్రత్యేకంగా ఉంటుందని, కొత్త నిబంధనలు వస్తుంటాయని, అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా పోలింగ్ నిర్వహణ పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలింగ్ అధికారులు ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించాలని, మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత వివిప్యాట్ లో స్లిప్పులను తొలగించాలని, సి.ఆర్.సి తప్పనిసరిగ్గా చేయాలని, పోలింగ్ ముగిసిన తర్వాత కంట్రోల్ యూనిట్లో తప్పనిసరిగా క్లోజ్ బటన్ నొక్కాలని తెలిపారు. పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు పోలింగ్ కేంద్రంలో నమోదవుతున్న పోలింగ్ శాతం వివరాలను సెక్టార్ అధికారులకు అందజేయాలని, పోలింగ్ ముగిసే సమయంలో సంబంధిత నిబంధనలను పాటిస్తూ అవసరమైన రిపోర్టులు అందజేయాలని పేర్కొన్నారు. పోలింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్ గుర్తింపు కార్డు పరిశీలించి, ఓటరు జాబితాలో ఉన్న అతని వివరాలు చూసుకుని, రిజిస్టర్ లో పేరు నమోదు చేయాలన్నారు. తహశీల్దార్లు ఎం.డి. ఆరీఫోద్దిన్, ఎ. నాగరాజు, బి.రాంచందర్, మాస్టర్ ట్రైనర్లు, పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, ఎలక్షన్ సిబ్బంది, పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని భావి భారత ప్రధాని చేయడమే లక్ష్యం



**రామగిరి ఏప్రిల్ 06 నినాదం న్యూస్:**
రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే కాంగ్రెస్ కార్యకర్తల లక్ష్యమని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. శనివారం కమాన్ పూర్ మండల కేంద్రం నుండి రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో నిర్వహిస్తున్న జనజాతర సభకు వైనాల రాజు ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ మేనిఫెస్టోను విడుదల చేయడం కోసం తుక్కుగూడలో పెద్ద ఎత్తున సమావేశం కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించడం జరుగుతుందని దీనికి అతి రథ మహారథులు రావడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశ పెట్టడం జరుగుతుందని అన్నారు. తల్లి వెళ్లిన వారిలో జూలపల్లి ఎంపిటిసి సెవ్వ శంకరయ్య నాయకులు రాజా మాజీ సర్పంచ్ కటకం రవీందర్ భద్రపు శంకర్ సాగి శ్రీధర్ రావు గాండ్ల మోహన్ కుక్క రవి బూడిద శ్రీనివాస్ చిందం సతీష్ కుచన వెంకటేష్ గొల్లపల్లి మొండి చొప్పది శేఖర్ జంగిలి కుమార్ బొంగుని సదయ్య కోలా నరస గౌడ్ భక్తుల అంజి గుమ్మడి వెంకన్న కటకం కొమరయ్య కటకం రాజయ్య తాళ్ల రాజయ్య తదితరులు జూలపల్లి పెంచికలపేట రొంపిగుంట కమాన్ పూర్ గ్రామాల నుండి తరలి వెళ్లారు.

## ధర్మమే బిజెపి పార్టీ ఊపిరి

- బిజెపి ఒక్క కార్యకర్త ఇతర పార్టీల వంద మందితో సమానం
- పెద్దపల్లి లో ఘనంగా 44వ ఆవిర్భావ వేడుకలు
- జెండా ఎగరేసిన మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



**పెద్దపల్లి, ఏప్రిల్ 06 ( నినాదం న్యూస్):**
ధర్మమే పార్టీ ఊపిరిగా రెండు సీట్లతో మొదలైన బిజెపి పార్టీ ప్రభంజనం నేడు అప్రహటితంగా దేశప్రజల ఆశీస్సులతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. బిజెపి 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో కమలం జెండాను ఆవిష్కరించారు. ఈ సంద్రభంగా గుజ్జుల మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం, దేశం కోసం, ధర్మం కోసం బిజెపి కార్యకర్తలు ప్రాణత్యాగానికి కూడా వెనకాడబోరని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఒక్క బిజెపి కార్యకర్త ఇతర పార్టీల వందమంది కార్యకర్తలతో సమానమని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన తర్వాత దేశాన్ని అనేక రంగాల్లో ముందుకు తీసుకెళ్లారని ప్రపంచంలోనే అతి శక్తివంతమైన దేశంగా మోడీ తీర్చిదిద్దారని అన్నారు. దేశంలో హైట్రిక్ కొట్టడం ఖాయమని ఇతర పార్టీలు బిజెపి దరిదాపుల్లోకి వచ్చే అవకాశమే లేదని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి ఒంటరిగా 400 స్థానాలను సాధిస్తుందన్న ఆయన వాటిల్లో పెద్దపల్లి పార్లమెంటు పేరు సైతం ఉంటుందని స్పష్టం చేశారు. పెద్దపల్లి బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ను గెలిపించడం కొరకు ప్రతీ కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఆవిర్భావ వేడుకల్లో సీనియర్ నాయకులు మీసా అర్జున్ రావు, ఠాగూర్ రాంసింగ్, ఆది కేశవరావు, పిన్నింటి రాజు, కొంతం శ్రీనివాసరెడ్డి, వెల్లంపల్లి శ్రీనివాసరావు, పర్స సమ్మయ్య, పల్లె సదానందం, జంగ చక్రధర్ రెడ్డి, అక్కేపల్లి క్రాంతి, పెండ్యాల రమేష్, పెండ్యాల కరుణాకర్, ఎండీ. ఫహీముద్దీన్, తుడి రవీందర్, చాతరాజు రమేష్, మోర మనోహర్, పెండ్యాల కుమార్,మెరుగు రవీందర్, కొమిరిశెట్టి రమేష్, తూముల మల్లారెడ్డి, మంతెన కృష్ణ, రేడపాక కృష్ణ, గర్రెపల్లి నారాయణస్వామి, మొండెద్దుల జగన్, ఎల్లంకి రాజేందర్, చుంచు సంపత్, శ్రీనివాసమూర్తి, వడక్కపూర్ ఆనంద్, వడ్నాల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్

**-మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**



**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆరోపించారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టారు.రైతులకు క్వింటాలుకు 500రూపాయల బోనస్ తో పాటు,రైతుబంధు,రుణమాఫీ,4వేలరూపాయల పెన్షన్,18సంవత్సరాలు పైబడిన ప్రతి మహిళకు 2500ఇవ్వాలని డిమాండ్ చేశారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎప్పటికి సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు.అందుకే రానున్న లోక్ సభ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను బారి మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఎమ్మెల్యే గడ్డం వినోద్ గెలుపొందినప్పటి నుండి స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని,నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి ఎంతోమంది పేద అమాయక ప్రజలు ఎమ్మెల్యే ను కలవడానికి ఎక్కడికి వెళ్లాలో తెలియని అయోమయంలో కొట్టుమి ట్టాడుతున్నారని ఈ విషయంలో ఎవరు కూడా ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు.నాయకులు టి సత్యనారాయణ,బత్తుల సుదర్శన్,కొమ్మెర లక్ష్మణ్,సబ్బని కృష్ణ,సున్నం రాజు,ఆవుల కొమురయ్య,మచ్చ రాజేష్,నూనేటి సత్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించండి

- అత్యవసరం అయితే తప్ప ఎండలో తిరగొద్దు
- డిఎంఅండ్ హెచ్ఓ ప్రమోద్‌కుమార్

పెద్దపల్లి, ఏప్రిల్ 06 (నినాదం న్యూస్) :
జిల్లా మొత్తంగా ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయి కావున ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎండదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ఎండలో బయట తిరగవద్దని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, ఉదయం 11 గంటల నుండి 4 గంటల మధ్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని అన్నారు. ఆశ, ఎఎన్ఎం ల వద్ద, అంగన్ వాడీలలో పి హెచ్ సి లలో ఓఅర్ఎస్ ద్రావణం తో పాటు ఐవి ఫ్లూయిడ్స్ అందుబాటులో ఉంచామని అన్నారు. చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతిరోజు సరిపడ త్రాగునీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు, టోపిని, సన్నని లేత రంగు కాటన్ వస్త్రాలను దరించాలని పేర్కొన్నారు.ద్విచక్ర వాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఎవరికైనా ఎండలో తిరిగిన తర్వాత అధిక చమట, దాహం, బలహీనత, తల తిప్పడం, కండరాలు పట్టేయడం వంటి లక్షణాలు వున్నచో వడదెబ్బగా భావించి సమీప ఆరోగ్య కేంద్రం తీసుకెళ్ళడం లేదా 108కు ఫోన్ చేయాలని కోరారు. అదే విధంగా వీరికి సహాయం అందువరకు చల్లని ప్రదేశానికి తరలించాలని, చల్లని నీటితో శరీరాన్ని తుడవాలనీ, వీలైనంత గాలి తగిలే విధంగా జాగ్రత్త వహించాలని డిఎంఅండ్ హెచ్ఓ ప్రమోద్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

- మంథని ఆర్డిఓ హనుమ నాయక్



**రామగిరి ఎప్రిల్ 06 నినాదం న్యూస్:**
ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని మంథని ఆర్డిఓ హనుమ నాయక్ అన్నారు. శనివారం కమాన్ పూర్ మండలంలో ఐకెపి మరియు వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంథని ఆర్.డి.ఓ హనుమా నాయక్ శనివారం ప్రారంభించారు. మండలంలో సేర్ప్ ఆధ్వర్యంలో ముల్కలపల్లి, కమాన్ పూర్, పేరపల్లిలో , పి.ఈ.సి.ఎస్ ఆధ్వర్యంలో జూల పల్లి, గొల్లపల్లి, గుండారం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఓ మాట్లాడుతూ .. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. దళారులకు తక్కువ ధరలకు విక్రయించి నష్టపోవద్దని కోరారు. అలాగే క్వింటాలుకు ఏ గ్రేడ్ కు 2203 రూపాయలు సామాన్య గ్రేడ్ కు 21 83 ప్రభుత్వపరంగా ఆయా రైతుల బ్యాంకు ఎకౌంట్లో వేయడం జరుగుతుందని అలాగే తేమశాతం లేకుండా ధాన్యాన్ని తీసుకురావాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అరిపొద్దీన్ , ఆర్.ఐ సందాని, ఎపిఎం శైలజశాంతి , పి. ఏ.సి.ఎస్ సెక్రటరీ తిమ్మరాజు సంతోష్ కుమార్ లతో పాటు సీసీ శ్రీనివాస్ లతా చంద్రకళ అనూష మహేశ్వరి మరియు రేగుల కుమార్ బోనాల పవన్, దాసరి రాజు రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో మీడియాది ప్రతిపక్ష పాత్ర!

**- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి!**

**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం రోజున ఎలక్ట్రాన్ మీడియా నూతన క్లబ్ ను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీడియా రంగం ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయని ప్రస్తుతం డిజిటల్ యుగంలో ఉన్నామని అన్నారు. ఎక్కడైనా ఏదైనా సంఘటన జరిగితే క్షణాల్లో తెలిసిపోతుంది అన్నారు. మీడియా రంగంలోని వారు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. వాస్తవాలను రాయాలని, చూపాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియాది ఎప్పు డు ప్రతిపక్షపాత్రే నని అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా ఒక మూల స్తంభం అని అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియాది ప్రధాన పాత్ర అన్నారు. ప్రభుత్వ అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని అవినీతి అక్రమాలకు పాల్పడితే మీడియా వెంటనే స్పందిస్తుందన్నారు.

నినాదం
ఆదివారం | తెలంగాణ
7-4- 2024
www.ninadam.co.in

# ఆపన్న హస్తం కాదు భస్మాసుర హస్తం

- రైతుల దుస్థితికి కారణం ముమ్మాటికీ ఆ రెండు పార్టీలే
- కేసీఆర్ భాషను చూసి జనం అసహ్యించుకుంటున్నారు
- నా ఫోన్ ను కూడా గత ప్రభుత్వం ట్యాపింగ్ చేసింది
- కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ జరపాల్సిందే
- నేతన్నలకు మద్దతుగా ఈనెల10న సిరిసిల్లలో దీక్ష చేస్తున్నట్లు ప్రకటన
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగిన బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, ఏప్రిల్ 6(నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసాలకు కేరాఫ్ అడ్రస్ అని, ఆ పార్టీది 'ఆపన్న హస్తం కాదని, భస్మాసుర హస్తమని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా 'పాంచ్ న్యాయ్పే రుతో మళ్లీ కొత్త హామీలతో ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమైందన్నారు. తెలంగాణను 10 ఏళ్లపాటు పాలించిన కేసీఆర్ రాష్ట్రంలో రైతుల దుస్థితికి ప్రధాన కారణమన్నారు. 30 లక్షల ఎకరాల్లో పంట నష్టపోతే ఏనాడూ సాయమందించని కేసీఆర్ సిగ్గు లేకుండా రైతులపట్ల ప్రేమను ఒలకబోస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ మోసపూరిత పార్టీలేనని, రైతులు, నేతన్నల దుస్థితికి రెండు పార్టీలే కారణమని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని నేతన్నల దుస్థితికి నిరసనగా, వారిని ఆదుకోవాలనే ప్రధాన డిమాండ్ తో ఈనెల 10న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సిరిసిల్లో దీక్ష చేస్తున్నట్లు ప్రకటించారు. నయీం ఆస్తులపై విచారణ జరపడంతోపాటు ఆస్తులను దోచుకున్న కేసీఆర్ కుటుంబంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈరోజు మధ్యాహ్నం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.నిన్న మాజీ సీఎం కేసీఆర్ ఎండిపోయిన పంటలను సందర్శించడం చాలా సంతోషం. ఇప్పటికైనా ఆయనకు బుద్ది వచ్చినట్లుంది. రైతుల కష్టాలు తెలిసినట్లున్నయ్. ఆయన ప్రభుత్వ హయాంలో ఇబ్బందులు పడ్డ రైతులు ఇప్పుడు గుర్తుకొచ్చిర్రు. కేసీఆర్ ముగ్దుంపూర్ వచ్చి పంటలను చూసిండు.. కానీ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పంట తీవ్రంగా నష్టపోయిన చర్లబూత్కుర్, ఎలబోతారం, ఇరుకుల్ల, చామనపల్లి గ్రామాల్లో పంట నష్టం జరిగింది. ఇల్లంతకుంట, వీణవంకసహా అనేక మండలాల్లో పంట నష్టం జరిగింది. వాళ్లను ఎందుకు పరామర్శించలేదు? పోయినసారి వడగండ్ల వానలతో రామడుగు మండలం లక్ష్మీపూర్ వచ్చి ఎకరాకు రూ.10 వేలు విడుదల చేస్తానని హామీ ఇచ్చి ఎందుకు మాట తప్పినవ్. సిరిసిల్లలో వడ్ల కుప్పలపై రైతులు గుండెపగిలి చచ్చిపోయారు. ఎందుకు సాయం చేయలేదు? నీ ప్రభుత్వ హయాంలోనే రైతులకు బేడీలు వేసి జైలుకు పంపింది నిజం కాదా? వరి వేస్తే ఉరే గతి అని రైతుల బతుకులు బర్బాద్ చేసింది నిజం కాదా అంతెందుకు నా ఫోన్ ను కూడా ట్యాపింగ్ చేశారు. అందుకే ఆనాడు నేను ఈ విషయాన్ని పదేపదే చెప్పిన. ఫోన్ లో మాట్లాడుకునే అంతర్గత విషయాలను ట్యాప్ చేశారు. పార్టీ కోర్ కమిటీలో చర్చించిన విషయాలను కూడా ట్యాప్ చేశారు. బీఆర్ఎస్ లాంటి చిల్లర పార్టీ ఇంకోటి లేదు.ఈరోజు సిరిసిల్లలో నేత కార్మికుడు సిరిపురం లక్ష్మీనారాయణ ఉపాధి లేక ఆత్మహ్యత చేసుకోవడం బాధాకరం. ఈ దుస్థితికి కారణం బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే. ఈ రెండు పార్టీల విధానాలే కారణం. అందుకే రాష్ట్రంలోని నేతన్నలకు మద్దతుగా ఈనెల 10న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు దీక్ష చేబోతున్నం. నేతన్నలను ఆదుకునేందుకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం వాళ్లకు న్యాయం జరిగే వరకు పోరాడతాం.అన్నారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా
# అవతరించిన బిజెపి

- రెండు స్థానాల నుండి 303 వరకు ఎదిగి నేడు 400 సీట్లు కైవసం చేసుకునే దిశలో పయనం
- మోడీ సారథ్యంలో నవభారత నిర్మాణం
- పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి



**కరీంనగర్ ఏప్రిల్ 6(నినాదం న్యూస్):** దేశ ప్రజల మనసులో భారతీయ జనతా పార్టీ చిరస్థాయిగా నిలిచిపోయిందని, ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి అవతరించిందని, ప్రధాని మోడీ సారథ్యంలో నవభారత నిర్మాణం జరుగుతుందని, రెండు సీట్లతో ప్రారంభమైన బిజెపి 303 సీట్లు సాధించి వరుసగా రెండో సారి అధికారంలోకి వచ్చిందని, ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ , 400 సీట్లు సాధించడమే లక్ష్యంగా బిజెపి పని చేస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద పతాకాన్ని వేసి, పార్టీ సిద్ధాంతకర్త, వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్ర సాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యా యలకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గంగారెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముందుగా బిజెపి శ్రేణులందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఎందరోకార్యకర్తల, నాయకుల బలిదానాల పునాదులపై నిర్మితమై ఏకత్వ మానవతావాదం, అంత్యోదయ ఆలంబనగా క్రమశిక్షణ, అకుంఠిత దీక్ష , అంకిత భావానికి ప్రతిరూపమై , దేశాభివృద్ధి యజ్ఞంలో నిరంతరంగా నిమగ్నమై, ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిన భారతీయ జనతా పార్టీలో పనిచేస్తున్నందుకు నాయకులు , కార్యకర్తలు గర్వపడాలన్నారు. 1951లో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఢిల్లీలో భారతీయ జన సంఘ్ స్థాపించినప్పుడు పార్టీ మూలాలను గుర్తించవచ్చని, తర్వాత 1975–77లో పార్టీ ఇతర రాజకీయ పార్టీలతో విలీనమై జనతా పార్టీని ఏర్పాటు చేసిందన్నారు. ప్రధానంగా రెండు సీట్లతో ప్రారంభమైన 1957 లోక్ సభ ఎన్నికల్లో కేవలం నాలుగు సీట్లు, 1962 లో 14, 1967 లో35 తర్వాత 1977 లో జన సంఘ్ ఇతర పార్టీ లతో విలీనమై జనతా పార్టీని స్థాపించినప్పుడు మాత్రమే వచ్చాయని, ఆ తర్వాత మొరార్జీ దేశాయ్ నేతృత్వం లోని లోక్ సభలో ప్రభుత్వం 295 సీట్లు గెలుచుకుందన్నారు.

తదనంతరం 1980 ఏప్రిల్ 6న అటల్ బిహారీ వాజ్ పైయి నాయకత్వంలో కొత్త భారతీయ జనతా పార్టీ స్థాపించబడిందన్నారు. ఈ కార్య క్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్ మాడ వెంకట్ రెడ్డి బత్తుల లక్ష్మి నారాయణా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ రమేష్ మేకల ప్రభాకర్ యాదవ్ జిల్లా కర్యదర్శి ఉప్పు రామక్రిష్ణ జిల్లా కోశదికారి వైద రామా నుజం జిల్లా అధికార ప్రతినిధులు ఆలివెళ్ళి సమ్మీ రెడ్డి జనా పట్ల స్వామి సిద్ధి సంపత్ రాష్ట్ర కాన్సిల్ మెంబర్ దండు కొమురయ్య నాంపల్లి శ్రీనివాస్ మీడియా కన్వీనర్ కటకం లోకేష్ కార్పొరేట్ కొలా గాని శ్రీనివాస్ ఆఫీస్ సెక్రెటరీ రాగి సత్య నారాయణ నారహరి లక్ష్మా రెడ్డి దాసరి రమణ రెడ్డీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి తుర్పటి రాజు రేరెడ్డి బాలు తిరుమల్ రెడ్డీ శ్రీకాంత్ దొంగల రాములు పాల్గొన్నారు.

# వేసవిలో వడదెబ్బ బారినపడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 (నినాదం న్యూస్):** వేసవిలో ప్రజలు వడదెబ్బ బారినపడకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హల్ లో వివిధ శాఖల అధికారులతో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రెండు నెలలు జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు ఎండదెబ్బ వల్ల ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యవసర మందులతో పాటు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని గ్రామ స్థాయిలో ఏ.ఎన్.ఏం, ఆశా వర్కర్లకు వడదెబ్బ తగిలితే చేయవలసిన అత్యవసర వైద్య సేవల గురించి శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రజలకు వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని గ్రామాలలో, పట్టణాలలో, పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాలలో, కార్మికులు పని చేయు ప్రాంతాల్లో బస్టాండ్ లలో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యవసర వైద్య సేవల కోసం అన్ని ఏర్పాట్లుతో సిద్దంగా ఉండాలని అన్నారు. ఉష్ణోగ్రతలు పెరిగి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లు వేడెక్కి కాలి పోయే ప్రమాదం ఉన్నందున తగు జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. వ్యవసాయ క్షేత్రాలలో పని చేసే రైతులు మధ్యాహ్నం సమయంలో పురుగు మందులు పిచికారి చేస్తే అస్వస్థకు గురి అయ్యే అవకాశం ఉంటుందని వ్యవసాయ క్షేత్రాలలో పనిచేసే రైతులు ఉదయం 11:00 గంటల వరకు పనులు ముగించు కోవాలని తిరిగి సాయంత్రం 5:00 గంటల తర్వాత పనులు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతు వేదికలలో , గ్రామపంచాయతీలలో ఏ.ఈ.ఓ ల ద్వారా వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించాలని, అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులు మధ్యాహ్న సమయంలో గొడుగు ఏర్పాటు చేసి ఇళ్లకు తీసుకువెళ్లి వదలాలని, అంగన్వాడీ కేంద్రాలలో పోషన్ వాటిక లో ఏర్పాటు చేసిన మొక్కలు ఎండవల్ల చనిపోకుండా సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. రానున్న



రెండు నెలలు చాలా కీలకమని ప్రతి వారం ఆయా శాఖల అధికారులు నివేదిక అందచేయాలని, వడదెబ్బ వల్ల ఏదైనా సంఘటన జరిగితే సంబందిత శాఖల అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్. హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఓ నారాయణ రావు, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, ఉద్యాన అధికారి సంజీవరావు, విద్యుత్ శాఖ ఈ.ఈ మల్హార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరత్వరగా చిత్రాల పూర్తి


## కొత్త సినిమాలకు హీరోల సంతకాలు











కొత్త సినిమా ప్రయాణం మొదలు పెట్టేందుకు పలువురు కథానాయకులు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. ఎప్పట్నుంచో చేస్తున్న సినిమాల్ని దాదా పు ముగింపు దశకు చేర్చేశారు. వీళ్లంతా ఇకనుంచి పూర్తయిన ఆయా సినిమాల ప్రచార హంగామా తోనూ... మరోవైపు కొత్త సినిమాల ప్రయాణంతోనూ బిజీగా గడపనున్నారు. కథానాయకులు ఏకకాలంలో రెండు మూడు సినిమాలకి పచ్చజెండా ఊపుతున్నారు. ఒక సినిమా పూర్తవ్వగానే మరో సినిమా కోసం రంగంలోకి దిగుతున్నారు. ప్రభాస్, పవన్‌కల్యాణ్ తదితర కథానాయకులైతే ఏకకాలంలో రెండు మూడు సినిమాల్ని సెట్స్‌పైకి తీసుకెళుతున్నారు. పాన్ ఇండియా సినిమా ట్రెండ్ మొదలయ్యాక ఒకొక్క సినిమా కోసం కథానాయకులు సుదీర్ఘంగా ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఇదివరకు ఏడాదికి ఒకట్రెండు సినిమాలతో సందడి చేసిన కథానాయ కులు... ఇప్పుడు ఒక్కో సినిమా కోసం రెండు మూడేళ్లు కేటాయించాల్సి వస్తోంది. విడుదల తేదీలు పదే పదే మారిపోతుంటాయి. చిత్రీకరణల్లోనూ, నిర్మాణానంతర పనుల్లోనూ జరుగుతున్న జాప్యమే అందుకు కారణం. అభిమానులేమో తమ కథానాయకుడి సినిమా విడుదల ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తుంటారు. సామాజిక మాధ్యమాల ద్వారా కథానాయకుల్ని, దర్శకనిర్మాతల్ని తొందర పెడుతుంటారు. అయితే ఈమధ్య చిత్రసీమలో పరిణామాల్ని గమనిస్తే... పాన్ ఇండియా సినిమాల్లోనూ వేగం కనిపిస్తోంది. వడి వడిగా ముగింపు దశకు చేరుకుంటున్నాయి. ప్రభాస్ 'కల్కి 2898 ఎ.డి', రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్', ఎన్టీఆర్ 'దేవర', అల్లు అర్జున్ 'పుష్ప 2', రామ్ 'డబుల్ ఇస్మార్ట్'... ఇలా చాలా సినిమాల ప్రయాణం చివరి దశకు చేరుకుంది. ఇవి ఎప్పట్నుంచో చిత్రీకరణ దశలో ఉన్నాయి. ఈ సినిమాలన్నీ పూర్తయితే, ఈ కథానాయకులంతా కూడా మరో దఫా కొత్త సినిమాలకి సంబంధించిన కొత్త కబుర్లతో అభిమానుల్లో జోష్ పెంచనున్నారు. 'కల్కి 2898 ఎ.డి'ని దాదాపుగా పూర్తి చేసిన ప్రభాస్, త్వరలోనే 'ది రాజాసాబ్', 'సలార్ 2' సినిమాలపై దృష్టి పెట్టనున్నారు. పవన్ కల్యాణ్ 'ఓజీ' సెప్టెంబరు 27న విడుదల ఖాయమని ఇటీవలే నిర్మాత ప్రకటించారు. మరోవైపు పవన్‌కల్యాణ్ చేతిలో 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం ఉంది. చాలా రోజులుగా ఒకే సినిమాతో సెట్స్‌పై ఉన్న రామ్‌చరణ్, అల్లు అర్జున్, ఎన్టీఆర్‌ల కోసం కొత్త కథలు, పాత్రలు ఎదురు చూస్తున్నాయి. రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్' తర్వాత బుచ్చిబాబు సానా దర్శకత్వంలో సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. ఇటీవలే సినిమాని లాంఛనంగా ప్రారంభించారు. వచ్చే నెల నుంచే ఆ చిత్రం సెట్స్‌పైకి వెళ్లనుంది. వచ్చే ఏడాది వేసవికి ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే లక్ష్యంతో సినిమాని పట్టాలెక్కిస్తున్నారు. ఎన్టీఆర్ 'దేవర' ఈ నెలలోనే టాకీ భాగం చిత్రీకరణని పూర్తి చేసుకోనుంది. మరో వైపు ఆయన ఈ నెల నుంచే బాలీవుడ్ చిత్రం 'వార్ 2' కోసం రంగంలోకి దిగుతున్నారు. అల్లు అర్జున్ 'పుష్ప 2' చిత్రీకరణని మే నెలాఖరులోపు పూర్తి చేయనున్నట్టు తెలుస్తోంది. ఆగస్టు 15 అంటూ మరోసారి విడుదల తేదీని ఖరారు చేస్తూ పోస్టర్‌ని విడుదల చేసింది. 'పుష్ప2' ముగింపు దశకు చేరుకోవడంతో, ఆయన తదుపరి చేయనున్న సినిమా గురించి చర్చ ఊపందుకుంది. బన్నీ తదుపరి చిత్రం దాదాపు అట్లీ దర్శకత్వంలోనే రూపొందనుంది. ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. ఆ తర్వాత త్రివిక్రమ్ దర్శకత్వంలో సినిమా కూడా చేయనున్నారు. మరో అగ్ర కథానాయకుడు మహేశ్‌బాబు ఇప్పటికే రాజమౌళి దర్శకత్వంలో రూపొందనున్న కొత్త సినిమా కోసం రంగంలోకి దిగారు. ఈ నెలలోనే ఆ సినిమాకి సంబం ధించిన కొత్త సంగతులు వినిపించే అవకాశాలున్నాయి. ఇందులో ఓ కొత్త లుక్‌లో మహేశ్ కనిపించనున్నారని, అందుకోసం సన్నద్ధం అవుతున్నట్టు తెలుస్తోంది. రామ్, నాగచైతన్య తదితర యువ కథానాయకులు కూడా సెట్స్‌పై ఉన్న సినిమాల్ని పూర్తి చేసి కొత్త సినిమాలతో రంగంలోకి దిగేందుకు ప్రయత్నిస్తున్నారు. నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న 'తండేల్' చిత్రీకరణ సింహభాగం పూర్తి చేసుకుంది. ఆయన కార్తీక్ దండు దర్శక త్వంలో తదుపరి సినిమాని చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. రామ్ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'డబుల్ ఇస్మార్ట్' దాదాపు పూర్తయింది. కొంత టాకీ, కొన్ని పాటలు మాత్రమే చిత్రీకరించాల్సి ఉంది. నాని కథానాయకుడిగా నటిస్తున్న 'సరిపోదా శనివారం' కూడా ఆగస్టు 29న విడుదల ఖరారైంది. ఇప్పటికే ఆయన 'దసరా' కలయికలో సిని మాని ప్రకటించారు. 'ఫ్యామిలీస్టార్'తో శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన విజయ్ దేవరకొండ... వెంటనే గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సినిమా కోసం రంగంలోకి దిగనున్నారు.

# వెబ్ సీరిస్‌లోకి సంజయ్ లీలా భన్సాలి

సినిమా నినాదం



బాలీవుడ్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. దేవదాస్, గంగూబాయి కతియావాడి, బాజీరావ్ మస్తానీ, రామ్ లీలా వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. పీరియాడిక్ డ్రామా, యాక్షన్ ఎంటర్‌టైనర్, ప్రేమకథలు ఇలా జానర్ ఏదైనా కానీ తనదైన చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తుంటాడు. అయితే భన్సాలీ మొదటిసారిగా నిర్మాతగా మారి ఒక వెబ్ సిరీస్ తెరకెక్కిస్తున్నారు. ఈ సిరీస్‌తోనే డిజిటల్ ప్లాట్ ఫామ్‌లోకి అడుగు పెడుతున్నారు భన్సాలీ. ఇక ఈ వెబ్ సిరీస్ పేరు హీరామండి: ది డైమండ్ బజార్ ఈ చిత్రానికి భన్సాలీతో పాటు విభు పూరి, మితాక్షర కుమార్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా. ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ వెబ్ సిరీస్‌కు సంబంధించి స్ట్రీమింగ్ తేదీని నిర్వహాకులు అనౌన్స్ చేశారు. ఈ సిరీస్‌ను 2024 మే 01 నుంచి ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ప్రీమియర్ కానుంది. ఈ సిరీస్ కథ విషయానికి వస్తే.. ఇండిపెండెన్స్‌కు ముందు పాకిస్తాన్ లాహోర్‌లో ఉన్న వేశ్యల జీవితాల ఆధారంగా ఈ సిరీస్ రానున్నట్లు తెలుస్తుంది.

# పుష్ప-2 టీజర్ కోసం ప్లాన్

టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ సుకుమార్ కాంపౌండ్ నుంచి వస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప.. ది రూల్. పుష్ప ది రైజ్‌కు కొనసాగింపుగా వస్తోన్న ఈ చిత్రంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరోసారి పుష్పరాజ్‌గా రెట్టింపు వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నట్టు ఇప్పటివరకు షేర్ చేసిన పోస్టర్లు, వీడియోలు చెబుతున్నాయి. ఇప్పటికే రాక్‌స్టార్ డీఎస్పీ అండ్ టీం మ్యూజిక్ సిట్టింగ్స్‌లో బిజీగా ఉన్నట్టు ఓ స్టిల్ బయటకు కూడా వచ్చింది. ఇన్‌స్టాగ్రామ్‌లో సుకుమార్, సునీల్, ఫహద్ ఫాసిల్, బ్రహ్మాజీతో కలిసి దిగిన ఫొటోను షేర్ చేస్తూ.. యావత్ దేశంతోపాటు బహుశా ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొంతమంది సినీ ప్రేమికులు ఎదురు చూస్తున్నందున.. మేము టీజర్ ద్వారా దాని కోసం ప్లాన్ చేస్తున్నాము. ఆ రోజు కోసం మీరు సిద్ధంగా ఉన్నారా ? అంటూ అనసూయ భరద్వాజ్ క్యాప్షన్ ఇచ్చింది. ఈ ఫొటో ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. పుష్ప ఫ్రాంఛైజీలో సునీల్ మంగళం శ్రీనుగా నటించగా.. అతడి భార్య మంగళం దాక్షాయణిగా నటించింది అనసూయ భరద్వాజ్. పుష్ప రాజ్ బాక్సాఫీస్‌ను షేక్ చేయడానికి మళ్లీ వస్తున్నాడు.. అంటూ మేకర్స్ లాంఛ్ చేసిన పోస్టర్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న పుష్ప ది రూల్ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోండగా.. ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# గీతాంజలి మళ్లీ వచ్చింది.. మూవీ 11న విడుదల




2014లో కామెడీ అండ్ హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'గీతాంజలి'. భయపెడుతూనే ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్వించి బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబట్టింది. అయితే ఈ సినిమాకు కొనసాగింపుగా ప్రస్తుతం 'గీతాంజలి మళ్లీ వచ్చింది' అనే చిత్రం రానున్న విషయం తెలిసిందే. శివ తుర్లపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని కోన ఫిల్మ్ కార్పొరేషన్, ఎంవీవీ సినిమా సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. టైటిల్ పాత్రను అంజలి పోషిస్తుండగా.. శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేశ్, అలీ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 11 రంజాన్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ప్రమోషన్స్ షూరు చేసింది చిత్రయూనిట్. ఈ క్రమంలోనే తాజాగా ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు సభ్యులు ఈ సినిమాకు యు/ఏ సర్టిఫికేట్‌ను జారీ చేశారు. ఇక రన్‌టైం విషయానికి వస్తే.. ఈ మూవీ 2 గంటల 20 నిమిషాలు ఉన్నట్లు తెలుస్తుంది. కోన వెంకట్ కథ, స్క్రీన్ ప్లేను అందిస్తుండగా.. ప్రవీణ్ లక్కరాజు ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు. గీతాంజలి' సినిమా ఎక్కడ ముగిసిందో.. అక్కడి నుంచే ఈ సీక్వెల్ మొదలవుతుందని టీజర్, ట్రైలర్‌లు చూస్తే అర్థమవుతుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741